Std : 5 పాఠము - 1

# యెహోషువయు గిబియోనీయులును

[ యేహోషువ అధ్యా 9]

**I కంఠత వాక్యము:**

**సామెతలు 3:5 :-** నీ స్వబుద్ధిని ఆదారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మకయుంచుము.

**సామెతలు 3:6** :- నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును

**సామెతలు 3:7** :- నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు. యేహోవాయందు భయభక్తులుగలిగి చెడుతనము విడిచి పెట్టుము.

**II జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | గిబియోనీయులు | - కపటోపాయము | [యెహో 9:3,4] |
| 2. | చెప్పులు | - పాతగిలిపోయెను | [యెహో 9:5] |
| 3. | యెహోషువ | - గిల్గాలు | [యెహో 9:6] |
| 4. | గిబియోనీయులు | - హివ్వీయులు | [యెహో 9:7] |
| 5. | హెబ్సోను రాజు | - సీహోను | [యెహో 9:10] |
| 6. | బాషాను రాజు | - ఓగు | [యెహో 9:10] |
| 7. | భక్ష్యము | - యెండి ముక్కలాయెను | [యెహో 9:12] |
| 8. | గిబియోనీయులు [నివాసులు] | - శాపగ్రస్తులు | [యెహో 9:23] |
| 9. | గిబియోనీయులు | - కట్టెలు నరుకువారు, నీళ్లుచేదువారు | [యెహో 9:23] |

**III ఖాళీలను పూర్తిచేయుము.**

1. యెరికోకును హాయికిని యెహోషువ చేసినదానిని ___________నివాసులు వినినప్పుడు . [గిబియోను]
2. ఇశ్రాయేలీయులు యెహోవాచేత ___________పొందకయే వారి ఆహారములో కొంత పుచ్చుకొనిరి. [సెలవు]
3. యెహోషువ ______________________ తో సమాదానపడి వారిని బ్రతుకనిచ్చుటకువారితో ______________ చేసెను. [గిబియోనీయుల, నిబంధన]
4. __________దినములైన తరువాత, వారు తమకు _____________ వారని తెలుసుకొనిరి. [మూడు, పొరుగు]

5. దేవుడైన యెహోవాతోడని  వారితో ప్రమాణము చేసియుండిరి గనుక ఇశ్రాయేలీయులు
_______________లను హతము చేయలేదు.    [గిబియోనీయు]

## IV ఒక్క మాటతో జవాబు వ్రాయుము

1. దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులను కనానులోనికి నడిపించినది ఎవరు ?
యెహోషువ
2. కపటోపాయముచేసి, గిల్గాలులోనున్న యెహోషువ యొద్దకు వెళ్లినది ఎవరు ?
గిబియోనీయులు
3. యెహోవా ఆలోచన పొందకయే గిబియోనీయులతో నిబంధన చేసినది ఎవరు ?
యెహోషువ
4. ఇశ్రాయేలీయులు నిబంధన చేసికొనినందున ఎవరిని హతమార్చకుండ వదలిపెట్టిరి ?
గిబియోనీయులను
5. దేవుని ఆలయమందు కట్టెలు నరుకువారుగాను, నీళ్లు చేదువారుగాను యెహోవా చేత నియమింపబడినవారు ఎవరు ?
గిబియోనీయులు .

## V సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. [a] "మాతో నొక నిబంధన చేయుడి"
[b] "మేము దూర దేశమునుండి వచ్చినవారము" [యెహో 9:6]
**ఎవరు** - గిబియోనీయులు **ఎవరితో** - యెహోషువతో

2 "మేము నీ దాసులము" [యెహోషువ 9:8]
**ఎవరు** - గిబియోనీయులు **ఎవరితో** - యెహోషువతో

3. "మమ్మునేల మోసపుచ్చితివి" [యెహోషువ 9:22]
**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - గిబియోనీయులతో

4. [a] "ఆ హేతువు చేతన మీరు శాపగ్రస్తులగుదురు"
[b] "దాసత్వము మీకెన్నడును మారదు" [యెహో 9:23]
**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - గిబియోనీయులతో

## VI ఒక్కటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. మోషే తరువాత ఇశ్రాయేలీయులను కనానుకు నడిపించినది ఎవరు ?

యెహోషువ ఇశ్రాయేలీయులను కనానుకు నడిపించెను.

2. యోర్దానుకు అవతలనున్న రాజులు ఎవరెవరు ?

హిత్తీయులు, అమోరీయులు, కనానీయులు, పెరిజ్జీయులు, హివ్వీయులు, యెబూసీయులు అను రాజులు యోర్దానుకు అవతలనుండిరి. [యెహో 9:1]

3. గిబియోనీయులు యెహోషువను ఎచ్చట సంధించిరి ?

గిల్గాలునందలి పాళెములో గిబియోనీయులు యెహోషువాను సంధించిరి. [యెహో 9:6]

4. యెహోవాయొద్ద సెలవు పొందకయే గిబియోనీయులతో సమాధాన నిబంధన చేసిన వారెవరు ? ఏ స్థలమందు నిబంధన చేసిరి ?

యెహోవాయొద్ద సెలవు పొందకయే గిబియోనీయులతో సమాధాన నిబంధన యెహోషువ, సమాజప్రధానులు గిల్గాలులో నిబధన చేసిరి. [యెహో 9:8,15]

5. గిబియోనీయులు ఎవరు ? వారు తమ్మును ఏ విధముగా చూపుకొనిరి ?

గిబియోనీయులు హివ్వీయులు. వారు తమ్మును రాయబారులుగా చూపుకొనిరి. [యెహో 9:4,7]

6. అమోరీయుల ఇద్దరు రాజులు ఎవరు ?

1. హెష్బోను రాజైన సీహోను 2. బాషాను రాజైన ఓగు [యెహో 9:10]

7. బ్రతుకనిచ్చుటకు నిబంధన చేసినది ఎవరు ? ఎవరితో ? దానికొరకు వారితో ప్రమాణము చేసినది ఎవరు?

1. బ్రతుకనిచ్చుటకు నిబంధన చేసినది యెహోషువ.

2. గిబియోనీయుల నివాసులతో

3. సమాజప్రధానులు వారితో ప్రమాణము చేసిరి. [యెహో 9:15]

8. ఇశ్రాయేలీయులు గిబియోనీయులతో నిబంధన చేసిన మూడు దినముల తరువాత, వారిని గూర్చిఏమని తెలుసుకొనిరి ?

గిబియోనీయులు తమ పొరుగువారని తెలుసుకొనిరి. [యెహో 9:16]

9. యెహోషువను, ఇశ్రాయేలీయులను తమ కపటోపాయము చేత మోసగించినది ఎవరు ?

గిబియోను నివాసులు యెహోషువను, ఇశ్రాయేలీయులను తమ కపటోపాయము చేత మోసగించిరి. [యెహో 9:22]

10. ఇశ్రాయేలీయులను మోసగించిన గిబియోనీయులకు యెహోషువ ఇచ్చిన శిక్ష ఏమి ?

ఆ హేతువు చేతను మీరు శాపగ్రస్తులగుదురు. దాసత్వము మీకెన్నడును మానదు. నా దేవుని ఆలయమునకు మీరు కట్టెలు నరుకువారును నీళ్లు చేదువారునై యుండక మానదు అని యెహోషువ శిక్ష విధించెను. [యెహో 9:23]

11. గిబుయోనీయులు ఇశ్రాయేలీయులతో నిబంధన చేయుటకు గల కారణమేమి ?

యెరికోకును, హాయికిని యెహోషువ చేసినదానిని గిబియోనియులు విని, ఇశ్రాయేలీ యులతో యుద్ధముచేసి జయించలేమని తలంచి, తమ ప్రాణమును కాపాడుకొనుటకు వారితో నిబంధన చేసిరి.[యెహో9:24]

**VII** **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. గిబియోనీయులు ఇశ్రాయేలీయులను మోసగించుటకు తీసుకొని వచ్చిన వస్తువులు ఏవి ?

   1. తమ గాడిదలకు పాతగోనెలు 2.పాతగిలి చినిగి కుట్టబడియున్న ద్రాక్షారసపు సిద్దెలు.
   3. పాతగిలి మాసిక వేయబడిన చెప్పులు. 4. పాతబట్టలు. 5. యెండి ముక్కలైన ఆహార భక్ష్యములు తీసుకొని వెళ్లిరి. [యెహో 9:4,5]

2. గిబియోనీయులు ఎటువంటి కపటోపాయముతో యెహోషువను, ఇశ్రాయేలీయులను మోసగించిరి ?

   గియోనీయులు యెహోషువను చూచి, మేము బహు దూరమునుండి వచ్చిన వారము. మాతో నిబంధన చేయుడి. మీ యొద్దకు రావలెనని బయలుదేరిన దినమున మేము సిద్ధపరచుకొని మా యిండ్లనుండి తెచ్చుకొనిన భక్ష్యములు ఇవే. ఇప్పటికి యెండి ముక్కలాయెను. ఈ ద్రాక్షరసపు సిద్దెలను మేము నింపినప్పుడు అవి క్రొత్తవే. ఇప్పటికి అవి చినిగిపోయెను. బహు దూరమైన ప్రయాణము చేసినందున ఈ మా బట్టలును చెప్పులును పాతగిలి పోయెనని చెప్పి యెహోషువను, ఇశ్రాయేలీయులను మోసగించిరి. [యెహో 9:12,13]

3. గిబియోనీయులు చెప్పినది యెహోషువ, ఇశ్రాయేలీయులు విని ఏమి చేసిరి ?

   1. ఇశ్రాయేలీయులు యెహోవా యొద్ద సెలవు పొందక వారి ఆహారములో కొంత పుచ్చుకొనిరి.
   2. యెహోషువ యెహోవాయొద్ద సెలవు పొందక వారితో సమాదానపడి వారిని బ్రతుకనిచ్చుటకు వారితో నిబంధన చేసెను. [యెహో 9:14,15]

4. గిబియోనీయులు తమ మధ్య నివసించువారని తెలుసుకొనిన తెరువాత, ఇశ్రాయేలీయులు వారిని యెందుకు హతము చేయలేదు ?

   యెహోషువయు ఇశ్రాయేలీయుల సమాజప్రధానులు గిబియోనీయులతో సమాధా నపడి, వారిని ప్రాణముతో బ్రతుకనిచ్చుటకు ముందుగనే నిబంధన చేసియుండిరి. గనుక గిబియోనీయులు తమ పొరుగువారని తెలిసి, వారిని హతమార్చలేదు [యెహో 9:15 ].

**నీతిబోధ :** **మనము దేవుని ఆలోచన వెదకక, ఏదైన క్రొత్త ఏర్పాటులో జోక్యము చేసికొనుటకు తెగించరాదు.**

\- - - - - -

Std - 5 పాఠము - 2

# యెహోషువ సూర్యుని చంద్రుని నిలుపుట

[యెహోషువ 10:1-15]

**I** **కంఠత వాక్యము**

**కీర్తనలు 96 : 3 :-** అన్యజనులలో ఆయన మహిమను ప్రచురించుడి. సమస్త జనములలో ఆయన ఆశ్చర్యకార్యములను ప్రచురించుడి.

**కీర్తనలు 96 : 4 :-** యెహోవా మహాత్మ్యముగలవాడు. ఆయన అధిక స్తోత్రము పొందదగినవాడు. సమస్త దేవతల కంటెను ఆయన పూజనీయుడు.

**II** **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | యెరుషలేము రాజు | - అదోనీసెదకు | [యెహో 10:1] |
| 2. | ఆకాశము | - గొప్ప వడగండ్లు | [యెహో 10:11] |
| 3. | సూర్యుడు | - గిబియోను | [యెహో 10 :12] |
| 4. | చంద్రుడు | - అయ్యాలోను | [యెహో 10 :12] |
| 5. | చంద్రుడు నిలిచెను. అఊర్యుడు ఆగెను | - యాషారు గ్రంథము | [యెహో 10 : 12] |
| 6. | అమోరీయులు | - మన్యము [పర్వతములు] | [యెహో 10 :6] |

**III** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. ______________ హాయి కంటె గొప్పది. [గిబియోను]
2. మన్యములలో నివసించు __________________రాజులందరు కూడి మామీదికి దండెత్తి వచ్చియున్నారు. [అమోరీయులు]
3. యెహోవా ఆకాశమునుండి గొప్ప _______________ను వారిమీదికి పడవేసెను. [వడగండ్లు]
4. ఇశ్రాయేలీయులు కత్తివాత చంపినవారి కంటె ఆ _____________________ చేత చచ్చినవారు ఎక్కువమంది. [గొప్ప వడగండ్లు]
5. సూర్యుడా నీవు ______________ లో నిలువుము. చంద్రుడా నీవు ________________ లోయలో నిలువుము . [గిబియోను, అయ్యాలోను]
6. సూర్యుడు ఆకాశ మధ్యమున నిలిచి యించుమించు _______________అస్తమింప త్వరపడలేదు. [ఒకనాడెల్ల]
7. సూర్యుడు నిలిచెను, చంద్రుడు ఆగెను అను మాట ___________గ్రంథములో వ్రాయబడియున్నది. [యాషారు]

**IV** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము.**

1. ఇశ్రాయేలీయులతో సంధిచేసుకొని వారితో నివసించువారెవరు ?

   గిబియోనీయులు [యెహో 10:1]

2. అమోరీయులను హతము చేయుటకు యెహోవా దేనిని పంపెను ?

గొప్ప వడగండ్లు [యెహో 10:11]

3. ఇశ్రాయేలీయులు తమ శత్రువులమీద పగతీర్చుకొనువరకు సూర్యుడు ఏ పట్టణముపైన నిలిచెను ?

గిబియోను [యెహో 10:12,13]

4. యెహోవా ఎవరి ప్రార్ధన [మాట] విని సూర్యుని ఆకాశమధ్యమున నిలిపెను ?

యెహోషువ [యెహో 10:13,14

## V సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "నా యొద్దకు వచ్చి నాకు సహాయము చేయుడి" [యెహో 10:2]

**ఎవరు** - అదోనిసెదెకు **ఎవరితో** - యెరుషలేము రాజుతో

2. "మా యొద్దకు వచ్చి మాకు సహాయము చేయుడి" [యెహో 10:6]

**ఎవరు** - గిబియోనీయులు **ఎవరితో** - యెహోషువతో

3. "వారికి భయపడకుడి, నీ చేతికి వారిని అప్పగించియున్నాను" [యెహో 10:8]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యెహోషువతో

4. "నిలువుము" [యెహో 10:12]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - సూర్యునికి చంద్రునికి ఇచ్చిన ఆజ్ఞ

## VI ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. హాయికిని, యెరికోకును చేసిన దానిని చూసి, ఇశ్రాయేలీయులతో సంధిచేసుకొనిన వారు ఎవరు ? రాజదానులలో ఎంచబడిన గొప్ప పట్టణము ఏది ?

హాయికిని, యెరికోకును ఇశ్రాయేలీయులు చేసిన దానిని చూసి గిబియోనీయులు సంధిచేసు కొనిరి. రాజదానులలో ఎంచబడిన గొప్ప పట్టణము **గిబియోను.** [యెహో 10:1,2]

2. యెరుషలేము రాజైన అదోనిసెదెకుకు మిగుల భయము ఎందుకు పుట్టెను ?

ఇశ్రాయేలీయులు హాయికిని యెరికోకు చేసిన దానిని బట్టి, గిబియోనీయులు ఇశ్రాయేలీయులతో సంధిచేసికొనినందున, యెరుషలేము రాజైన అదోనిసెదెకు వినినప్పుడు అతనికి మిగుల భయము పుట్టెను [యెహో 10:1,2]

3. గిబియోనీయులు ఇశ్రాయేలీయులతో సంధిచేసుకొనియున్నారని తెలుసుకొని భయముతో అదోనిసెదెకు ఏమి చేసెను ?

గిబియోనీయును హతము చేయుటకు అదోనిసెదెకు అమోనీయుల నాలుగు రాజులకు "మీరు నా యొద్దకు వచ్చి నాకు సహాయము చేయుడని" వర్తమానము పంపెను. [యెహో 10:3,4]

4. అమోరీయులు గిబియోనీయులతో ఎందుకు యుద్ధము చేయుటకు వెళ్లిరి ?

గిబియోనీయులు ఇశ్రాయేలీయులతో సంధిచేసికొనినందున వారికి విరుద్ధముగా యుద్ధము చేయుటకు వెళ్లిరి. [యెహో 10:3,5]

5. అమోరీయుల 5 రాజులు ఎచ్చట పాళెము దిగిరి ?

అమోరీయుల 5 రాజులు గిబియోను ముందర పాళెము దిగిరి. [యెహో 10:5]

6. యెహోవా అమోరీయులను కలవరపరచగా ఇశ్రాయేలీయులు వారిని ఎంతవరకు తరిమి హతమార్చిరి ?

యెహోవా అమోరీయులను కలవరపరచగా గిబియోనులో ఇశ్రాయేలీయులుమహా ఘోరముగా వారిని హతము చేసిరి. **బెత్ హోరోకును** పైకి పోవుమార్గమున **అజేకాకు** వరకును **మక్కేడా** వరకును వారిని తరిమి హతము చేసిరి. [యెహో 10:10]

7. సూర్యుడా నీవు గిబియోనులో నిలువుము. చంద్రుడా నీవు అయ్యాలోను లోయలో నిలిచిన ఏ గ్రంథమందు వ్రాయబడెను ? ఆ దినము వంటి దినము దానికి ముందేగాని దానికి తరువాతనే గాని యుండలేదు అని చెప్పునంతగా యెహోవా ఎవరి మనవి ఆలకించి క్రియచేసెను ?

సూర్యుడు గిబియోనులోను చంద్రుడు అయ్యలోను లోయలో నిలిచినదానిని గురించి **యాషారు** గ్రంథములో వ్రాయబడెను.

యెహోవా యెహోషువ మనవి ఆలకించి క్రియచేసెను. [యెహో 10:12.13.14]

## VIII <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. అదోనిసెదెకుతో చేరి గిబియోనీయులకు విరోధముగా యుద్ధమునకు వెళ్లిన రాజులు ఎంత మంది ? వారెవరు ?

అదోనిసెదెకుతో చేరి గిబియోనీయులకు విరోధముగా యుద్ధమునకు వెళ్లిన రాజులు నలుగురు. వారెవరనగా :-

1. హెబ్రోను రాజైన హోహాము 2. యర్మాతు రాజైన పిరాము

3. లాకీషు రాజైన యాఫీము 4.. ఎగ్లోను రాజైన దెబీరు [యెహో 10:3]

2. అమోరీయులు తమపై యుద్ధమునకు వచ్చినప్పుడు గిబియోను నివాసులు ఏమి చేసిరి ?

అమోరీయులు మా మీదికి యుద్ధమునకు వచ్చియున్నారు గనుక, నీ దాసులను చెయ్యివిడువక త్వరగా మాయొద్దకు వచ్చి మాకు సహాయము చేసి మమ్మును రక్షించు మని యెహోషువకు వర్తమానము పంపిరి. [యెహో 10:6]

3. అమోరీయులు ఇశ్రాయేలీయుల యెదుట పారిపోవుచుండగా యెహోవా వారిని ఏ విధముగా హతమార్చెను ?

యెహోవా అమోరీయులను కలవరపరచగా గిబియోనులో ఇశ్రాయేలీయులు మహా ఘోరముగా వారిని హతము చేసిరి. **బెత్ హోరోకును** పైకి పోవుమార్గమున **అజేకాకు** వరకును **మక్కేడా** వరకును వారిని తరిమి హతము చేసిరి. వారు **బెత్ హోరునకు** దిగి పోవు త్రోవను పారిపోవువారు **అజేకాకు** వచ్చువరకు

యెహోవా ఆకాశమునుండి గొప్ప వడగండ్లను వారిమీద పడవేసెను. గనుక వారు దానిచేత చనిపోయిరి. ఇశ్రాయేలీయులు కత్తివాత చేత చంపినవారి కంటే ఆ వడగండ్లచేత చనిపోయిన వారు ఎక్కువ మంది యయిరి. ఈ విధముగా యెహోవా అమోరీయులను హతమార్చెను. [యెహో 10:10,11]

4. యెహోవా అమోరీయులను ఇశ్రాయేలీయుల యెదుట అప్పగించిన దినమున, ఇశ్రాయేలీయులు వినుచుండగా యెహోషువ ఏమని ఆజ్ఞాపించెను ?

సూర్యుడా నీవు గిబియోనులో నిలువుము. చంద్రుడా నీవు అయ్యాలోను లోయలో నిలువుము. జనులు తమ శత్రువుల మీద పగతీర్చు వరకు సూర్యుడు నిలిచెను. చంద్రుడు ఆగెను. అను మాట యాషారు గ్రంధములో వ్రాయబడి యున్నది. సూర్యుడు ఆకాశమున నిలిచి యించుమించు ఒక నాడెల్ల అస్తమింప త్వరపడలేదు. [యెహో 10:12,13]

**VIII** <u>నీతిబోధ</u> : **మనము సామన్యముగా బలహీనులమైన ప్రజలమై యుండవచ్చును. అయినను, మనము దేవుని చిత్తము మధ్యలో నున్న యెడల, ఆయన మన ప్రార్ధనకు చెవియొగ్గి, మనకొరకు ప్రకృతికి అతీతమైన కార్యములను చేయును.**

- - - - -

Std - 5 పాఠము - 3

## దెబోరా [న్యాయాధిపతులు 4:1-21]

**I** **<u>కంఠత వాక్యము</u>**

**కీర్తనలు 50:14 :-** దేవునికి స్తుతియాగము చేయుము. మహోన్నతునికి నీ మ్రొక్కుబడులు చెల్లించుము.

**కీర్తనలు 50:15 :-** ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొర్రపెట్టుము. నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను మహిమ పరచెదవు.

**II** **<u>జతపరచుము</u>**

| | | | |
|---|---|---|---|
| 1. | యాబీను | - కానాను రాజు | [న్యాయా 4:2] |
| 2. | యాబీను | - హాసోరు | [న్యాయా 4:2] |
| 3. | సీసెరా | - హరోషేతు | [న్యాయా 4:2] |
| 4. | సీసెరా | - యాబీను సేనాధిపతి | [న్యాయా 4:2] |
| 5. | సీసెరా | - తొమ్మిది వందల ఇనుప రధములు | [న్యాయా 4:13] |
| 6. | దెబోరా | - ప్రవక్త్రి | [న్యాయా 4:4] |
| 7. | దెబోరా | - లప్పీదోతునకు భార్య | [న్యాయా 4:4] |
| 8. | బారాకు | - అబీనోయము కుమారుడు | [న్యాయా 4:6] |

9. యాయేలు - హెబెరు భార్య [న్యాయా 4:17]
10. యాయేలు - గుదారపు మేకు [న్యాయా 4:21]
11. హెబెరు - కయీనీయుడు [న్యాయా 4:11]
12. తాబోరు - కొండ [న్యాయా 4:12]
13. కీషోను - వాగు [న్యాయా 4:13]

**III ఖాళీలను పూర్తిచేయుము:**

1. యెహోవా కానాను రాజైన______________ చేతికి ఇశ్రాయేలీయులను అప్పగించెను. [యాబీను]
2. యాబీను రాజుయొక్క సేనాధిపతి _______________ . [సీసెరా]
3, రాజైన యాబీను యొక్క సేనాధిపతియైన సీసెరా ఇశ్రాయేలీయులను______________ సంవత్సరములు కఠినమైన బాధపెట్టెను. [ఇరువది]
4. లప్పీదోనకు భార్యయైన _____________అను ప్రవక్త్రి ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఉండెను. [దెబోరా]
5. అబీనోము కుమారుడైన _______________ . [బారాకు]
6. బారాకు _________________ లను _________________ లను పదివేల మంది మనుష్యులను యుద్ధమునకు రప్పించెను. [జెబూలూనీయు, నప్తాలీయు]
7. బారాకు సీసెరాతో యుద్ధము చేయుటకు _____________ కొండ మీదికి పోయెను. [తాబోరు]
8. సీసెరా బారాకుతో యుద్ధము చేయుటకు రథములను జనులను _____________ వాగు వరకు పిలిపించెను. [కీషోను]
9. _____________ తన రథమును దిగి కాలినడకన పారిపోయెను. [సీసెరా]
10. యాయేలు సీసెరా యొక్క కణతలలో ______________________ దిగకొట్టి అతనిని చంపెను. [గుడారపు మేకు]

**IV ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. సీసెరాకు ఇనుప రథములు ఎన్ని యుండెను ?
   తొమ్మిది వందలు [న్యాయా 4:3]
2. దెబోరా ఏ వృక్షము క్రింద కూర్చొని తీర్పు తీర్చుచుండెను ?
   సరళ వృక్షము [న్యాయా 4:5]
3. ఎఫ్రామీయుల మధ్యమందలి రామాకును బేతేలునకును మద్యనున్న సరళ వృక్షము క్రింద తీర్పుకై కూర్చుండు ప్రవక్త్రి ఎవరు ?
   దెబోరా [న్యాయా 4:5]

4. బారాకు ఎన్ని వేల మందితో యుద్ధమునకు వెళ్లెను ?

పది వేల మంది [న్యాయా 4:10]

5. యాయేలు సీసెరాకు త్రాగుటకు ఏమి ఇచ్చెను ?

పాలు [న్యాయా 4:19]

6. సీసెరా నిద్ర పోవునప్పుడు యాయేలు దేనితో అతని కణతలో దిగగొట్టి చంపెను ?

గుడారపు మేకు [న్యాయా 4:21]

**V** **సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నీవు నాతోకూడ వచ్చిన యెడల నేను వెళ్లెదను. నీవు నాతోకూడ రాని యెడల నేను వెళ్లను" [న్యాయా 4:8]

**ఎవరు** - బారాకు **ఎవరితో** - దెబోరాతో

2. "అయితే నీవు చేయు ప్రయాణము వలన నీకు ఘనత కలుగదు" [న్యాయా 4:9]

**ఎవరు** - దెబోరా **ఎవరితో** - బారాకుతో

3. "యెహోవా నీకు ముందుగా బయలుదేరును గదా" [న్యాయా 4:14]

**ఎవరు** - దెబోరా **ఎవరితో** - బారాకుతో

4. "నా యేలినవాడా నా తట్టు తిరుగుము, తిరుగుము భయపడకుము" [న్యాయా 4:18]

**ఎవరు** - యాయేలు **ఎవరితో** - సీసెరాతో

5. "దప్పిగొనియున్నాను, దయచేసి దాహమునకు కొంచెము నీళ్లిమ్ము [న్యాయా 4:19]

**ఎవరు** - సీసెరా ఎవరితో - యాయేలుతో

**VI** **ఒక్కటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. యెహోవా ఎందుకు ఇశ్రాయేలీయులను కానాను రాజైన యాబీను చేతికి అప్పగించెను ?

ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి దోషులైరి, అందువలన కానాను రాజైన యాబీను చేతికి యెహోవా వారిని అప్పగించెను.. [న్యాయా 4:1,2]

2. యాబీను యొక్క సేనాధిపతి ఎవరు ? అతడు ఇశ్రాయేలీయులను ఎన్ని సంవత్సరములు కఠినమైన బాధపెట్టెను ?

యాబీను యొక్క సేనాధిఅపతి సీసెరా. అతడు ఇశ్రాయేలీయులను ఇరువది సంవత్సరము కఠినమైన బాధపెట్టెను. [న్యాయా 4:2,3]

3. దెబోరా ఎవరు ? ఆమె ఎచ్చట నివసించుచుండెను ?

లప్పీదోతునకు భార్యయైన దెబోరా ఒక ప్రవక్తి. ఆమె ఇశ్రాయేలీయులకు న్యాయా ధిపతిగా యుండెను. ఆమె ఎఫ్రాయీయుల మన్యమందలి రామాకును బేతేలునకును మధ్య నున్న సరళ వృక్షము క్రింద నివసించుచుండెను. [న్యాయా 4:4,5]

4. యెహోవా వాక్కు వినిన బారాకు దెబోరా యొద్ద ఏమి చెప్పెను ?

నీవు నాతోకూడ వచ్చిన యెడల నేను వెళ్లెదను. నీవు నాతోకూడ రాని యెడల నేను వెళ్లనని చెప్పెను. [న్యాయా 4:8]

5. బారాకు దెబోరాను తనతో రావలెనని పిలిచినప్పుడు, దెబోరా చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

నేను నీతో అగత్యముగా వచ్చెదను. అయితే నీవు చేయు ప్రయాణము వలన నీకు ఘనత కలుగదు. యెహోవా ఒక స్త్రీ చేతికి సీసెరాను అప్పగించునని చెప్పెను. [న్యాయా 4:9]

6. బారాకు సీసెరాతో యుద్ధము చేయుటకు ఎవరెవరిని, ఎంతమందిని తనతో తీసుకొని వెళ్లెను ?

బారాకు జెబూలూనీయుల, నఫ్తాలీయుల పది వేల మంది మనుష్యులను సీసెరాతో యుద్ధమునకు తీసుకొని వెళ్లెను. [న్యాయా 4:10]

7. యాయేలు యొద్ద సీసెరా ఏమి అడిగెను ? అతనికి ఆమె ఏమి ఇచ్చెను ?

దప్పిగొనియున్నాను, దయచేసి దాహమునకు కొంచెము నీళ్లిమ్మని అడిగెను. ఆమె పాల బుడ్డి విప్పి దాహము తీర్చెను. [న్యాయా 4:19].

8. యాయేలు సీసెరాను ఏ విధముగా చంపెను ?

యాయేలు గుడారపు మేకు తీసుకొని, సుత్తె చేత పట్టుకొని సీసెరా యొద్దకు మెల్లగా వచ్చి అతడు అలసట చేత గాడ నిద్ర కలిగియుండగా నేలకు దిగునట్లు గుడారపు మేకుతో కణతలలో దిగగొట్టగా అతడు చచ్చెను. [న్యాయా 4:21]

## VII <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. దెబోరా బారాకుతో చెప్పిన యెహోవా వాక్కు ఏమి ?

ప్రవక్త్రియైన దెబోరా బారాకును పిలిపించి, నీవు వెళ్లి నఫ్తాలీయులలోను జెబూలూ నీయులలోను పదివేల మంది మనుష్యులను తాబోరు కొండకు రప్పించుము. నేను నీ దగ్గరకు యాబీను సేనాధిపతియైన సీసెరాను అతని రథములను అతని సైన్యమును కీషోని యేటియొద్దకు కూర్చి నీ చేతికి అతనిని అప్పగించెదనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చియుండలేదా అని యెహోవా వాక్కు చెప్పెను. [న్యాయా 4:6,7]

2. తన గుడారమునకు కాలి నడకను వచ్చిన సీసెరాను, యాయేలు ఏ విధముగా పరిచర్య చేసెను ?

యాయేలు సీసెరాను యెదుర్కొనబోయి అతని చూచి - నా యేలినవాడా నా తట్టు తిరుగుము., తిరుగుము భయపడకుమని చెప్పినందున అతడు ఆమె గుడారమునకు జొచ్చెను. ఆమె గొంగలితో అతని కప్పగా, అతడు దప్పిగొనియున్నాను, దయచేసి దాహము నకు కొంచెము నీళ్లిమ్మని అడిగెను. ఆమె ఒక పాల బుడ్డి విప్పి అతనికి దాహమిచ్చి అతనిని కప్పెను.

ఈ విధముగా తన గుడారమునకు కాలినడకన వచ్చిన సీసెరాకు యాయేలు పరిచర్య చేసెను. [న్యాయా 4:18,19]

**VIII** **నీతిబోధ :-** **దేవుని జనులు బాధలో దేవునికి మొర్రపెట్టిన యెడల, దేవుడు తన సేనకులను పంపి వారిని విడుదల చేయును.**

- - - - - -

Std - 5 పాఠము - 4

## గిద్యోను

[న్యాయా 6:1-24; 36-40;7:1-7; 16-25; 9:28]

**I** **కంఠత వాక్యము**

**కీర్తనలు 20:7:-** కొందరు రధములను బట్టియు కొందరు గుర్రములను బట్టియు అతిశయపడుదురు

**కీర్తనలు 20:8 :-** మనమైతే మన దేవుడైన యెహోవా నామమును బట్టి అతిశయపడుదుము. వారు క్రుంగి నేల మీద పడియున్నారు. మనము లేచి చక్కగా నిలుచుచున్నాము.

**II** **జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1. | గిద్యోను | - న్యాయాధిపతి | [న్యాయా 6:11] |
| 2. | గిద్యోను | - యోవాషు కుమారుడు | [న్యాయా 6:11] |
| 3. | యెహోవా దూత - మస్తకి వృక్షము | | [న్యాయా 7:1] |
| 4. | హరోదు | - బావి | [న్యాయా 7:20] |
| 5. | యెహోవా ఖడ్గము | - గిద్యోను ఖడ్గము | [న్యాయా 7:20] |
| 6. | మూడు వందల మంది | - బూరలు | [న్యాయా 7:22] |
| 7. | ఓరేబు | - బండ | [న్యాయా 7:25] |
| 8. | యెహోవా షాలోము | - యెహోవా సమాదాన కర్త | [న్యాయా 6:24] |

**III** **ఖాళీలను పూర్తిచేయుము**

1. యెహోవా ఇశ్రాయేలీయులను యేడేండ్లు ______________________ అప్పగించెను.
[మిద్యానీయులకు]
2. యెహోవా దూత, గిద్యోను తెచ్చిన మాంసమును పొంగని భక్ష్యములను తన చేతనున్న కర్రను చాపి దాని కొనతో ముట్టినప్పుడు _________ ఆ రాతిలో నుండి వెడలి వాటిని కాల్చివేసెను. [అగ్ని]
3. గిద్యోను యెహోవాకు కట్టిన బలిపీఠము అబీయెజ్రీయుల _________ఉన్నది. [ఒఫ్రాలో]
4. గిద్యోను యెహోవాకు కట్టిన బలిపీఠమునకు ____________________అను పేరు పెట్టెను. [యెహోవా షాలోం]
5. గిద్యోనుతో యుద్ధమునకు వెళ్లిన వారిలో _____________, ____________ ఉన్నదో వారు త్వరపడి గిలాదు కొండకు వెళ్లిరి. [భయము, వణకు]
6. గిద్యోనుతో యుద్ధమునకు వెళ్లిన వారిలో ________________మంది నీళ్లను చేతితో నోటికందించుకొని త్రాగిరి. [మూడు వందలు]
7. యెహోవా షాలోం అనగా ______________________________అని అర్థము.
[యెహోవా నా సమాధానము]
8. గిద్యోను ఇశ్రాయేలీయులకు ______________ సంవత్సరములు న్యాయము తీర్చెను. [నలువది]

**IV ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. గిద్యోనును దర్శించుటకు వచ్చిన దేవుని దూత ఏ చెట్టు క్రింద కూర్చుండెను ?
   మస్తకి వృక్షము [న్యాయా 6:11]
2. గిద్యోను ఏ గోత్రమునకు చెందినవాడు ?
   మనష్షే గోత్రమునకు [న్యాయా 6:15]
3. గిద్యోను కట్టిన బలిపీఠము పేరేమి ?
   యెహోవా షాలోం [న్యాయా 6:24]
4. ఇశ్రాయేలీయులను నా మూలముగా రక్షించెదవని నిశ్చయించుకొనుటకు, గుర్తుగా గిద్యోను ఉపయోగించిన వస్తువు ఏమి ?
   గొర్రె బొచ్చు [న్యాయా 6:37]
5. ఇశ్రాయేలీయుల దేశము గిద్యోను దినములలో ఎన్ని సంవత్సరములు నిమ్మళముగా యుండెను ?
   నలువది సంవత్సరములు [న్యాయా 8:28]

**V సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడు" [న్యాయా 6:12]
   **ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - గిద్యోనుతో

2. "యెహోవా మమ్మును విడిచిపెట్టి మిద్యానీయుల చేతికి మమ్మును అప్పగించెను" [న్యాయా 6:12]

**ఎవరు** - గిద్యోను **ఎవరితో** - యెహోవా దూతతో

3. "బలము తెచ్చుకొని వెళ్లుము"

"నిన్ను పంపువాడను నేనే" [న్యాయా 6:14]

**ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - గిద్యోనుతో

4. "నా కుటుంబము మనష్షే గోత్రములో ఎన్నిక లేనిది"

"నా పితరుల కుటుంబములో నేను కనిష్టుడనై యున్నాను" [న్యాయా 6:15]

**ఎవరు** -:గిద్యోను **ఎవరితో** - యెహోవా దూతతో

5. "ఒకే మనుష్యుని హతము చేయునట్లు మిద్యానీయులను నీవు హతము చేయుదువు" [న్యాయా 6:16]

**ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - గిద్యోనుతో

6. "ఇంకొక మారు ఆ బొచ్చు చేత శోధింప సెలవిమ్ము" [న్యాయా 6:39]

**ఎవరు** -:గిద్యోను **ఎవరితో** - యెహోవా దూతతో

7. "ఇతడు నీతో కూడ పోవలెనని నేను ఎవని గూర్చి చెప్పుదునో వాడు నీతో పోవళలెను" [న్యాయా 7:4]

**ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - గిద్యోనుతో

8. "నేను చేయునట్లు మీరు చేయవలెను" [న్యాయా 7:17]

**ఎవరు** - గిద్యోను **ఎవరితో** - ఇశ్రాయేలీయుల మూడు వందల మందితో

**VI <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>**

1. గిద్యోను ఎవరు ?

ఇశ్రాయేలీయులకు న్యాయము తీర్చుటకును, వారి శత్రువులనుండి వారిని విడుదల చేయుటకును దేవుని ద్వారా లేపబడిన న్యాయాధిపతులలో గిద్యోను ఒకడు. గిద్యోను ఇశ్రాయేలీయులకు నలువది సంవత్సరములు న్యాయము తీర్చెను. [న్యాయా 8:28]

2. ఇశ్రాయేలీయులను మిద్యానీయుల చేతికి యెహోవా ఎందుకు అప్పగించెను ?

ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి ధోషులైనందున యెహోవా వారిని మిద్యానీయుల చేతికి అప్పగించెను. [న్యాయా 6:1]

3. యెహోవా దూత గిద్యోను దర్శించుటకు ఎచ్చట కూర్చొని యుండెను ? అప్పుడు గిద్యోను ఏమి చేయుచుండెను ?

యెహోవా దూత వచ్చి అబీ యెజ్రీయుడైన యోనాషుకు కలిగిన ఒఫ్రాలోని మస్తకి వృక్షము క్రింద కూర్చొనియుండెను. గిద్యోను మిద్యానీయులకు మరుగై యుండునట్లుగానుగ చాటున గోదుమలను దుల్లగొట్టుకొనుచుండెను. [న్యాయా 6:11]

4. యెహోవా మమ్ముని విడిచిపెట్టి మిద్యానీయుల చేతికి అప్పగించెను అని గిద్యోను చెప్పినప్పుడు, యెహోవా ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

యెహోవా గిద్యోనుతో "బలము తెచ్చుకొని వెళ్లి మిద్యానీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షింపుము". నిన్ను పంపువాడను నేనే అని చెప్పెను. [న్యాయా 6:14]

5. గిద్యోను తెచ్చిన భక్ష్యములు యెహోవా దూత తన చేతి కర్రను చాపి దాని కొనతో ముట్టినప్పుడు ఏమి సంబవించెను ?

యెహోవా దూత తన చేతి కర్రను చాపి దాని కొనతో ఆ మాంసమును ఆ పొంగని భక్ష్యమును ముట్టినప్పుడు అగ్ని ఆ రాతిలోనుండి వెడలి ఆ మాంసమును ఆ పొంగని భక్ష్యమును కాల్చివేసెను. అంతట యెహోవా దూత అతనికి అదృశ్యమాయెను. [న్యాయా 6:21]

6. తనతో మాట్లాడినది యెహోవా దూత అని తెలుసుకొనిన, గిద్యోను భయపడి ఏమిచెప్పెను ? అతని ధైర్యపరచి యెహోవా దూత ఏమి చెప్పెను ?

గిద్యోను భయపడి "అహహా నా యేలినవాడా యెహోవా" ఇందుకే గదా నేను యెహోవా దూతను ముఖాముఖిగా చూచితిననెను. అందుకు యెహోవా "నీకు సమాధా నము, భయపడకుము నీవు చావవని" అతనితో చెప్పెను.

7. గిద్యోను తాను కట్టిన బలిపీఠమునకు పెట్టిన పేరేమి ? దాని అర్థమేమి ?

గిద్యోను ఒక బలిపీఠమును దానికి **యెహోవా షాలోం** అని పేరు పెట్టెను. దాని అర్థము "**యెహోవా సమాధాన కర్త**" [న్యాయా 6:24]

8. గిద్యోనుకు జయము నిచ్చుటకు, యెహోవా యుద్ధములో ఏమి చేసెను ?

యెహోవా , దండంతటిలోను ప్రతివాని ఖడ్గమును వాని పొరుగువానిమీదికి త్రిప్పెను. [న్యాయా 7:22]

9. ఇశ్రాయేలీయులు ఓరేబును జెయేబును ఎచ్చట చంపిరి ? వారి తలను ఎవరి యొద్దకు తెచ్చిరి ?

ఓరేబు బండమీద ఓరేబును చంపిరి. ద్రాక్షల తొట్టియొద్ద జెయేబును చంపిరి. వారి తలలను గిద్యోను నొద్దకు తెచ్చిరి. [న్యాయా 7;25]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగ చాటున గోదుమలను దుల్లగొట్టుచున్న గిద్యోనును చూచి యెహోవా దూత ఏమిచెప్పెను? దానికి గిద్యోను ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

యెహోవా దూత గిద్యోనుకు కనబడి "పరాక్రమముగల బలాఢ్యుడా యెహోవా నీకు తోడైయున్నాడని" చెప్పెను. అందుకు గిద్యోను "చిత్తము నా యేలినవాడా, యెహోవా మాకు తోడైయుండిన

యెడల ఇదంతయు మాకేల సంభవించెను". యెహోవా ఐగుప్తులో నుండి రప్పించెనని చెప్పుచు, మా పితరులు మాకు వివరించిన ఆయన అద్భుత కార్యము లన్నియు ఏమాయెను ? యెహోవా మమ్మును విడిచిపెట్టి మిద్యానీయుల చేతికి మమ్మును అప్పగించెనని ప్రత్యుత్తరమిచ్చెను. [న్యాయా 6:12,13]

2. తనతో మాటలాడుచున్నవాడు దేవుడే అని తెలుసుకొనునట్లు యెహోవా దూతయొద్ద గిద్యోను అడిగిన సూచన ఏమి ? యెహోవా దూత ఇచ్చిన ప్రత్యరమేమి ?

నాతో మాటలాడుచున్నవాడవు నీవే అని నేను తెలుసుకొనునట్లు ఒక సూచన కనపరచుము. నేను నీ యొద్దకు వచ్చి నా అర్పణను బయటికి తెచ్చి నీ సన్నిధిని దానిని పెట్టువరకు ఇక్కడనోడి వెళ్లకుమీ అని వేడుకొనగా, నీవు తిరిగి వచ్చువరకు నేను ఉండెదనని చెప్పెను.

3. నా చేత ఇశ్రాయేలీయులను రక్షింప నుద్దేశించిన యెడల, గిద్యోను అడిగిన రెండు సూచనలు ఏవి ?

1. గిద్యోను యెహోవాని చూచి నేను కళ్లమున గొర్రెబొచ్చు ఉంచిన తరువాత నేల అంతయు ఆరియుండగా గొర్రెబొచ్చుమీద మాత్రమే మంచు పడియుండవలెను.

2. నేల అంతటిమీద మంచు పడి యుండగా ఆ బొచ్చు మాత్రమే పొడిగా యుండ వలెను అని అడిగెను. [న్యాయా 6:37,39]

4. మిద్యానీయులతో యుద్ధమునకు వెళ్లవలసిన జనులను ఏర్పరచుకొనుటకు యెహోవా గిద్యోనుకు ఇచ్చిన ఆలోచన ఏమి ?

నిధ్యానీయులతో యుద్ధము చేయుటకు 32000 వేల మంది బయలు దేరిరి. అప్పుడు యెహోవా గిద్యోనుతో జనులు ఎక్కువ మంది. నా బాహుబలము నాకు రక్షణ కలుగజేసెను అని ఇశ్రాయేలీయులు నామీద అతిశయించుదురేమో, ఎవడు భయపడి వణకుచున్నాడో వాడు త్వరపడి గిలాదు కొండ విడిచి తిరిగి వెళ్లవలెనని జనులు వినునట్లు ప్రకటించుమని గిద్యోనుతో చెప్పెను. అప్పుడు జనులలోనుండి 22000 మంది తిరిగి వెళ్లి పోయిరి. మిగిలిన పదివేల [10000] మందిని నీళ్ల యొద్దకు దిగజేయుము. చేతితో నోటి కందించుకొని గతికిన [త్రాగిన] వారి లెక్క 300 [మూడు వందల] మందితో యుద్ధమునకు వెళ్లవలెనని యెహోవా ఆలోచన ఇచ్చెను. [న్యాయా 7:1-7].

**VIII <u>నీతిబోధ</u> : సంపూర్ణముగా తమ్మును దేవునికి అప్పగించుకొని, ఆయన ఆలోచనకు లోబడు తన జనులు కొద్ది మంది యుండినను, దేవుడు వారికి గొప్ప జయము ననుగ్రహించును.**

\- - - - - -

Std - 5 పాఠము - 5

## సమ్సోను [న్యాయా అధ్యా. 13, 15:2

**I <u>కంఠత వాక్యములు</u> :**

**సామెతలు 8:32:-** కావున పిల్లలారా, నా మాట ఆలకించుడి. నా మార్గముల ననుస రించువారు ధన్యులు.

**సామెతలు 8:33 :-** ఉపదేశమును నిరాకరింపక దాని నవలంబించి జ్ఞానులైయుండుడి.

**II** **జతపరచుము :**

1. మనోహ - జొర్యాపట్టణస్థుడు [న్యాయా 13:2]
2. మనోహ, సమ్సోను - దాను వంశస్థుడు [న్యాయా 13:2]
3. సమ్సోను - మంగల కత్తి [న్యాయా 13:5]
4. సమ్సోను - దేవునికి నాజీరు చేయబడినవాడు [న్యాయా 13:5]
5. యెహోవా దూత పేరు - చెప్పశక్యముకానిది [న్యాయా 13:10]
6. యెహోవా దూత - అగ్ని జ్వాల [న్యాయా 13:20]

**III** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. మనోహ ____________ వంశస్థుడు [దాను]
2. ఆ బిడ్డ గర్భమున పుట్టినది మొదలుకొని చనిపోవు వరకు దేవునికి ____________ చేయబడినవాడై యుండును. [నాజీరు]
3. మనోహ ____________ గా ఒక మేక పిల్లను తీసుకొని యెహోవాకు అర్పించుచుండగా, యెహోవా దూత బలిపీఠము మీదనున్న ____________పరమునకు ఆరోహణమాయెను. [నైవేద్యము. జ్వాలలో]
4. యెహోవా దూత మనోహతో, నా పేరు ______________________ కాని దనెను. [చెప్ప శక్యము]
5. మనోహ యొక్క భార్య ఒక కుమారుని కని అతనికి ______________ అని పేరు పెట్టెను. [సమ్సోను]

**IV** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. యెహోవా ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయుల చేతికి ఎన్ని సంవత్సరములు అప్పగించెను ?

   నలుబది [40] సంవత్సరములు. [న్యాయా 13:1]
2. దాను వంశస్థుడైన మనోహ ఏ పట్టణస్థుడు ?

   జోర్యా పట్టణస్థుడు [న్యాయా 13:2]
3. సమ్సోను ఏ గోత్రమునకు చెందినవాడు ?

   దాను గోత్రమునకు [న్యాయా 13:2]
4. నీవు ఒక కుమారుని కందువు, కాబట్టి నీవు జాగ్రత్తగా ఉండి, ద్రాక్షారసమునే గాని, మధ్యమునేగాని త్రాగకుండుము.అపవిత్రమైన దేనినైనను తినకుండుము అని యెహోవా దూత ఎవరి భార్య యొద్ద చెప్పెను ?

   మనోహ భార్య యొద్ద [న్యాయా 13:5]
5. మనోహ భార్య ఒక మగ బిడ్డను కని అతనికి పెట్టిన పేరేమి ?

   సమ్సోను [న్యాయా 13:24]
6. సమ్సోను ఏ పాళెములోనున్నప్పుడు యెహోవాఆత్మ అతనిని రేపుటకు మొదలు పెట్టెను ?

మహానెదాను [న్యాయా 13:25]

7. సమ్సోను ఇశ్రాయేలీయులకు ఎన్ని సంవత్సరములు న్యాయాధిపతిగా ఉండెను ?

ఇరుబది [20] సంవత్సరములు [న్యాయా 15:20]

V **<u>సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>**

1. [a] "ఇదిగో నీవు గొడ్రాలవు, నీకు కానుపు లేకపోయెను, అయితే నీవు గర్భవతివై కుమారుని కందువు [న్యాయా :13:3]

[b] "అతని తలమీద మంగలి కత్తి వేయకోడదు" [న్యాయా 13:5]

[c] "అతడు ఫిలిష్తీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షింప మొదలు పెట్టును" [న్యాయా 13:5]

**ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - మనోహ భార్యతో

2. "దైవజనుడొకడు నా యొద్దకు వచ్చెను" [న్యాయా 13:6]

**ఎవరు** - మనోహ భార్య **ఎవరితో** - మనోహతో

3. [a] "నీవు ద్రాక్షారసమునేగాని మద్యమునేగాని త్రాగకూడదు" [న్యాయా 13:7]

[b] "అపవిత్రమైన దేనినైనను తినకుండుము. ఆ బిడ్డ గర్భమున పుట్టినది మొదలుకొని చనిపోవు వరకు దేవునికి నాజీరు చేయబడియుండును" [న్యాయా 13:7]

**ఎవరు** - మనోహ భార్య దైవ జనుడొకడు తనతో చెప్పెనని **ఎవరితో** - మనోహతో చెప్పెను

4. "ఆ బిడ్డ ఎట్టివాడగునో అతడు చేయవలసిన కార్యమేమిటో తెలుపుము" న్యాయా 13:12

**ఎవరు** - మనోహ **ఎవరితో** - యెహోవా దూతతో

5. [a] "నీవు నన్ను నిలిపినను నీ భోజనము నేను తినను"

[b] "నీవు దహన బలి అర్పించ నుద్దేశించిన యెడల యెహోవాకు దాని నర్పింపవలెను" [న్యాయా 13:16]

**ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - మనోహతో

6. "నీ మాట నెరవేరిన తరువాత మేము నిన్ను సన్మానించునట్లు నీ పేరేమి" [న్యాయా 13:17]

**ఎవరు** - మనోహ ఎవరితో - యెహోవా దూతతో

VI **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>** :

1. సమ్సోను పుట్టుటకు ముందు ఇశ్రాయేలీయులు ఎటువంటివారుగా యుండిరి ? యెహోవా వారిని ఎవరి చేతికి, ఎన్ని సంవత్సరములు అప్పగించెను ?

ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి దోషులైయుండిరి. కాగా యెహోవా నలువది సంవత్సరములు వారిని ఫిలిష్తీయుల చేతికి అప్పగించెను. [న్యాయా 13:1]

2. సమ్సోను తండ్రి పేరేమి ? అతడు ఏ వంశమునకు చెందినవాడు ?

సమ్సోను యొక్క తండ్రి మనోహ. అతడు దాను వంశమునకు చెందినవాడు. [న్యాయా 13:2]

3. దైవజనుడు తనతో చెప్పిన దానిని మనోహ భార్య తనతో చెప్పినప్పుడు, మనోహ యెహోవాయొద్ద ఏమని వేడుకొనెను ?

నా ప్రభువా, నీవు పంపిన దైవజనుడు మరల నా యొద్దకు వచ్చి, పుట్టబోవు ఆ బిడ్డకు మేము ఏమి చేయవలెనో దానిని మాకు నేర్పునట్లు దయచేయుమని
యెహోవాను వేడుకొనెను.[న్యాయా13:8]

4. మనోహ యెహోవా దూతను భోజనము చేయుటకు పిలిచినప్పుడు దూత చెప్పిన జవాబు ఏమి ?

నీవు నన్ను నిలిపినను నీ భోజనము నేను తినను. నీవు దహన బలి అర్పింప నుద్దేశించిన యెడల యెహోవాకు దానిని అర్పించవలెను అని చెప్పెను. [న్యాయా 13:16]

5. సమ్సోను చేపట్టవలసిన ప్రతిష్టను గురించి యెహోవా దూత ఏమి చెప్పెను ?

సమ్సోను పుట్టినప్పటినుండి త్న మరణదినము వరకు దేవునికొరకు నాజీరుడై యుండవలెను. అతని తలమీద మంగలి కత్తి వేయకూడదు అని యెహోవా దూత చెప్పెను. [న్యాయా 13:16]

**VII** **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయవలెను</u>** : .

1. మనోహ భార్య తన కుమారుడైన సమ్సోను పుట్టునంత వరకు చేపట్టవలసిన ప్రతిష్టతలను గూర్చి యెహోవా దూత ఆమెతో ఏమని చెప్పెను ?

సమ్సోను పుట్టునంత వరకు ఆమె  ద్రాక్షావల్లినుండి పుట్టినదేదియు తినకూడదు. ఆమె ద్రాక్షారసమునైనను మధ్యమునైనను త్రాగకూడదు. అపవిత్రమైన దేనినైనను తినకూడదు అని యెహోవా దూత చెప్పెను. [న్యాయా 13:13,14]

**VIII** **<u>నీతిబోధ</u> : ఒక్కొక్క దేవుని బిడ్డను గురించి దేవునికి ఒక గొప్ప సంకల్పము కలదు. మన జీవితము గురించి దేవుని సంకల్పము నెరవేర్చబడుటకై మనము జాగ్రత్తగా యుండవలెను.**

**- - - - - -**

Std - 5 పాఠము - 6

# మోయాబులో రూతు

[రూతు 1:1-18; 4:9,10,17]

**I** **<u>కంఠత వాక్యము</u> :**

**ఫిలిప్పీయులకు 1;29 :-** ఏలయనగా మీరు నాయందు చూచినట్టియు, నాయందున్నదని మీరిప్పుడు వినుచున్నట్టియు పోరాటము మీకును కలిగియున్నందున,

**ఫిలిప్పీయులకు 1:30 :-** క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను.

**II** **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | ఎలీమలెకు భార్య | - నయోమి | [రూతు 1:2] |
| 2. | ఎలీమలెకు కుమారులు | - మహ్లోను, కిల్యోను | [రూతు 1:2] |
| 3. | మహ్లోను భార్య | - రూతు | [రూతు 4:10] |
| 4. | కిల్యోను భార్య | - ఓర్పా | [రూతు 1:4] |
| 5. | రూతు | - మోయాబు స్త్రీ | [రూతు 1:4] |
| 6. | ఓర్పా | - మోయాబు స్త్రీ | [రూతు 1:4] |
| 7 | రూతు | - మనస్సు కుదిరినది | [రూతు 1:18] |
| 8. | బోయజు | - ఆస్థిపరుడు | [రూతు 2"1] |
| 9. | రూతు కుమారుడు | - ఓబేద | [రూతు 4:17] |
| 10. | యెష్షయి తండ్రి | - ఓబేద | [రూతు 4:17] |
| 11. | దావీదు తండ్రి | - యెష్షయి | [రూతు 4:17] ] |

**III** **ఖాళీలను పూర్తి చేయుము :**

1. యూదా దేశమందు గొప్ప కరవు కలుగగా, ఎలీమలెకు తన భార్య తన ఇద్దరు కుమారులను వెంటబెట్టుకొని _______________ దేశమున కాపురముండుటకు వెళ్లెను. [మోయాబు]
2. ఎలీమలెకు _______________________ కు చెందినవాడు. [బెత్లెహేము]
3. వారికి __________________ మిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెనని నయోమి వినినప్పుడు [ఆహారము]
4. నయోమి తన ఇద్దరు కోడండ్రుతో ______________ దేశమును విడిచి ___________ దేశమునకు బయలుదేరెను. [మోయాబు, యోదా]
5. నయోమి ___________ ను, ____________ ను తమ తల్లుల ఇండ్లకు వెళ్లమని చెప్పెను. [రూతు, ఓర్పా]
6. ____________ తన అత్తను ముద్దు పెట్టుకొని వెళ్లిపోయెను. [ఓర్పా]
7. ____________ నయోమిని హత్తికొనెను. [రూతు]
8. రూతు కనానులో ముగుల ఆస్తిపరుడైన ___________ ను పెండ్లి చేసుకొనెను. [బోయజు]

**IV** **మాటతో జవాబుక్క బు వ్రాయుము :**

1. యూదా దేశములో కరవు కలిగినప్పుడు ఎలీమలేకు ఏ దేశమునకు వెళ్లెను ?

   మోయాబు దేశమునకు [రూతు 1:1]

2. ఎలీమెలెకు యొక్క ఇద్దరు కుమారులు ఎవరు ?

మల్లోను, కిల్యోను [రూతు 1:2]

3. నయోమి యొక్క ఇద్దరు కోడండ్రు పేరేమి ?

రూతు, ఓర్పా [రూతు 1:4]

4. మోయాబు దేశములో నయోమి ఎన్ని సంవత్సరములు నివసించెను ?

ఇంచుమించు పది సంవత్సరములు [రూతు 1:4]

5. తన ఇద్దరు కుమారులను, తన భర్తను పోగొట్టుకొని ఒంటరియైన స్త్రీ ఎవరు ?

నయోమి [రూతు 1:5]

6. యెహోవా నాకు విరోధియాయెను అని చెప్పినది ఎవరు ?

నయోమి [రూతు 1:15]

7. నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు అని నయోమి యొద్ద చెప్పినది ఎవరు ?

రూతు [రూతు 1:16]

8. నా వెంవడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమనియు నన్ను బ్రతిమాలు కొనవద్దు అని నయోమితో చెప్పినది ఎవరు ?

రూతు [రూతు 1:16]

9. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయును గాక అని నయోమితో చెప్పినది ఎవరు ?

రూతు [రూతు 1:17]

## V **సందర్భములు : ఎవరు ? ఎఅవరితో చెప్పిరి** ?

1. [a]. "మీరు మీ తల్లుల ఇండ్లకు వెళ్లుడి" [రూతు 1:8]

[b] "చనిపోయిన వారి యెడలను నా యెడలను మీరు దయ చూపినట్లు యెహోవా మీ యెడల దయ చూపును గాక"

**ఎవరు** - నయోమి **ఎవరితో** - తన ఇద్దరు కోడండ్రుతో చెప్పెను.

2. "మీలో ఒక్కొక్కతె పెండ్లి చేసుకొని తన యింట నెమ్మది నొందునట్లు యెహోవా దయ చేయును గాక" [రూతు 1:9]

**ఎవరు** - నయోమి **ఎవరితో** - తన ఇద్దరు కోడండ్రుతో చెప్పెను

3. "నీ ప్రజల యొద్దకు నీతో కూడ వచ్చెదము" [రూతు 1:10]

ఎవరు - రూతు, ఓర్పా **ఎవరితో** - నయోమితో

4. "నా కుమార్తెలారా మీరు మరలుడి, నాతో మీరు రానేల" [రూతు 1:11]

**ఎవరు** - నయోమి **ఎవరితో** - తన ఇద్దరు కోడండ్రుతో చెప్పెను

5. [a] "ఇదిగో నీ తోడికోడలు తన జనుల యొద్దకును తన దేవుని యొద్దకును తిరిగి పోయినదే"

"నీవును నీ తోడికోడలు వెంబడి వెళ్లుము" [రూతు 1:15]

**ఎవరు** - నయోమి **ఎవరితో** - రూతుతో

6. [a] "నా వెంబడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమనియు నన్ను బ్రతిమాలు కొనవద్దు"

[b] "నీవు వెళ్లు చోటుకే నేను వచ్చెదను, నీవు నివసించు చోటునే నేను నివసించెదను"

[c] "నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు"

[d] "నీవు మృతి బొందు చోటునే నేను మృతి పొందెదను. అక్కడే పాతిపెట్టబడెదను"

[e] "మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయును గాక" [రూతు 1:16,17]

**ఎవరు** - రూతు **ఎవరితో** - నయోమితో

## VI <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**</u> :

1. ఎలీమెలెకు ఎచ్చటనుండి ఎచ్చటికి వెళ్లి కాపురముండెను ? ఎందుకు వెళ్లెను ?

బెత్లెహేములో కరువు కలిగెను. అందువలన ఎలీమెలెకు బెత్లెహేమునుండి మోయాబు దేశమున కాపురముండెను. [రూతు 1:1]

2. నయోమి యొక్క కుమారులు, కోడండ్రుల పేర్లు వ్రాయుము ?

పెద్దవాని పేరు **మహ్లోను** అతని భార్య పేరు **రూతు** [రూతు 4:10]

చిన్నవానిపేరు **కిల్యోను**. అతని భార్య పేరు **ఓర్పా** [రూతు 1:2,4]

3. నయోమి కుటుంబమునకు మోయాబులో ఏమి సంబవించెను ?

మొదట నయోమి భర్త ఎలీమెలెకు, తరువాత ఆమె ఇద్దరు కుమారులు చనిపోయిరి. నయోమి తన ఇద్దరు కుమారులను తన పెనిమిటి లేనిదాయెను. [రూతు 1:3,5]

4. నయోమి ఎందుకు బెత్లెహేము పోవుటకు బయలుదేరెను ?

ఆహారమిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెనని ఆమె మోయాబు దేశములో వినెను గనుక మోయాబు దేశము విడచి వెళ్లుటకు ఆమెయు ఆమె కోడండ్రును బయలుదేరిరి. [రూతు 1:6]

5. నయోమి మోయాబు దేశమందు ఎన్ని సంవత్సరములు నివసిణ్చెను ? ఆమె యొక్క కోడండ్రు ఏ దేశమునకు చెందినవారు ?

ఇంచుమించు పది సంవత్సరములు నయోమి మోయాబు దేశములో నివసించెను. ఆమె కోడండ్రు మోయాబు దేశమునకు చెందినవారు. [రూతు 1:4,5]

6. కనాను దేశమునకు వచ్చిన రూతు ఎవరిని పెండ్లి చేసుకొనెను ? ఆమె యొక్క కుమారుడు ఎవరు ?

రూతు కనానులో చాలా ఆస్తిపరుడైన బోయజును పెండ్లి చేసుకొనెను. ఆమె కుమారుడు ఓబెద. [రూతు 4:10,17]

7. నయోమిని ముద్దు పెట్టుకొని తిరిగి వెళ్లినది ఎవరు ? ఆమెను హత్తుకొనినది ఎవరు ?

నయోమిని ముద్దు పెట్టుకొని తిరిగి వెళ్లినది ఓర్పా. ఆమెను హత్తుకొనినది రూతు. [రూతు 1:14]

**VII క్లుప్తముగా జవాబులు వ్రాయుము** ::

1. నయోమి, తనతోకూడ బెత్లెహేమునకు బయలుదేరిన తన ఇద్దరు కోడండ్రుతో ఏమిచెప్పెను ? దానికి వారు చెప్పిన జవాబు ఏమి ?

నయోమి తన ఇద్దరు కోడండ్రును చూచి, మీరు మీ తల్లుల ఇండ్లకు తిరిగి వెళ్లుడి. చనిపోయిన వారి యెడలను నా యెడలను మీరు దయ చూపినట్లు యెహోవా మీ యెడల ద చూపును గాక. అంతట వారు ఎలుగెత్తి యేడ్చి - నీ ప్రజల యొద్దకు నీతోకూడ వచ్చెద మని చెప్పిరి. అందుకు నయోమి నా కుమార్తెలారా, మీరు మరలుడి. నాతోకూడ మీరు రానేల? మిమ్మును పెండ్లి చేసుకొనుటకై ఇంక కుమారులు నా గర్భమున నుందురా ? యెహోవా నాకు విరోధియైనందున మిమ్మును గురించి మరి ఎక్కువగా నొప్పించినదని చెప్పెను. అప్పుడు ఓర్పా తన అత్తను ముద్దు పెట్టుకొని వెళ్లిపోయెను. రూతు ఆమెను హత్తుకొనెను. [రూతు 1:8-14]

2. నయోమి రూతును చూచి, నీను నీ తోడికోడలి వెంబడి వెళ్లుమని చెప్పినప్పుడు, రూతు యొక్క తీర్మానమైన ఒప్పుకోలు ఏమి ?

రూతు నయోమితో, నా వెంవడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమనియు నన్ను బ్రతిమాలు కొనవద్దు. నీవు వెళ్లు చోటుకే నేను వచ్చెదను, నీవు నివసించు చోటునే నేను నివసించెదను..నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు. నీవు మృతి బొందు చోటునే నేను మృతి పొందెదను. అక్కడే పాతిపెట్టబడెదను.మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయును గాక అని చెప్పెను. [రూతు 1:16,17]

3. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కల క్రింద ఆశ్రయముగా వచ్చిన మోయాబు స్త్రీయైన రూతును యెహోవా ఏ విధముగా ఆశీర్వదించెను ?

రూతు కనానులో చాలా ఆస్తిపరుడైన బోయజును పెండ్లి చేసుకొనెను. [రూతు 4:9,10]. ఇశ్రాయేలీయులలో గొప్ప రాజైన దావీదు ఆమె వంశములోనే పుట్టెను. [రూతు 4:17]

**VIII** నీతిబోధ :- **రూతు నయోమిని వెంబడించిన విధముగా, మనము పరిశుద్ధులను వెంబడించి, కష్టములలోను నష్టములలోను కూడ వారి సహవాసమందు నిలిచి యుండవలెను.**

\- - - - - -

Std - 5 పాఠము - 7

## బాలుడైన సమూయేలు

[ I సమూయేలు అధ్యా. 1;  2:18;  అధ్యా. 3]

**I** **కంఠత వాక్యము :**

**కీర్తనలు 85:8 :-** దేవుడైన యెహోవా  సెలవిచ్చిన మాటను నేను చెవిని బెట్టెదను. ఆయన తన ప్రజలతోను భక్తులతోను శుభ వచనము సెలవిచ్చును. వారు మరల బుద్ధిహీనులు కాకుందురు గాక.

**II** **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | ఎల్కానా | - రామతయి మ్సోఫీము | [I సమూ 1:1] |
| 2. | ఎల్కానా | - యెరోహాము కుమారుడు | [I సమూ 1:1] |
| 3. | పెనిన్నా | - ఎల్కానా భార్య | [I సమూ 1:2] |
| 4. | హన్నా | - ఎల్కానా భార్య | [I సమూ 1:2] |
| 5. | హన్నా | - రెండు పాళ్లు | [I సమూ 1:5] |
| 6. | హన్నా | - కోపించు స్త్రీ | [I సమూ 1:6] |
| 7. | సమూయేలు | - నారతో చేయబడిన ఏఫోదు | [I సమూ 2:18] |
| 8. | సమూయేలు | - యెహోవాకు పరిచర్య చేయువాడు | [I సమూ 3:1] |
| 9. | సమూయేలు | - యెహోవాకు ప్రవక్త | [I సమూ 3:20] |
| 10. | ఏలీ | - యెహోవాకు యాజకుడు | [I సమూ 1:3] |
| 11. | హాఫ్నీ, ఫినెహాసు | - ఏలీ కుమారులు | [I సమూ 1:3] |
| 12. | షిలోహు | - యెహోవా మందిరము | [I సమూ 1:24] |

**III** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. _________ షిలోహు నందున్న సైన్యముల కధిపతియగు యెహోవాకు మ్రొక్కుటకును బలి అర్పించుటకును ఏటేట పోవుచుండెను.     [ఎల్కానా]
2. ____________ బహు దు:ఖాక్రాంతురాలై వచ్చి యెహోవా సన్నిధిని ప్రార్థించుచు బహుగా ఏడ్చుచుండెను. [హన్నా]
3. హన్నా యెహోవా సన్నిధిలో తన ______________ కుమ్మరించెను.      [ఆత్మను]
4. హన్నా ఒక కుమారుని కని, నేను యెహోవాకు మ్రొక్కుకొని వీనిని అడిగితిననుకొని వానికి ____________అని పేరు పెట్టెను.      [సమూయేలు]
5. ఏలీ యొక్క దినములలో యెహోవా ___________ ప్రత్యక్షమగుట అరుదు. ప్రత్యక్షము ____________తటస్థించుటలేదు.      [వాక్కు,   తరుచుగా]

6. ___________ తన కుమారులు తమ్మును తాము శాపగ్రస్తులుగా చేసుకొనుచున్నారని తానెరిగియు వారిన________________________ ..   [ఏలీ, అడ్డగించలేదు]

7. ఏలీ యింటివారి దోషమునకు ________ చేతనైనను ______________ చేతనైనను ఎన్నటికిని ప్రాయశ్చిత్తము చేయబడదని నేను ప్రమాణపూర్వకముగా ఆజ్ఞాపించితిని.   [బలి, నైవేధ్యము]

8. ______________ అతనికి తోడైయున్నందున అతని మాటలలో ఏదియు తప్పిపోలేదు.   [యెహోవా]

9. ______________ యెహోవాకు ప్రవక్తగా స్థిరపడెనని దాను మొదలుకొని బెయెర్షెబా వరకు ఇశ్రాయేలీయులందరు తెలుసుకొనిరి.   [సమూయేలు]

10. సమూయేలు భయపడి తనకు కలిగిన దర్శన సంగతి _______ తో చెప్పకపోయెను.   [ఏలీ]

## IV ఒక్క మాటతో జవాబు వ్రాయుము :

1. యెహోవా మందిర స్థంభము దగ్గర నున్న ఆసనముమీద కూర్చొనియున్న యాజకుడు ఎవరు ?

   ఏలీ [I సమూ 1:9]

2. యెహోవా సమూయేలును ఎన్ని మారులు పిలిచెను ?

   నాలుగు మారులు

3. యెహోవా ఎవరి కుటుంబమునకు నిత్యమైన శిక్ష విధింతునని సమూయేలుతో చెప్పెను?

   ఏలీ కుటుంబమునకు [I సమూ 1:13]

4. యెహోవా సమూయేలుకు ఎచ్చట దర్శనమిచ్చు చెండెను ?

   షిలోహులో [I సమూ 3:2]

5. నారతో నేయబడిన ఏఫోదు ధరించుకొని యెహోవాకు పరిచర్య చేయు చుండిన బాలుడు ఎవరు ?

   సమూయేలు [I సమూ 2:12]

## V సందర్భములు : ఎవరు ఎవరితో చెప్పిరి ?

1. "పదిమంది కుమాళ్లకంటె **నేను నీకు విశేషమైన వాడనుకానా" [I సమూ 1:8]**

   **ఎవరు** - ఎల్కానా   **ఎవరితో** - హన్నాతో

2. "వాడు బ్రతుకు దినములన్నిటను నేను వానిని యెహోవానగు నీకు అప్పగించెదను" [I సమూ 1:11]

   **ఎవరు** - హన్నా   **ఎవరితో** - యెహోవాతో

3. [a] "నా యేలినవాడా, నేను మనో దు:ఖముగలదానను"

   [b] "నా ఆత్మను యెహోవా సన్నిధిని కుమ్మరించుకొను చున్నాను" [I సమూ 1:15]

   **ఎవరు** - హన్నా   **ఎవరితో** - ఏలీతో

4. "అత్యంతమైన కోపకారణమునుబట్టి బహుగా నిట్టూర్పులు విడుచుచు నాలో నేను దీని

చెప్పుకొనుచుంటిని"[I సమూ 1:16] **ఎవరు** - హన్నా **ఎవరితో** - ఏలీతో

5. "యెహోవా తన వాక్యమును స్థిరపరచునుగాక" [I సమూ 1:23]

**ఎవరు** - ఎల్కానా **ఎవరితో** - హన్నాతో

6. [a] :"యెహోవాతో నేను చేసిన మనవిని ఆయన నాకనుగ్రహించెను" [I సమూ 1:27]

[b] "తాను బ్రతుకు దినములన్నిటను వాడు యెహోవాకు ప్రతిష్ఠుడు" [I సమూ 1:28]

**ఎవరు** - హన్నా **ఎవరితో** - ఏలీతో

7. "నీ దాసుడు ఆలకించుచున్నాను ఆజ్ఞ ఇమ్ము" [I సమూ 3:10]

**ఎవరు** - సమూయేలు **ఎవరితో** - యెహోవాతో

8. "నీతో యెహోవా ఏమి సెలవిచ్చెనో చెప్పుము" [I సమూ 3:17]

**ఎవరు** - ఏలీ **ఎవరితో** - సమూయేలుతో

9. "యెహోవా తన దృష్టికి అనుకూలమైన దానిని చేయునుగాక" [I సమూ 3:17]

**ఎవరు** - ఏలీ **ఎవరితో** - సమూయేలుతో

**VI** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము** :

1. ఎల్కానా ఏ పట్టణములో తన కుటుంబముతో నివసించుచుండెను ?

ఎఫ్రాయిము మన్యమందు రామతయిమ్సోఫీము పట్టణమందు తన కుటుంబముతో నివసించుచుండెను. [I సమూ 1:1]

2. ఎల్కానాకు ఎంతమది భార్యలు ? వారి పేరేమి ?

ఎల్కానాకు ఇద్దరు భార్యలు. వారి పేరు హన్నా, పెనిన్నా. [I సమూ 1:2]

3. ఎల్కానా యొక్క భార్యలలో ఎవరికి పిల్లలు కలిగిరి ? ఎవరికి పిల్లలు లేక పోయెను ?

పెనిన్నాకు పిల్లలు కలిగిరి. హన్నాకు పిల్లలు లేకపోయెను. [I సమూ 1:2]

4. హన్నాకు సంతులేనందున ఆమెను విసికించినది ఎవరు ? ఆమెను ఓదార్చినది ఎవరు ?

హన్నాకు పిల్లలు లేనందున ఆమె వైరుయగు పెనిన్నా ఆమెను విసికించెను. ఆమె భర్తయైన ల్కానా ఆమెను ఓదార్చెను. [I సమూ 1:6,8]

5. ఎల్కానాకు ప్రియముగా నున్నది ఎవరు ? అతనికి ప్రియముగానున్నందున ఆమెకు ఏమి ఇచ్చెను ?

ఎల్కానాకు హన్నా ప్రియముగా యుండెను. అందుచేత బలి అర్పించునప్పుడు రెండు పాళ్లు ఇచ్చుచుండెను. [I సమూ 1:5] .

6. హన్నా యొక్క మనోదు:ఖమును గ్రహించుకొనిన ఏలీ, ఆమెను ఏమని ఆశీర్వదించెను ?

నీవు క్షేమముగా వెళ్లుము. ఇశ్రాయేలు దేవునితో నీవు చేసుకొనిన మనవిని ఆయన దయచేయును గాక అని హన్నాను ఏలీ ఆశీర్వదించెను. [I సమూ 1:17]

7. హన్నా దేనికొరకు సమూయేలును షిలోహులో యెహోవా సన్నిధియందు విడిచిపెట్టెను ?

సమూయేలు యెహోవా సన్నిధిని అగపడి తిరిగి రాక అక్కడే యుండునట్లు తాను చేసిన నిబంధనను బట్టి హన్నా వానిని షిలోహులో యెహోవా సన్నిధియందు విడిచిపెట్టెను. [I సమూ 1:22]

8. బాలుడైన సమూయేలు యెహోవా యింటియందు ఏమి చేయుచుండెను ?

బాలుడైన సమూయేలు నారతో నేయబడిన ఏఫోదును ధరించుకొని ఏలీ యెదుట యెహోవాకు పరిచర్య చేయుచుండెను. [I సమూ 2:18; 3:1]

9. సమూయేలు పండుకొనియుండగా అతనిని పిలిచినది ఎవరు ? అప్పుడు సమూయేలు ఏమి చేసెను ?

యెహోవా సమూయేలును పిలిచెను. అప్పుడు సమూయేలు ఏలీ తన్ను పిలిచెనని తలంచి, ఏలీ దగ్గరకు వెళ్లి నీవు నన్ను పిలిచితివిగదా అనెను. [I సమూ 3:4,5]

10. ఏలీ తన్ను పిలిచెనని తలంచి, మొదటి రెండు మారులు అతని యొద్దకు వచ్చిన సమూయేలును చూచి ఏలీ ఏమి చెప్పెను ?

ఏలీ సమూయేలును చూచి, " నేను పిలువలేదు పోయి పండుకొమ్మని" చెప్పెను.[Iసమూ 3:5,6]

11. యెహోవా తన్ను పిలుచున్నాడని సమూయేలుకు ఎందుకు తెలియకుండెను ?

సమూయేలు అప్పటికి యెహోవాను ఎరుగకుండెను. యెహోవా వాక్కు అతనికి ఇంక ప్రత్యక్ష్యము కాలేదు. [I సమూ 3:7]

12. యెహోవా సమూయేలును నాలుగవ మారు పిలిచినప్పుడు అతడు ఏమి చేసెను ?

యెహోవా ప్రత్యక్షమై నిలిచి ఆ రీతిగా సమూయేలు సమూయేలు అని పిలువగా, సమూయేలు నీ దాసుడు ఆలకించుచున్నాను ఆజ్ఞా ఇమ్మనెను" [I సమూ 3:10]

13. యెహోవా ఎందుకు ఏలీ కుటుంబమునకు నిత్యమైన శిక్ష విధింతునని సమూయేలుతో చెప్పెను ?

ఏలీ, తన కుమారులు తమ్మును తాము శాపగ్రస్తులుగా చేసుకొనుచున్నారని తానెరిగియు వారిని అడ్డగించలేదు గనుక అతని యింటికి నిత్యమైన శిక్ష విధింతునని సమూయేలుతో యెహోవా చెప్పెను.[I సమూ 3:13]

14. ఏలీ యింటికి వచ్చు శిక్షను గురించి సమూయేలు ఏలీతో చెప్పినప్పుడు, ఏలీ యొక్క ప్రత్యుత్తరమేమి ?

"సెలవిచ్చినవాడు యెహోవా, తన దృష్టికి అనుకూలమైనదానిని చేయును గాక" అని చెప్పెను. [I సమూ 3:18]

**VII** <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**</u>

1. హన్నా దు:ఖాక్రాంతురాలై యేడ్చుచు యెహోవా యొద్ద మొర్రపెట్ట్ చేసిన మ్రొక్కుబడి ఏమి ?

హన్నా యెహోవాను చూచి, సైన్యములకు అధిపతియగు యెహోవా, నీ సేవకురాలునైన నాకు కలిగియున్న శ్రమను చూచి, నీ సేవకురాలునైన నన్ను మరువక జ్ఞాపకము చేసుకొని, నీ సేవకురాలనైన

నాకు మగపిల్లను దయచేసిన యెడల వాని తలమీద క్షౌరపు కత్తి ఎన్నటికి రానియ్యక, వాడు బ్రతుకు దినము లన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుకొని చేసెను. [I సమూ 1:10,11]

2. హన్నా మత్తురాలై యున్నదని ఏలీ తలంచుటకు కారణమేమి ?

హన్నా యెహోవా సన్నిధిని ప్రార్థన చేయుచుండగా, ఏలీ ఆమె నోరు కనిపెట్టు చుండెను. ఏలయనగా హన్నా తన మనస్సులోనే చెప్పుకొనుచుండెను. ఆమె పెదవులు మాత్రము కదలుచుండి ఆమె స్వరము వినబడ కుండెను. గనుక ఏలీ ఆమె మత్తురాలై యున్నదనుకొనెను. [I సమూ 1:12,13]

3. హన్నా యెహోవాయొద్ద తన ఆత్మను [హృదయమును] కుమ్మరించి విజ్ఞాపన చేయుట తప్పుగా తలంచిన ఏలీ "ఎంతవరకు నీవు మత్తురాలైయుందువని" అడిగినప్పుడు, హన్నా దీనత్వముతో చెప్పిన జవాబు ఏమి ?

అదికాదు నా యేలినవాడా, నేను మనోదు:ఖముగల దానినై యున్నాను. నేను ద్రాక్షారసమునైనను మధ్యమునైనను పానము చేయలేదుగాని, నా ఆత్మను యెహోవా సన్నిధిని కుమ్మరించుకొనుచున్నాను. నీ సేవకురాలిని పనికిమాలిన దానిగా ఎంచవద్దు. అత్యంతమైన కోపకారణమును బట్టి బహుగా నిట్టూర్పులు విడుచుచు నాలో నేను దీనిని చెప్పుకొనుచుంటినని చెప్పెను. [I సమూ 1:15,16]

4. హన్నా సమూయేలుకు పాలు మాన్పించిన తరువాత ఏమి చేసెను ?

హన్నా సమూయేలుకు పాలు మాన్పించిన తరువాత బాలుని ఎత్తుకొని మూడు కోడెలను, తూమెడు పిండిని ద్రాక్షారసపు తిత్తిని తీసుకొని షిలోహులోని మందిరమునకు వచ్చెను. వారు ఒక కోడెను వధించి, పిల్ల వానిని ఏలీ యొద్దకు తీసుకొనివచ్చి వదలిపెట్టిరి. [I సమూ 1:24,25]

5. యెహోవా సమూయేలును మూడవ మారు పిలిచినప్పుడు అతడు ఏమి చేసెను ? ఏలీ అతనికి ఇచ్చిన ఆలోచన ఏమి ?

యెహోవా మూడవమారు సమూయేలును పిలువగా, సమూయేలు లేచి ఏలీ దగ్గరకు పోయి, "చిత్తము నీవు నన్ను పిలిచితివే" ఇదిగో నేను వచ్చితిననగా, ఏలీ యెహోవా ఆ బాలును పిలిచెనని గ్రహించి, సమూయేలును చూచి, నీపోయి పండుకొమ్ము, ఎవరైన నిన్ను పిలిచిన యెడల - యెహోవా నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞ ఇమ్మని చెప్పుము అని ఆలోచన ఇచ్చెను. [I సమూ 3:8,9]

6. సమూయేలు పెద్దవాడైనప్పుడు ఏ విధముగా యుండెను ?

సమూయేలు పెద్దవాడు కాగా యెహోవా అతనికి తోడైయున్నందున అతని మాటలలో ఏదియు తప్పిపోలేదు. కాబట్టి సమూయేలు యెహోవాకు ప్రవక్తగా స్థిరపడెనని దాను మొదలుకొని బెయేర్షెబా వరకు ఇశ్రాయేలీయు తెలుసుకొనిరి. [I సమూ 3:19,20]

7. ఏలీ యింటివారిని గురించి సమూయేలు యొద్ద యెహోవా ఏమి చెప్పెను ?

యెహోవా సమూయేలుతో - ఇశ్రాయేలులో నేనొక కార్యము చేయబోవుచెన్నాను. దానిని వినువారందరి చెవులు గింగురుమనును. ఆ దినమున ఏలీ యింటి వారిని గురించి నేను చెప్పినదంతయు వారిమీదికి రప్పింతును.దాని చేయ మొదలుపెట్టి దాని ముగింతును. తన కుమారులు తమ్మును తాము శాపగ్రస్తులుగా చేసుకొనుచున్నారని తానెరిగియు వారిని అడ్డగించలేదు. గనుక అతని యింటికి నిత్యమైన శిక్ష విధింతునని నేను అతనికి తెలియజేసితిని.

కాబట్టి ఏలీ యింటివారి దోషమునకు బలిచేతనైనను, నైవేద్యము చేతనైనను ఎన్నటికిని ప్రాయశ్చిత్తము చేయబడదని ప్రమాణపూర్వకముగా ఆజ్ఞాపించితిని అని చెప్పెను. {I సమూ 3:11-14]

**VIII** <u>నీతిబోధ</u> : **దేవుడు తన బిడ్డలతో మాట్లాడగోరుచున్నారు. మనము శ్రద్ధగా వినిన యెడల ఆయన స్వరమును వినగలము**

- - - - -

Std - 5 పాఠము - 8

## సమూయేలు సౌలును రాజుగా అభిషేకించుట

[I సమూయేలు అధ్యా. 8; 9:1-21;10:1]

**I** **<u>కంఠత వాక్యము</u> :**

**లూకా 22:26 :-**మీరైతే ఆలాగు ఉండరాదు. మీలో గొప్పవాడు చిన్నవాని వలెను, అధిపతి పరిచారకునివలెను ఉండవలెను.

**II** **<u>జతపరచుట</u> :**

| | | | |
|---|---|---|---|
| 1. | యోవేలు | - సమూయేలు యొక్క జేష్ఠ కుమారుడు | - [I సమూ 8:2] |
| 2. | అబీయా | - సమూయేలు యొక్క రెండవ కుమారుడు | - [I సమూ 8:2] |
| 3. | కీషు | - బెన్యామీనీయుడు | - [I సమూ 9:1] |
| 4. | కీషు | - భాగ్యవంతుడు | - [I సమూ 9:1] |
| 5. | సౌలు | - కీషు కుమారుడు | - [I సమూ 9:2] |
| 6. | సౌలు | - బెన్యామీనీయుడు | - [I సమూ 9:1] |
| 7. | సౌలు | - సౌందర్యముగల యౌవనుడు | - [I సమూ 9:2] |
| 8. | సౌలు | - ఇశ్రాయేలీయుల అధికారి | - [I సమూ 9:16] |
| 9. | సమూయేలు | - దైవజనుడు | - [I సమూ 9:6] |
| 10. | సమూయేలు | - ఘనుడు | - [I సమూ 9:6] |
| 11. | సమూయేలు | - దీర్ఘదర్శి | - [I సమూ 9:19] |

III **ఖాళీలను పూర్తిచేయుము :**

1. సమూయేలు కుమారులు ____________________ లంచము పుచ్చుకొని న్యాయమును త్రిప్పివేసిరి. [ధనాపేక్షకులై]
2. ______________________ పెద్దలు కూడి రామాలో సమూయేలు నొద్దకు వచ్చి మాకు న్యాయము తీర్చుటకై రాజును నియమింపుమని అడిగిరి. [ఇశ్రాయేలీయుల]
3. ______________________________ మాకు న్యాయము తీర్చుటకై రాజును నియమింపుమని వారు అనినమాట ____________దృష్టికి ప్రతికూలముగా యుండెను. [ఇశ్రాయేలీయుల పెద్దలు, సమూయేలు]
4. ఇశ్రాయేలీయులలో ____________ పాటి సుందరుడొకడును లేడు. [సౌలు]
5. ___________ బుజములు మొదలుకొని పైకి ఇతరుల కంటె ఎత్తుగలవాడు. [సౌలు]
6. సౌలు యొక్క పనివాడు, చిత్తగించుము, నా యొద్ద ___________ తులము వెండి కలదు. [పావు]
7. ఇప్పుడు ప్రవక్తయను పేరునొందువాడు పూర్వము __________________ యనిపించుకొనెను. [ధీర్ఘదర్శి]

IV **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. సమూయేలు కుమారులు ఎచ్చట న్యాయాధిపతులుగా యుండిరి ?

   బెయెర్షబాలో [I సమూ 8:2]
2. తమకు ఒక రాజు కావలెనని ఇశ్రాయేలీయుల పెద్దలు అడిగినప్పుడు, సమూయేలు ఏమి చేసెను ?

   యెహోవాను ప్రార్థించెను [I సమూ 8:6]
3. ఇశ్రాయేలీయులు తమకు ఒక రాజును నియమింపుమని అడిగినప్పుడు వారు ఎవరిని విసర్జించిరి ?

   యెహోవాను [I సమూ 8:7]
4. ఇశ్రాయేలీయులపై అధికారిగా అభిషేకించుటకు యెహోవా ఎవరిని సమూయేలు యొద్దకు పంపెను ?

   సౌలును [I సమూ 9:16]
5. ఇశ్రాయేలీయుల అభీష్టము ఎవరియందున్నది ?

   సౌలు అతని కుటుంబములవారియందు [I సమూ 9:20]
6. సమూయేలు దేనిని తీసుకొని సౌలు తలమీద పోసి అతనిని అభిషేకించెను ?

   తైలపు బుడ్డి [I సమూ 10:1]

V **సందర్భములు ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నీ కుమారులు నీ ప్రవర్తనవంటి ప్రవర్తన గలవారు కారు" [I సమూ 8:5]

**ఎవరు** - ఇశ్రాయేలీయుల పెద్దలు **ఎవరితో** - సమూయేలుతో

2. [a] "వారు నిన్ను విసర్జింపలేదు"

[b] "తమ్మును ఏలకుండ నన్నే విసర్జించియున్నారు"

[c] "వారు చెప్పిన మాటలను అంగీకరించుము" [I సమూ 8:7,9]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - సమూయేలుతో

3. [a] "ఆలాగున కాదు మాకు ఒక రాజు కావలెను"

[b] "జనులు చేయురీతిని మేము చేయుదము"

[c] "మా రాజు మాకు న్యాయము తీర్చును"

[d] "మా ముందర పోవుచు అతడే మా యుద్ధములను జరిగించును" [I సమూ 8:19,20]

**ఎవరు** - ఇశ్రాయేలీయుల పెద్దలు **ఎవరితో** - సమూయేలుతో

4. [a] "అతడు బహు ఘనుడు. అతడు ఏమాట చెప్పునో ఆ మాట నెరవేరును"

[b] "మనము వెళ్లవలసిన మార్గమును అతడు మనకు తెలియజేయునేమో" [I సమూ 9:6]

**ఎవరు** - సౌలుయొక్క పనివాడు **ఎవరితో** - సౌలుతో

5. [a] "ఇశ్రాయేలీయుల అభీష్టము ఎవరియందున్నది"

[b] "నీ యందును నీ తండ్రి యింటివారియందును గదా" [I సమూ 9:20]

**ఎవరు** - సమూయేలు **ఎవరితో** - సౌలుతో

6. "ఇతడే నేను నీతో చెప్పిన మనిషి. ఇతడే నా జనులను ఏలును" [I సమూ 9:17]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - సమూయేలుతో

7. [a] "నేడు మీరు నాతో కూడ భోజనము చేయవలెను" [I సమూ 9:19]

[b] "రేపు నీ మనస్సులోనున్నదంతయు నీకు తెలియజేసి, నిన్ను వెళ్లనిచ్చెదను"

**ఎవరు** - సమూయేలు **ఎవరితో** - సౌలుతో

8. "నా గోత్రము ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వల్పమైనది కాదా" [I సమూ 9:21]

**ఎవరు** - సౌలు **ఎవరితో** - సమూయేలుతో

9. "యెహోవా నిన్ను అభిషేకించి తన స్వాస్థ్యముమీద అధిపతిగా నియమించియున్నాడు"

[I సమూ10:1] **ఎవరు** - సమూయేలు **ఎవరితో** - సౌలుతో

**IV** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>**

1. సమూయేలు కుమారుల పేరేమి ?

   యోవేలు, అబీయా [I సమూ 8:2]

2. సమూయేలు కుమారులు ఎటువంటివారుగా యుండిరి ?

సమూయేలు కుమారులు అతని ప్రవర్తనను ననుసరింపక, ధనాపేక్షకులై లంచము పుచ్చుకొని న్యాయము త్రిప్పివేసిరి.[I సమూ 8:3]

3. ఇశ్రాయేలీయుల పెద్దలు సమూయేలు యొద్దకు వచ్చి తమకు ఒక రాజు కావలెనని చెప్పినప్పుడు, సమూయేలు ఏమి చేసెను ?

ఇశ్రాయేలీయుల పెద్దలు తమకు ఒక రాజు కావలెనని అనిన మాట సమూయేలు దృష్టికి ప్రతికూలముగా యుండెను. గనుక సమూయేలు యెహోవాను ప్రార్ధించెను.[I సమూ 8:6]

4. సౌలు ఎవరు ?

సౌలు బెన్యామీనీయుడైన కీషు కుమారుడు. [I సమూ 9:1,2]

5. సౌలు యొక్క రూపము గురించి వ్రాయుము.

సౌలు బహు సౌందర్యముగల యౌవనుడు. ఇశ్రాయేలీయులలో అతని పాటి సుందరుడొకడును లేడు. అతడు బుజములు మొదలుకొని పైకి ఇతరుల కంటె ఎత్తుగలవాడు. [I సమూ 9:2]

6. ఇశ్రాయేలీయుల మొదటి రాజు ఎవరు ? అతని తండ్రి పేరేమి ?

ఇశ్రాయేలీయుల మొదటి రాజు సౌలు. అతని తండ్రి పేరు కీషు. [I సమూ 9:2; 10:1]

7. ఎవరి గార్దబములు [గాడిదలు] తప్పిపోయెను ? ఆతడు ఏమి చేసెను ?

కీషుయొక్క గార్ధభములు [గాడిదలు] తప్పిపోయెను కీషు తన కుమారుడైన సౌలును పిలిచి మన దాసులలో ఒకనిని తీసుకొనిపోయి గార్ధభములను వెదకుమని చెప్పెను. [I సమూ 9:3]

8. సౌలుయొక్క పనివాడు సమూయేలును గురించి ఏమి చెప్పెను ?

సౌలు పనివాడు, ఈ పట్టణములో దైవజనుడడు ఒకడున్నాడు. అతడు బహు ఘనుడు. అతడు ఏ మాట చెప్పునో ఆ మాట నెరవేరును. మనము వెళ్లవలసిన మార్గమును అతడు మనకు తెలియజేయునేమో అని చెప్పెను. {I సమూ 9:6]

9. దైవజనుడైన సమూయేలుకు బహుమానముగా ఇచ్చుటకు మనయొద్ద ఏమియు లేదే అని సౌలు చెప్పినప్పుడు పనివాడు ఏమి చెప్పెను ?

నాయొద్ద పావు తులము వెండి కలదు. మన్కు మార్గము తెలియజెప్పినందుకై దానిని ఆ దైవజనునకు ఇత్తునని చెప్పెను. [I సమూ 9:8]

10. సౌలును అభిషేకించుటకు గల కారణమేమి ?

ఫిలిష్తీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను విడిపించుటకై సౌలును అభిషేకించెను.

11. సమూయేలు సౌలును చూచినప్పుడు, యెహోవా సమూయేలుతో ఏమి చెప్పెను ?

యెహోవా సమూయేలుతో - ఇతడే నేను నీతో చెప్పిన మనిషి. ఇతడే నా జనులను ఏలునని చెప్పెను. [I సమూ 9:17]

12. ఇశ్రాయేలీయుల అభీష్టము నీయందున్నదని సమూయేలు సౌల్తో చెప్పినప్పుడు, అతడు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

నేను బెన్యామీనీయుడను కానా, నా గోత్రము ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వల్పమైనది కాదా? నా యింటివారు బెన్యామీనుగోత్రపు యింటివారందరిలో అల్పులుకారా ? నాతో ఈలాగు ఎందుకు పలుకుచున్నావు అని చెప్పెను. [I సమూ 9:21]

13. సమూయేలు సౌలును ఏ విధముగా అభిషేకించెను ?

సమూయేలు తైలపు బుడ్డి పట్టుకొని సౌలు తలమీద తైలము పోసి, ముద్దు పెట్టు కొని యెహోవా నిన్ను అభిషేకించి, తన స్వాస్థ్యముమీద అధిపతిగా నియమించి యున్నాడు అని చెప్పెను.[I సమూ10:1]

## VII <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. ఇశ్రాయేలీయులు తమకు ఒక రాజును నియమింపవలెనని ఎందుకు సమూయేలు యొద్ద అడిగిరి ?

సమూయేలు వృద్ధుడాయెను. ఇశ్రాయేలీయులపై న్యాయాధిపతిగాయున్న సమూ యేలు కుమారులు అతని ప్రవర్తనను అనుసరింపక, ధనాపేక్షకులై లంచము పుచ్చుకొనిన్యాయమును త్రిప్పివేయుచుండిరి. అందుచేత ఇశ్రాయేలీయులు తమకు ఒక రాజును నియమించమని సమూయేలుయొద్ద అడిగిరి [I సమూ 8:3,5]

2. ఇశ్రాయేలీయుల పెద్దలు ఒక రాజును నియమింపమని అడిగినప్పుడు, సమూయేలుకు ప్రతికూలముగాయున్నను, అతడు యెహోవాను ప్రార్థించినప్పుడు, యెహోవా అతనికిచ్చిన ప్రత్యరమేమి ?

యెహోవా సమూయేలుకు సెలవిచ్చినదేమనగా - జనులు నీతో చెప్పిన మాటలన్నిటి ప్రకారము జరిగింపుము. వారు నిన్ను విసర్జింపలేదుగాని, తమ్మును ఏల కుండ నన్నే విసర్జించియున్నారు. వారు నన్ను విసర్జించి, ఇతర దేవతలను పూజించి, నేను ఐగుప్తులోనుండి వారిని రప్పించిన నాటినుండి నేటి వరకు తాము చేయుచున్న కార్యము లన్నిటి ప్రకారముగా వారు నీ యెడలను జరిగించుచున్నారు. వారు చెప్పిన మాటలను అంగీకరించుము. అయితే వారిని ఏలబోవు రాజు ఎట్టివాడో నీవే సాక్షివై వారికి దృఢముగా తెలియజేయుము అని చెప్పెను. [I సమూ 8:7-9]

3. ఇశ్రాయేలీయులు రాజుక్క కార్యములు గురించి యెహోవా వాక్కును సమూయేలు చెప్పినప్పుడు, జనులు సమూయేలు యొద్ద ఏమని చెప్పిరి ?

జనులు సమూయేలు మాటను చెవిని బెట్టనొల్లక - ఆలాగుకాదు, జనులు చేయు రీతిని మేము చేయునట్లుమాకు రాజు కావలెను. మా రాజు మాకు న్యాయము తీర్చును. మా ముందర పోవుచు అతడే మా యుద్ధములను జరిగించునని చెప్పిరి [I సమూ 8:19,20]

4. సౌలు వచ్చుటకు ఒక రోజు ముందు, యెహోవా సమూయేలుతో అతనిని గూర్చి బయల్ప రచినది ఏమి ?

సౌలు అచ్చటికి రేపు వచ్చునని యెహోవా సమూయేలుతో చెప్పెను. ఎట్లనగా - నా జనుల మొర్ర నా యొద్దకు వచ్చెను. నేను వారిని దృష్టించియున్నాను. ఫిలిష్తీయుల చేతిలో నుండి నా జనులను విడిపించుటకై నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మీద వానిని అధికారిగా అభిషేకించుటకుగాను రేపు ఈ వేళకు నేను బెన్యామీను దేశములో నుండి ఒక మనుష్యుని నీ యొద్దకు రప్పించుదునని బయల్పరచెను [I సమూ 9:15,16]

5. ధీర్ఘదర్శి యిల్లు ఏది అని సౌలు సమూయేలు అడుగినప్పుడు, సమూయేలు అతనితో ఏమి చెప్పెను ?

సమూయేలు సౌలుతో, నేనే ధీర్ఘదర్శిని. ఉన్నతమైన స్థలమునకు నాకు ముందు వెళ్లుడి.నేడు మీరు నాతో భోజనము చేయవలెను. రేపు నీ మనస్సులో నున్నదంతయునీకు తెలియజేసి నిన్ను వెళ్లనిచ్చెదను. మూడు దినముల క్రిందట తప్పిపోయిన నీ గార్ధభమలను. గూర్చి విచారపడకుము. అవి దొరికినవి.

ఇశ్రాయేలీయుల అభీష్టము ఎవరియందున్నది ? నీయందును నీ తండ్రి యింటివారియందును గదా అని చెప్పెను. [I సమూ 9:19,20]

**VIII** **నీతిబోధ :- :దేవుడు సౌలును హెచ్చించినప్పుడు, అతడు తన అనర్హతము గ్రహించి, తన్నుతాను తగ్గించుకొనెను. అదేవిధముగా, దేవుడు మనలను హెచ్చించినప్పుడు మనము తగ్గింపుతో యుండుటకు నేర్చుకొనవలెను.**

- - - - -

Std - 5 పాఠము - 9

# సౌలు రాజ్యపరిపాలనను పోగొట్టుకొనుట

[I సమూయేలు 11:1-15; 15:1-23; 16:14]

**I** **కంఠత వాక్యము :**

**[I సమూయేలు 15:22 :-** అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా ? ఆలోచించుము. బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుట కంటె మాట వినుటయు శ్రేష్టము.

**II** **జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1. | నాహాషు | - అమ్మోనీయుడు | [I సమూ 11:1] |
| 2. | గిబియా | - సౌలు యొక్క ఊరు | [I సమూ 11:4] |
| 3. | సౌలు | - ఇశ్రాయేలీయుల రాజు | [I సమూ 15:1] |

4. అగగు - అమాలేకీయుల రాజు [I సమూ 15:8]

5. సమూయేలు - యెహోవా వలన ఆశీర్వదింపబడిన వాడు [I సమూ 15:13]

6. సౌలు - దోపుడుమీద ఎగబడినవాడు [I సమూ 15:19]

**III ఖాళీలను పూర్తిచేయుము :**

1. సౌలు దినములలో ___________ అను అమ్మోనీయుడు యాబెష్గిలాదులో నున్న ___________ కెదురుగా దిగెను. [నాహాషు, యాబేషు]
2. యాబేషువారు తెచ్చిన వర్తమానము వినగానే దేవుని ఆత్మ _________మీదికి బలముగా దిగెను. [సౌలు]
3. యెహోవా ____________ జనులమీదికి వచ్చెను గనుక వారందరు సౌలుతో కూడి అమ్మోనీయులకు విరోధముగా యుద్ధమునకు వెళ్లిరి. [భయము]
4. అమ్మోనీయులతో యుద్ధము చేయుటకు సౌలు ఇశ్రాయేలీయులను ___________ లో వారిని లెక్కపెట్టెను. [బెజెకు]
5. సమూయేలు, ఇశ్రాయేలీయులు ___________ కు వెళ్లి, యెహోవా సన్నిధిలో __________ యొక్క రాజ్య పరిపాలన పద్ధతిని స్థిరపరచెను. [గిల్గాలు, సౌలు]
6. ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి రాగానే _______________________ వారికి విరోధముగా మార్గమందు వారిమీదికి వచ్చిరి. [అమాలేకీయులు]
7. అమాలేకీయులను నిర్మూలము చేసి వారికి కలిగినదంతయు పాడుచేసి, హతము చేయుమని యెహోవా ________ కు ఆజ్ఞ ఇచ్చెను. [సౌలు]
8. ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి వచ్చినప్పుడు ________________వారికి ఉపకారము చేసిరి. [కేనీయులు]
9. __________ అమాలేకీయుల రజైన అగగును ప్రాణముతో పట్టుకొనెను. [సౌలు]
10. సౌలు కర్మేలుకు వచ్చి అక్కడ_________________________ మైన శిలను నిలిపెను. [జయసూచక]
11. ఇశ్రాయేలీయుల రాజైన __________ యెహోవా మాట వినక దోపుఘుమీద ఎగబడి, ఆయన దృష్టికి కీడు చేసెను. [సౌలు]
12. యెహోవా యొద్దనుండి _____________ యొకటి వచ్చి అతనిని వెరపించెను. [దురాత్మ]

**IV ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. యాబేషువారి కుడికన్నులను ఊడదీయుదునని ఇశ్రాయేలీయులపై నింద తెచ్చునట్లు కోరినది ఎవరు ?

   నాహాషు [I సమూ 11:2]

2. యాబేషు పెద్దలు నాహాషు యొద్ద ఎన్ని దినములు గడువు అడిగిరి ?

ఏడు దినములు  [I సమూ 11:3]

3. యాబేషుకు విరోధముగా వచ్చిన అమ్మోనీయులను హతమార్చినది ఎవరు ?

   సౌలు  [I సమూ 11:11]

4. ఇశ్రాయేలీయులు ఎవరిని యెహోవా సన్నిధిలో రాజుగా ఏర్పరచుకొనిరి ?

   సౌలును [I సమూ 11:15]

5. సౌలు అమాలేకీయులను హతమార్చుటకు వెళ్లినప్పుడు, వారి మధ్యనుండి ఎవరిని తప్పించిరి ?

   కేనీయులను  [I సమూ 15:16]

6. సౌలును రాజుగా చేసినదుకు పశ్చాత్తాపపడినది ఎవరు ?

   యెహోవా  [[I సమూ 15:11]

7. యెహోవా, సౌలును రాజుగా చేసినందుకు పశ్చాత్తాపపడినప్పుడు, కోపావేశుడై రాత్రి అంతయు యెహోవాకు మొర్రపెట్టినది ఎవరు ?

   సమూయేలు  [I సమూ 15:11]

8. సౌలును ఇశ్రాయేలీయులపై రాజుగా అభిషేకము చేయించినవాడెవడు ?

   యెహోవా  [I సమూ 15:17]

9. తిరుగుబాటు చేయుట ఏ పాపమునకు సమానముగా యున్నది ?

   సోదె చెప్పుట  [I సమూ 15:23]

10. బలులకంటె శ్రేష్టమైనది ఏది ?

   యెహోవా ఆజ్ఞను గైకొనుట  [I సమూ 15:22]

## V సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "మేము నీకు సేవ చేయుదుము. మాతో నిబంధన చేయుము" [I సమూ 11:1]

   **ఎవరు** - యాబేషు మనుష్యులు   **ఎవరితో** - అమ్మోనీయుడైన నాహాషుతో

2. "మమ్మును రక్షించుటకు ఎవరును లేకపోయిన యెడల, మమ్మును మేము నీకప్పగించుకొనెదము"[I సమూ 11:3]

   **ఎవరు** - యాబేషు పెద్దలు   **ఎవరితో** - అమ్మోనీయుడైన నాహాషుతో

3. [a] "నేడు యెహోవా ఇశ్రాయేలీయులకు రక్షణ కలుగజేసెను"

   [b] "ఈ దినమున ఏ మనుష్యుని మీరు చంపవద్దనెను" [I సమూ 11:13]

   **ఎవరు** - సౌలు   **ఎవరితో** - ప్రజలతో

4. "మనము గిల్గాలునకు వెళ్లి రాజ్యపరిపాలన పద్దతిని స్థాపించుకొందము రండి" [I సమూ 11:14] **ఎవరు** - సమూయేలు   **ఎవరితో** - ప్రజలతో

5. "యెహోవా మాట వినుము" [I సమూ 15:1]

**ఎవరు** - సమూయేలు **ఎవరితో** - సౌలుతో

6. [a] "మీరు వారికి ఉపకారము చేసితిరి"

[b] "మీరు వారిలోనుండి బయలుదేరి పోవుడి" [I సమూ 15:6]

**ఎవరు** - సౌలు **ఎవరితో** - కెనీయులతో

7. [a] "సౌలును రాజుగా నిర్ణయించినందుకు నేను పశ్చాత్తాపపడుచున్నాను"

[b] "సౌలు నన్ను అనుసరింపక వెనుకతీసి నా ఆజ్ఞలను గైకొనక పోయెను" [I సమూ 15:11]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - సమూయేలుతో

8 [a] "యెహోవా వలన నీకు ఆశీర్వాదము కలుగును గాక"

[b] "యెహోవా ఆజ్ఞను నేను నెరవేర్చితిని" [I సమూ 15:13]

**ఎవరు** - సౌలు **ఎవరితో** - సమూయేలుతో

9. [a] "నీవు మాటలాడ పనిలేదు"

[b] "యెహోవా, రాత్రి నాతో సెలవిచ్చిన మాట నీకు తెలియజేతును"

[c] "నీ దృష్టికి నీవు అల్పుడవుగా ఉన్నప్పుడు ఇశ్రాయేలీయుల గోత్రములకు శిరస్సువైతివి"

[d] "యెహోవా నిన్ను ఇశ్రాయేలీయుల మీద రాజుగా అభిషేకించెను"

[e] "ఎందుచేత యెహోవా దృష్టికి కీడు చేసితివి" [I సమూ 15:15,16,19]

10. "యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి, గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెను." [I సమూ 15:23]

**ఎవరు** - సమూయేలు **ఎవరితో** - సౌలుతో

## VI **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>**

1. యాబేష్గిలాదులోయున్న యాబేషుకు విరోధముగా వచ్చి దాని చుట్టు ముట్టినది ఎవరు ? వారితో యాబేషు జనులు చెప్పినది ఏమి ?

అమోరీయుడైన నాహాషు యాబేషును చుట్టుముట్టెను. యాబేషు జనులు "మేము నీకు సేవచేయుదము" మాతో నిబంధన చేయుమని నాహాషుతో చెప్పిరి. [I సమూ 11:1]

2. అమ్మోనీయుడైన నాహాషు విరోధముగా యుద్ధమునకు ఇశ్రాయేలీయులను సౌలు పిలిచినప్పుడు వారు ఎందుకు ఒక్కడైనను నిలువకుండ అందరు వచ్చిరి ?

యెహోవా భయము జనులమీది వచ్చెను గనుక ఒక్కడైనను నిలువకుండ అమ్మోనీయులకు విరోధముగా యుద్ధమునకు వచ్చిరి. [I సమూ 11:7]

3. యాబేష్గిలాదులోయున్న యాబేషు మనుష్యులకు వారియొక్క దూతల మూలముగా సౌలు పంపిన బదులు ఏమి ?

రేపు మధ్యాహ్నములోగా మీకు రక్షణ కలుగునని చెప్పి పంపెను. [I సమూ 11:9]

4. సౌలుయొక్క రాజ్యపరిపాలన ఎవరు ? ఏ విధముగా స్థాపించుకొనిరి ?

సమూయేలును ఇశ్రాయేలీయులందరును గిల్గాలుకు వెళ్లి, అచ్చట యెహోవా సన్నిధిని సమాధాన బలులు అర్పించి, సౌలుయొక్క రాజ్య పరిపాలనను స్థాపించిరి.
[I సమూ 11:14,15]

5. [a] సౌలుయొక్క రాజ్యపరిపాలన గిల్గాలులో స్థాపింపబడినప్పుడు, బహుగాసంతోషించినది ఎవరు ?

[b] సౌలు అమాలేకీయులను పూర్తిగా హతము చేయనందున, అతని రాజుగా నిర్ణయించి నందుకు నేను పశ్చాత్తాపపడుచున్నానని చెప్పినది ఎవరు ?

[a] సౌలును, ఇశ్రాయేలీయులందను బహుగా సంతోషించిరి. [I సమూ 11:15].

[b] సౌలును రాజుగా నిర్ణయించినందుకు పశ్చాత్తాపపడుచున్నానని యెహోవా చెప్పెను.[Iసమూ15:11]

6. అమాలేకీయుల రాజు ఎవరు ? అమాలేకీయులను హతమార్చి, వారికి కలిగినదంతయు బొత్తిగా పాడుచేయమని యెహోవా ఎవరికి ఆజ్ఞాపించెను ?

అమాలేకీయుల రాజు అగగు. అమాలేకీయులను పూర్తిగా హతము చేయుమని యెహోవా సౌలుకు ఆజ్ఞాపించెను. [I సమూ 15,8,13]

7. యెహోవా ఎందుకు అమాలేకీయులను సంహరించమని సౌలుకు ఆజ్ఞ ఇచ్చెను ?

అమాలేకీయులు ఇశ్రాయేలీయులకు చేసినవి నాకు జ్ఞాపకమే, వారు ఐగుప్తులోనుండి రాగానే అమాలేకీయులు వారికి విరోధముగా మార్గమందు వారిమీదికి వచ్చిరి. అందుచేత యెహోవా అమాలేకీయును సంహరించమని సౌలుకు ఆజ్ఞ ఇచ్చెను. [I సమూ 15:2]

8. అమాలేకీయుల మధ్యనుండి ఎవరిని వెళ్లి పొమ్మని సౌలు ఆజ్ఞాపించెను ?ఎందుకు ఆ విధముగా చెప్పెను?

అమాలేకీల మధ్యనుండి కేనీయులను వెళ్లి పొమ్మని సౌలు ఆజ్ఞాపించెను. ఎందుకనగా ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి వచ్చినప్పుడు కేనీయులు వారికి ఉపకారము చేసిరి. [I సమూ 15:6]

9. సౌలు అమాలేకీయులతో యుద్ధము చేసి, వేటిని పూర్తిగా నిర్మూలము చేసెను ?

పానికిరాని నీచపశువులన్నిటిని నిర్మూలము చేసెను. [I సమూ 15:9]

10. సౌలు అమాలేకీయులతో యుద్ధముచేసి, నిర్మూలము చేయుటకు మనస్సులేక వేటిని కడగా ఉంచెను ?

అగగును, గొర్రెలలోను ఎడ్లలోను క్రొవ్విన గొర్రెపిల్లలు మొదలైన వాటిలోనుంచి మంచివాటిని నిర్మూలము చేయక కడగా ఉంథెను. [I సమూ 15:9]

11. సౌలు అమాలేకీయులను పూర్తిగా హతము చేయనందుకు, యెహోవా సమూయేలుతో ఏమి చెప్పెను ? అప్పుడు సమూయేలు ఏమి చేసెను ?

యెహోవా సమూయేలుతో - సౌలు నన్ను అనుసరింపక వెనుకతీసి నా ఆజ్ఞలను గైకొనక పోయెను. గనుక అతనిని రాజుగా నిర్ణయించినందుకు పశ్చాత్తాపపడుచున్నాననెను. అందుకు సమూయేలు కోపావేశుడై రాత్రి అంత యెహోవాకు మొర్రపెట్టుచుండెను..

[I సమూ 15:11]

12. యెహోవా సౌలును ఎందుకు రాజుగా ఉండకుండ విసర్జించెను ?

యెహోవా ఆజ్ఞను సౌలు విసర్జించినందున, యెహోవా సౌలును ఎందుకు రాజుగా ఉండకుండ విసర్జించెను.

13. యెహోవా సౌలును రాజుగా ఉండకుండ విసర్జించినప్పుడు, అతనికి ఏమి సంబవించెను ?

యెహోవా ఆత్మ సౌలును విడిపోయి, యెహోవా యొద్దనుండి దురాత్మ యొకటి వచ్చి అతనిని వెరపించెను. [I సమూ 16:14]

VII **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>** :.

1. సౌలు అమ్మోనీయులను ఏ విధముగా హతము చేసెను ?

సౌలు బెజెకులో వారిని లెక్కపెట్టగా ఇశ్రాయేలీయులవారు మూడు లక్షల మందియు, యూదావారు ముప్పది వేల మందియు అయిరి. సౌలు జనులను మూడు సమూహములుగా చేసిన తరువాత వారు తెల్లవారు సమయమున దండు మధ్యను జొచ్చి మధ్యాహ్నములోగా అమ్మోనీయులను హతము చేసిరి. [I సమూ 11:8,11]

2. సౌలు అమాలేకీయులను ఏ విధముగా హతమార్చెను ?

సౌలు అమాలేకీయుల పట్టణములలో నొకదానిలోనికి వచ్చి లోయలో పొంచియుండి హవీలానుండి ఐగుప్తు దేశపు మార్గముననున్న షూరు వరకు తరిమి హటము చేసెను. అమాలేకీయుల రాజైన అగగును ప్రాణముతో పట్టుకొని, జనులందరిని కత్తిచేత హతము చేసెను. [I సమూ 15:5,7,8]

3. సౌలు ఏ విధముగా యెహోవా ఆజ్ఞను నెరవేర్చలేకపోయెను ?

యెహోవా సౌలుతో - నీవు పోయి అమాలేకీయులను హతము చేయుము అని చెప్పెను.అయితే సౌలు అగగును, గొర్రెలలోను ఎడ్లలోను క్రొవ్విన గొర్రెపిల్లలు మొదలైన వాటిలోనుంచి మంచివాటిని నిర్మూలము చేయక కడగా ఉంచెను. పనికిరాని నీచపశువు లన్నిటిని నిర్మూలము చేసెను. ఈ విధముగా సౌలు యెహోవా ఆజ్ఞను నెరవేర్చక పోయెను. [I సమూ 15:3.9]

4. యెహోవా ఆజ్ఞను నేను నెరవేర్చితినని సౌలు అబద్ధము చెప్పినప్పుడు, సమూయేలు అతనితో ఏమి చెప్పెను ? దానికి సౌలు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

సౌలు సమూయేలుతో యెహోవా ఆజ్ఞను నెరవేర్చితిని అని చెప్పినప్పుడు, నాకు వినబడుచున్న గొర్రెల అరుపులును ఎడ్ల రంకెలును ఎక్కడివి అని సమూయేలు అడిగెను. అందుకు సౌలు అమాలేకీయుల యొద్దనుండి జనులు వీటిని తీసుకొనివచ్చిరి. దేవుడైన యెహోవాకు బలులనర్పించుటకు జనులు గొర్రెలలోను ఎడ్లలోను మంచివాటిని ఉండనిచ్చిరి. మిగిలిన వాటిని నిర్మూలము చేసితిననిచెప్పెను.

**VIII** **వివరించి జవాబులు వ్రాయుము :**

1. అమాలేకీయులను గురించి సమూయేలు ద్వారా సౌలుకు ఇచ్చిన ఆజ్ఞ ఏమి ?

    సమూయేలు సౌలుతో - సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచినదేమనగా, అమాలేకీయులు ఇశ్రాయేలీయులకు చేసినది నాకు జ్ఞాపకమే. ఇశ్రాయేలీయులు ఐగుప్తు లోనుండి రాగానే అమాలేకీయులు వారికి విరోధులై మార్గమందు వారిమీదికి వచ్చిరి. కాబట్టి నీవు పోయి కనికరింపక అమాలేకీయులను హతము చేయుచు పురుషులనేమి, బాలుర నేమి. గార్ధభములనేమి అన్నిటిని హతము చేసి వారికి కలిగినదంతయు బొత్తిగా పాడుచేసి అమాలేకీయులను నిర్మూలము చేయుమని ఆజ్ఞ ఇచ్చెను. [I సమూ 15:2,3]

2. సౌలు సమూయేలుతో, ఎందుకు యెహోవా మాట వినక దోపుడు మీద ఎగబడి యెహోవా దృష్టికి కీడు చేసితివని అడిగినప్పుడు, సౌలు ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

    అందుకు సమూయేలు - ఆ మాట అనవద్దు, నేను యెహోవా మాట విని, యెహోవా నన్ను పంపిన మార్గమున పోయి అమాలేకీయుల రాజైన అగగును తీసికొని వచ్చితిని కాని అమాలేకీయులను నిర్మూలము చేసితిని. అయితే గిల్గాలులో నీ దేవుడైన యెహోవాకు బలి అర్పించుటకై జనులు శపితములగు గొర్రెలలోను ఎడ్లలోను ముఖ్యమైన వాటిని తీసుకొని వచ్చిరని సమూయేలుతో చెప్పెను. [I సమూ 15:20,21]

3. యెహోవా ఆజ్ఞకు అవిధేయత చూపి, యెహోవాకు బలిఅర్పించుటకై జనులు శపితములగు గొర్రెలలోను ఎడ్లలోను ముఖ్యమైన వాటిని తీసుకొని వచ్చిరని సౌలు సమూయేలుతో చెప్పినప్పుడు, సమూయేలు సౌలును ఏ విధముగా గద్దించెను ?

    అందుకు సమూయేలు - యెహోవా సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా ? **బలులు అర్పించుటకంటే ఆజ్ఞను కొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటే మాట వినుటయు శ్రేష్టము.**

    తిరుగుబాటుచేయుట సోదె చెప్పుటయును పాపముతో సమానము. మూర్ఖతను అగపరచుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా ఉండకుండ యెహోవా నిన్ను విసర్జించెనని గద్దించెను.[I సమూ 15:22,23]

**IX** నీతిబోధ :- **మనము దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపిన యెడల ఆయన ఆశీర్వాదములను పోగొట్టు కొందుము.**

- - - - -

Std - 5 పాఠము -10

# సమూయేలు దావీదును రాజుగా అభిషేకించుట

[I సమూయేలు 16:1-14; 18]

I **కంఠత వాక్యము :**

**I సమూయేలు 16:7:-** ఆయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను. అతని రూపమును అతని ఎత్తును లక్ష్యపెట్టకుము. మనుష్యులు లక్ష్యపెట్టు పెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. నేను అతనిని త్రోసిపేసియున్నాను. మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు. గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును.

II **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | సమూయేలు | - ప్రవక్త | [I సమూ 3:20] |
| 2. | సమూయేలు | - బల్యర్పణము | [i సమూ 16:3] |
| 3. | సౌలు | - అవిధేయత | [I సమూ 15:9,22] |
| 4. | సౌలు | - దురాత్మ | [I సమూ 16:14] |
| 5. | దావీదు | - యెహోవా ఆత్మ | [I సమూ 16:13] |
| 6. | దావీదు | - యెష్షయి కుమారుడు | [I సమూ 16:18] |
| 7. | యెష్షయి | - బెత్లెహేమీయుడు | [I సమూ 16:1] |
| 8. | యెష్షయి కుమారులు | - ఎనిముది మంది | [I సమూ 16:10,11] |
| 9. | ఏలీయాబు | - దావీదు సహోదరుడు | [I సమూ 16:6] |
| 10. | అగగు | - అమాలేకీయుల రాజు | [I సమూ 15:8] |

III **ఖాళీలను పూర్తిచేయుము :**

1. యెహోవా సమూయేలుతో ____________ కుమారులలో ఒకనిని రాజుగా అభిషేకించుమని చెప్పెను. [యెష్షయి]
2. సమూయేలు బెత్లెహేమునకు వెళ్లి యెష్షయిని అతని కుమారులను ________________ కు పిలిచెను [బల్యర్పణ]
3. యెష్షయిని అతని కుమారులను __________ చేసి బలి అర్పించెను. [బలి]
4. మనుష్యులు పై ______________ లక్ష్యపెట్టుదురు గాని యెహోవా __________________ ను లక్ష్యపెట్టును. [రూపమును, హృదయము]

5. ___________ ఎర్రనివాడును చక్కని నేత్రములు గలవాడును, చూచుటకు సుందరమైన వాడునై యుండెను. [దావీదు]

6. ____________ ను సహోదరుల యెదుట అభిషేకించెను. [దావీదు]

**IV ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. సమూయేలు ఎవరికొరకు దు:ఖించెను ?

   సౌలు కొరకు [I సమూ 16:1]

2. యెహోవా ఎవరిని రాజుగా ఉండకుండ విసర్జించెను ?

   సౌలును [I సమూ 16:1]

3. సమూయేలు ఎవరిని చూచి యెహోవా ఆశీర్వదించువాడు ఇతడేనా అని అడిగెను ?

   ఏలీయాబు [I సమూ 16:6]

4. యెష్షయి కుమారులు ఎంతమంది ?

   ఎనిమిది మంది [I సమూ 16:10]

5. యెహోవా సౌలుకు బదులుగా ఎవరిని తన జనులపై రాజుగా అభిషేకించుమని సమూయేలుకు చెప్పెను ?

   దావీదును [I సమూ 16:12]

6. దావీదును రాజుగా అభిషేకించిన తరువాత సమూయేలు వెళ్లిన స్థలమేది ?

   రామా [I సమూ 16:13]

**V సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నీ కొమ్మును తైలముతో నింపుము" [I సమూ 16:1]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - సమూయేలుతో

2. "సమాధానముగా వచ్చుచున్నావా" [I సమూ 16:4]

   **ఎవరు** - బెత్లేహేము పెద్దలు **ఎవరితో** - సమూయేలుతో

3. "అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము" [I సమూ 16:7]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - సమూయేలుతో

4. "నీవి లేచి వానిని అభిషేకించుము" [I సమూ 16:12]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - సమూయేలుతో

**VI ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. సౌలును రాజుగా నిర్ణయించినందుకు పశ్చాత్తాపపడినది ఎవరు ? సౌలుకు బదులుగా రాజుగా అభిషేకించబడినది ఎవరు ?

   సౌలును రాజుగా నిర్ణయించినందుకు యెహోవా పశ్చాత్తాపపడెను. [I సమూ 15:11]

సౌలుకు బదులుగా దావీదును రాజుగా అభిషేకించెను. [I సమూ 16:13]

2. యెహోవా ఎవరిని ఎవరికొరకు అభిషేకించమని సౌలుతో చెప్పెను ?

దావీదును తన కొరకు అభిషేకించమని యెహోవా సమూయేలుతో చెప్పెను. [I సము 16:3]

3. సమూయేలు బెత్లెహేముకు వెళ్లి ఎవరిని బల్యార్పణమునకు పిలిచెను ?

సమూయేలు బెత్లెహేముకు వెళ్లి బెత్లెహేముయొక్క పెద్దలను, యెష్షయిని అతని కుమారులను బల్యార్పణకు పిలిచెను. [I సమూ 16:4,5]

4. సమూయేలు ఎవరిని శుద్ధులై నాతోకూడ బలికి రండని పిలిచెను ? ఎవరిని శుద్ధిచేసి బలి అర్పించుటకు పిలిచెను ?

సమూయేలు బెత్లేహేము పెద్దలను శుద్ధులై నాతోకూడ బలికి రండని పిలిచెను.

యెష్షయిని అతని కుమారులను శుద్ధి చేసి బలి అర్పించెను [I సమూ 16:5].

5. సమూయేలు యెదుట యెష్షయి కుమారులలో మొట్టమొదటిగా నిలిచిన వాడు ఎవరు ?

యెష్షయియొక్క పెద్దకుమారుడైన ఏలీయాబు మొట్టమొదటిగా సమూయేలు యెదుట నిలిచెను. [I సమూ 16:6]

6. యెహోవా ఆత్మ ఎవరిమీద బలముగా దిగెను ? ఎవరిని విడిచిపోయెను ?

యెహోవా ఆత్మ దావీదుమీదికి బలముగా దిగెను. యెహోవా ఆత్మ సౌలును విడిచిపోయెను. [I సమూ 16:13,14]

7. సమూయేలు యెదుట యెష్షయి కుమారులలో రెండవదిగా మూడవదిగా వచ్చిన వారు ఎవరు ?

అబీనాదాబు రెండవదిగాను షమ్మా మూడవదిగాను వచ్చెను. [I సమూ 16:8,9]

8. యెష్షయి కుమారులు ఎంతమంది ? యెష్షయి కడసారి కుమారుని పేరేమి ?

యెష్షయి కుమారులు ఎనిమిది మంది. యెష్షయి కడసారి కుమారుడు దావీదు [I సమూ 16:10,11]

**VII** <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**</u>

1. సౌలు కొరకు దు:ఖించుచున్న సమూయేలును చూచి యెహోవా ఏమి చెప్పెను ?

యెహోవా సౌలును చూచి - ఇశ్రాయేలీయులమీద రాజుగా ఉండకుండ నేను విసర్జించిన సౌలును గూర్చి నీవెంత కాలము దు:ఖించుదువు. నీ కొమ్మును తైలముతో నింపుము. బెత్లేహేమీయుడైన యెష్షయి యొద్దకు నిన్ను పంపుచున్నాను. అతని కుమారులలో ఒకనిని నేను రాజుగా నియమించెదను. [I సమూ 16:1]

2. సౌలు తన్ను చంపునని భయపడిన సమూయేలుకు యెహోవా ఇచ్చిన ఆలోచన ఏమి ?

నీవు ఒక పెయ్యను తీసుకొని పోయి యెహోవాకు బలి పశువును వధించుటకై వచ్చితినని చెప్పి, యెష్షయిని బల్యర్పణకు పిలువుము. అప్పుడు నీవు చేయవలసిన దానిని నీకు తెలియజేతును. ఎవని పేరు నేను నీకు చెప్పుదునో అతనిని నీవు అభిషేకించుమని యెహోవా ఆలోచన ఇచ్చెను. [I సమూ 16:2,3]

3. దావీదు రూపమును గురించి వ్రాయుము ? అతడు ఏ విధముగా అభిషేకించబడెను ?

దావీదు ఎర్రనివాడును, చక్కని నేత్రములు గలవాడును, చూచుటకు సుందరమైన వాడునైయుండెను.యెష్షయి దావీదును సమూయేలుకు ముందు తీసుకొనివచ్చినప్పుడు, యెహోవా దావీదును అభిషేకించుమని సెలవియ్యగా, సమూయేలు తైలపు కొమ్మును తీసుకొని సహోదరుల యెదుట దావీదును అభిషేకించెను. [I సమూ 16:12,13]

4. దావీదుయొక్క సామర్ధ్యములు ఏవి ?

దావీదు చమత్కారముగా వాయింపగలడు. బహుశూరుడు. యుద్ధశాలి. మాటనేర్పరి. రూపసియై యున్నాడు. యెహోవా అతనితో ఉన్నాడు. [I సమూ 16:18]

**VIII** **<u>వివరించి జవాబులు వ్రాయుము</u>** :

1. దావీదు రూపము వాని సామర్ధ్యములను గూర్చి వ్రాయుము.

**దావీదు రూపము :-** దావీదు ఎర్రనివాడును, చక్కని నేత్రములు గలవాడును, చూచుటకు సుందరమైన వాడునై యుండెను.

**దావీదుయొక్క సామర్ధ్యములు** :- దావీదు చమత్కారముగా వాయింపగలడు. బహు శూరుడు. యుద్ధశాలి. మాటనేర్పరి. రూపసియై యున్నాడు. యెహోవా అతనితో ఉన్నాడు. [I సమూ 16:18]

**IX** **<u>నీతిబోధ</u> :- దావీదు తన కుటుంబములో కడసారివాడై, గొర్రెలు కాయువాడైనను యెహోవా అతనిని రాజుగా ఏర్పరచుకొనెను. దేవుడు మన పైరూపమును చూడరు. ఆయన మన హృదయము యొక్క స్థితిని చూచి మనలను హెచ్చించుదురు.**

- - - - -

Std - 5 పాఠము - 11

## సుంకరి మరియు పరిసయ్యుడు

[లూకా 18:9-14]

**I** **<u>కంఠత వాక్యము</u> :**

**రోమా 3:20 :-** ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు. ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది.

**తీతు 3:5 :-** మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

**II** **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | సుంకరులు | - పన్నువసూలు చేయువారు | [లూకా 3:13] |
| 2. | సుంకరులు | - బహిష్కరింపబడినవారు | [లూకా 9:11] |
| 3. | సుంకరులు | - ద్రోహులు | [సిలబస్] |
| 4. | సుంకరులు | - పాపులు | [సిలబస్] |
| 5. | పరిసయ్యులు | - భక్తి, ఆసక్తిగలవారు | [సిలబస్] |
| 6. | పరిసయ్యులు | - వేషదారులు | [సిలబస్] |
| 7. | పరిసయ్యులు | - దీర్ఘప్రార్థనలు చేయువారు | [సిలబస్] |

**III** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. పరిసయ్యుడు వారమునకు రెండు మారులు ______________ చేయుదును అని ప్రార్థించెను. [ఉపవాసము]
2. __________నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నానని ప్రార్థించెను .[పరిసయ్యుడు]
3. __________ పాపినైన నన్ను కరుణించుమని ప్రార్థించెను. [సుంకరి]
4. పరిసయ్యులు న్యాయమును, ______________ , విశాసమును విడిచిపెట్టిరి. [కనికరము]

**IV** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. దేవాలయమునకు తనలోతాను ప్రార్థించుకొనినది ఎవరు ?

    పరిసయ్యుడు [లూకా 18:12]

2. దేవాలయమునకు వెళ్లి దూరముగా నిలుచుండి ఆకాశముపైపు కన్నులెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు, దేవా పాపినైన నన్ను కరుణించుమని ప్రార్థించినది ఎవరు ?

    సుంకరి [లూకా 18:13]

3. దేవాలయమునకు వెళ్లి ప్రార్థించి నీతిమంతునిగా తీర్చబడి తన యింటికి వెళ్లినది ఎవరు ?

    సుంకరి [లూకా 18:13]

**V** **ఒకటి లేక రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. "సుంకరి మరియు పరిసయ్యుడు" అను ఉపమానమును యేసు ఎవరిని గురించి చెప్పెను ?

    తామే నీతిమంతులమని నమ్ముకొని, యితరులను తృణీకరించు కొందరిని గురించి యేసు "సుంకరి మరియు పరిసయ్యుడు" అను ఉపమానమును చెప్పెను. [లూకా 18:9]

2. ఎంతమంది ప్రార్థించుటకు దేవాలయమునకు వెళ్లిరి ? వారెవరు ?

ఇద్దరు ప్రార్థించుటకు దేవాలమునకు వెళ్లిరి. ఒకడు పరిసయ్యుడు మరియొకడు సుంకరి. [లూకా 18:10]

3. సుంకరి దేవాలమునకు వెళ్లి ఏ విధముగా ప్రార్థించెను ?

సుంకరి దూరముగా నిలుచుండి ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు, దేవా పాపినైన నన్ను కరుణించుమని ప్రార్థించెను. [లూకా 18:13]

4. పరిసయ్యుడు ప్రార్థించిన ప్రార్ధన ఎటువంటిదైయుండెను ?

పరిసయ్యుడు తాను నీతిమంతుడని తలంచి యితరులను తృణీకరించి ప్రార్థించెను. [లూకా18:11,12]

5. సుంకరి ఏ విధముగా నీతిమంతునిగా తీర్చబడి తన యింటికి వెళ్లెను ?

సుంకరి తన్నుతాను తగ్గించుకొని దేవుని కనికరముపై నిరీక్షణ కలిగి, తాను ఒక పాపినని ఒప్పుకొని, నలిగిన హృదయముతో ప్రార్థించెను. అందున, అతడు నీతిమంతునిగా తీర్చబడి తన యింటికి వెళ్లెను.

6. "సుంకరి మరియు పరిసయ్యుడు" అను ఉపమానము మూలముగా యేసు బయల్పరచిన సత్యమేమి ?

తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గించబడును, తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చించబడును అను సత్యమును "సుంకరి మరియు పరిసయ్యుడు" అను ఉపమానము మూలముగా యేసు బయల్పరచెను. [లూకా 18:14]

7. సుంకరులు ఎందుకు ద్రోహులని ఎంచబడిరి ?

సుంకరులు పన్ను వసూలు చేయువారు. వారు నిర్ణయించిన పన్నుకంటే ఎక్కువగా డబ్బు వసూలుచేసి ఇతరులమీద అన్యాయముగా నేరముమోపి డబ్బును తీసుకొందురు. కాబట్టి వారిని ద్రోహులని ఎంచబడిరి. [మత్త 9:11; లూకా 3:12,13; లూకా 19:8]

8. పరిసయ్యులు దేనిని అధికముగా కోరుదురు ?

విందులలో అగ్రస్థానములను, సమాజమందిరములలో అగ్రపీఠములను, సంత వీదులలో వందనములను మనుష్యులచేత బోధకులని పిలువబడుటయు కోరుచుండిరి. [మత్త 23:6,7]

9. పరిసయ్యులు పేటియందు పదియవవంతు చెల్లించుటలో గమనముగా యుండిరి ? వారు పేటిని వదలి పెట్టిరి ?

పరిసయ్యులు పుదీనాలోను, సోపులోను, జీలకర్రలోను పదియవవంతు చెల్లించిటలో గమనముగా ఉండిరి, [మత్త 23:23]. న్యాయమును, కనుకరమును, విశ్వాసమును విడిచిపెట్టిరి, [మత్త 23:23]

10. ఇతరులు చూచునట్లు ధీర్ఘప్రార్థనలు చేయుట ఎవరికి అలవాటు ? వారి హృదయము ఎటువంటిదైయుండెను ?

ఇతరులు చూచునట్లు ధీర్ఘప్రార్థనలు చేయుట పరిసయ్యులకు అలవాటు. వారి హృదయము దోపుతోను అజితేంద్రియత్వముతోను నిండియున్నది. [మత్త 23:23,25]

11. పరిసయ్యుడు ఏ విధముగా ప్రార్థించెను ?

పరిసయ్యుడు నిలువబడి, దేవా నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారు లునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు, నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నానని ప్రార్థించెను. [లూకా 18:11,12]

**VI** **<u>వివరముగా జవాబులు : వ్రాయుము</u>**

1. సుంకరులు అనగా ఎవరు ?

సుంకరులు పన్ను వసూలు చేసెడివారు. వారు నిర్ణయించిన పన్ను కంటే ఎక్కువగా డబ్బు వసూలుచేసి ఇతరులమీద అన్యాయముగా నేరముమోపి డబ్బును తీసుకొందురు. కాబట్టి వారిని ద్రోహులని ఎంచబడిరి. [మత్త 9:11; లూకా 3:12,13; లూకా 19:8] వారు అందరిచేత కించపరచబడిరి. వారు పాపులుగాను, త్రోసివేయ బడినవారుగాను యెంచబడిరి. [మత్త 9:11]

2. పరిసయ్యులు అనగా ఎవరు ? [లేక] పరిసయ్యులు ఎందుకు వేషధారులని ఎంచబడిరి ?

పరిసయ్యులు యూదులలో ఆసక్తిగల ఒక గుంపువారు. వారు మోషేయొక్క ధర్మశాస్త్రముతోపాటు అనేక ఆచారములను చేర్చి వాటిని ఖచ్చితముగా వెంబడించిరి. వారు విందులలో అగ్రస్థానములను, సమాజమందిరములలో అగ్రపీఠములను, సంత వీదులలో వందనములను మనుష్యులచేత బోధకులని పిలువబడుటయు కోరుచుండిరి. [మత్త 23:6,7].

ధీర్ఘప్రార్ధనలు చేయుట వారికి వాడుక [మత్త 23:14].వారు పుదీనాలోను, సోపు లోను, జీలకర్రలోను పదియవవంతు చెల్లించిటలో గమనముగా ఉండిరి[మత్త 23:23]. న్యాయమును, కనుకరమును, విశ్వాసమును విడిచిపెట్టిరి, [మత్త 23:23] వారు గిన్నెయు పళ్లెమును వెలుపట శుద్ధిచేయుదురు. గాని అవి లోపల దోపుతోను అజితేంద్రియత్వ ముతోను నిండియున్నవి [మట్త 23:25]. దీనినిబట్టి ఇతరులు వారిని వేశధారులని చెప్పుటకు కారణముగా యుండెను.

**VII** **<u>నీతిబోధ</u> :- మనము మన తప్పిదములను గ్రహించి, దేవునియొక్క సన్నిధిలో మనలను తగ్గించుకొని, ఆయన కనికరమును నమ్ముకొనవలెను. అప్పుడు దేవుడు మనలను నీతిమంతులుగా తీర్చును.**

- - - - -

Std - 5 పాఠము - 12

## విత్తువాని గూర్చిన ఉపమానము

[మత్తయి 13:3-8; 19-23; ప్రకటన 21:1,2]

**I** **<u>కంఠత వాక్యము :</u>**

**యాకోబు 1:22 :-** మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి.

## II **జతపరచుట :**

1. విత్తనములు - వాక్యము [మత్త 13:19]
2. త్రోవ ప్రక్కన - గ్రహింపలేని హృదయము [మత్త 13:19]
3. రాతినేల - లోతైన తీర్మానములేని హృదయము [మత్త 13:20.21]
4. ముండ్ల పొదలు - ఐహిక విచారముచేతను ధనమోసముచేతను అణచిపేయబడిన హృదయము [మత్త 13:22]
5. మంచి నేల - దేవుని వాక్యము విని గ్రహించి, ఫలించు హృదయము [మత్త 1 9:23]

## III **ఖాళీలను పూర్తిచేయుము :**

1. త్రోవ ప్రక్కన పడిన విత్తనములను ____________ వచ్చి వాటిని మ్రింగివేసెను. [పక్షులు]
2. మన్నులేని రాతినేలను పడిన విత్తనములు ____________ ఉదయించినప్పుడు అవి మాడి వేరు లేనందున ఎండి పోయెను. [సూర్యుడు]
3. ముండ్లపొదలలో పడిన విత్తనములు ____________________ ఎదిగి వాటిని అణచివేసెను. [ముండ్లపొదలు]
4. _____________ గలవాడు వినునుగాక అని యేసు చెప్పెను. [చెవులు]

## IV **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. ఒకడు రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, ఎవరు వచ్చి వాని హృదయములో విత్త బడిన దానిని ఎత్తుకొనిపోయెను ?

   దుష్టులు [మత్త 13:19]
2. వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే ఎవడు అభ్యంతరపడును ?

   రాతినేలలో విత్తబడినవాడు [మత్త 13:20]
3. వాక్యము వినువాడైయుండియు ఎవడు నిష్ఫలుడగును ?

   ముండ్లపొదలలో విత్తబడినవాడు [మత్త 13:22]
4. వాక్యము విని గ్రహించువాడు సఫలుడై నూరంతలుగాను, అరువదంతలుగాను ముప్పదంతలుగాను ఎవడు ఫలించును ?

   మంచినేలలో విత్తబడినవాడు [మత్త 13:23]
5. మంచిహృదయమును ఎన్ని భాగములుగా విభజింపవచ్చును ?

మూడు భాగములుగా [మత్త 13:23]

V **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. విత్తువాడు విత్తుచుండగా విత్తనములు ఎచ్చట పడెను ?

   1. త్రోవ ప్రక్కన 2. రాతినేలమీద 3. ముండ్లపొదలలో

2. విత్తనములు విత్తబడిన నాలుగు విధములైన స్థలములు దేనిని చూపుచున్నవి ?

   నాలుగు విధములైన స్థలములు నాలుగు విధములైన హృదయములను చూపుచున్నది [సిలబస్]

3. త్రోవ ప్రక్కన పడిన విత్తనమునకు ఏమి సంబవించెను ? అది ఎటవంటి హృదయమును చూపుచున్నది?

   త్రోవ ప్రక్కన పడిన విత్తనములను పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసెను. అది గ్రహింపులేని హృదయమును చూపుచున్నది. [మత్త 13:18,19]

4. దుష్టుడు ఎవరి హృదయములో విత్తబడిన వాక్యమును ఎత్తికొనిపోవును ?

   రాజ్యమును గూర్చిన వాక్యమును వినియు గ్రహింపకుండువాని హృదయములో విత్తబడిన వాక్యమును ఎత్తికొనిపోవును. [మత్త 13:19]

5. మంచి నేలను ఎన్ని భాగములుగా విబజింపవచ్చును ?

   మూడు భాగములుగా విబజింపవచ్చును. [మత్త 13:23]

6. ఎచ్చట పడిన విత్తనములు వెంటనే మొలచి ఎండిపోవును ?

   చాల మన్నులేని రాతినేలను పడిన విత్తనములు, మన్ను లోతుగా ఉండనందున అవి వెంటనే మొలిచెను గాని సూర్యుడు ఉదయించినప్పుడు అవి మాడి వేరు లేనందున ఎండిపోయెను.[మత్త13:5,6]

7. చాల మట్టిలేని రాతిమీద పడిన విత్తనములు ఎటువంటి హృదయమును చూపుచున్నది ?

   చాల మట్టిలేని రాతిమీద పడిన విత్తనములు లోతైన తీర్మానములేని హృదయమును చూపుచున్నది.

8. వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు ఎవడు ?అతడు ఎప్పుడు అభ్యంతరపడును?

   రాతినేల మీద విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించును. వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతరపడును. [మత్త13:20,21]

9. వాక్యము వినినవారిలో ఎవరు కొంతకాలము నిలుచుదురు ?

   రాతినేలమీద విత్తబడినవాడు అతనిలో వేరు లేనందున కొంతకాలము మాత్రము నిలుచును. [మత్త13:21]

10. ముండ్లపొదలలో పడిన విత్తనములకు ఏమి సంబవించెను ? అది ఎటువంటి హృదయమును చూపుచున్నది ?

ముండ్లపొదలలో పడిన విత్తనములను ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచివేసెను [మత్త 13:7]. ఐహికవిచారముచేతను, ధనమోసము చేతను అణచివేయబడిన హృదయ మును చూపుచున్నది. [సిలబస్]

11. వాక్యమును వినిన తరువాత ఎవరు అభ్యంతరపడుదురు ? ఎవరు నిష్ఫలుడవుదురు ?

రాతినేలమీద విత్తబడినవాడు అంటే లోతైన తీర్మానము లేని హృదయము గలవాడు. వాక్యము వినిన తరువాత అతడు అభ్యంతరపడును.

ముండ్లపొదలలో విత్తబడినవాడు అంటే ఐహికవిచారము చేతను, ధనమోసము చేతను అణచివేయబడిన హృదయముగలవాడు. వాక్యము వినిన తరువాత కూడ నిష్ఫలు డగును.[మత్త 13:20-22]

12. మంచినేలను పడిన విత్తనమునకు ఏమి సంబవించెను ?అది ఎటువంటి హృదయమును చూపుచున్నది?మంచినేలలో పడిన విత్తనములలో కొన్ని నూరంతలుగాను, కొన్ని అరువదంత లుగాను, కొన్ని ముప్పదంతలుగాను ఫలించెను

మంచినేల వాక్యము విని గ్రహించి, ఫలించు హృదయమును చూపు చున్నది. .[మత్త13:8,25].

13. మంచి నేలను చూపు మంచి హృదయమును ఎన్ని విధములుగా విభజింపవచ్చును ? అవి ఏవి ?

మంచి నేలను చూపు మంచి హృదయమును మూడు విధములుగా విభజింప వచ్చును. 1. నూరంతలు ఫలించు హృదయము 2.అరువదంతలుగా ఫలించు హృదయము 3.ముప్పదంతలుగా ఫలించు హృదయము. [మత్త 13:23]

14. మంచి నేలను చూపు మూడు విధములైన హృదయములు నిత్యములో వేటిని చూపుచున్నది ?
మంచి నేలను చూపు మూడు విధములైన హృదయములు నిత్యములోనున్న మూడు స్థలములైన **నూతన యెరుషలేము, క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిని** సూచించుచున్నది. [ప్రక 21:1,2]

15. ఆత్మీయ అర్ధములు వ్రాయుము.

1. విత్తనము 2. పక్షులు 3. ఎండ [సూర్యుడు] 4. ముండ్లపొదలు
5. నేల

1. విత్తనము - దేవుని రాజ్యముయొక్క వాక్యము [మత్త 13:19]
2. పక్షులు - దుష్టుడు [మత్త 13:19]
3. ఎండ [సూర్యుడు] - శ్రమలు, హింసలు [మత్త 13:21]

4. ముండ్లపొదలు - ఐహికవిచారము, ధనమోసము [మత్త 13:22]

5. నేల - హృదయము [సిలబస్]

16. విత్తనములు పడిన నాలుగు స్థలములను, అవి సూచించు నాలుగు విధములైన హృదయములను వ్రాయుము .

| **స్థలము** | **హృదయము** |
| --- | --- |
| 1. త్రోవ ప్రక్కన | - గ్రహింపులేని హృదయము [మత్త 13:18,19] |
| 2. రాతి నేల | - లోతైన తీర్మానములేని హృదయము [మత్త 13:20,21] |
| 3. ముండ్లపొదలు | - ఐహిక విచారముచేతను, ధనమోసము చేతను ఆణచిపేయబడిన హృదయము [మత్త 13:22] |
| 4. మంచిసేల | - దేవుని వాక్యము విని గ్రహించి ఫలించు హృదయము [మత్త 13:23] |

VI <u>**నీతిబోధ :-**</u> **మనము దేవుని వాక్యము వినుట మాత్రమేగాక, దాని ప్రకారము జీవించి ఫలించవలెను.**

**- - - - -**

Std - 5 పాఠము - 13

# గోధుమలు, గురుగులను గూర్చిన ఉపమానము

[మత్త 13:24-30; 36-43; I పేతురు 1:22,23]

I <u>**కంఠత వాక్యము**</u>

**ప్రకటన 22:11** :- అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము. అపవిత్రుడైనవాడు ఇంకను అపవిత్రుడుగానే యుండనిమ్ము. నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము.

**ప్రకటన 22:12 :-** ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియల చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది.

II <u>**జతపరచుట**</u> **:**

| | | | |
| --- | --- | --- | --- |
| 1. | మనుష్య కుమారుడు | - ప్రభువైన యేసు క్రీస్తు | [మత్త 13:37] |
| 2. | పొలము | - లోకము | [మత్త 13:38] |
| 3. | మంచి విత్తనములు | - రాజ్యసంబంధులు | [మత్త 13:38] |
| 4. | గురుగులు | - దుష్టుని సంబంధులు | [మత్త 13:38] |
| 5. | గురుగులు విత్తువాడు | - అపవాది | [మత్త 13:39] |
| 6. | శత్రువు | - అపవాది | [మత్త 13:39] |

| | | | |
|---|---|---|---|
| 7. | కోతకాలము | - యుగసమాప్తి | [మత్త 13:39] |
| 8. | కోతకోయువారు | - దేవదూతలు | [మత్త 13:39] |
| 9. | అక్షయ బీజము | - దేవుని వాక్యము | [I పేతు 1:23] |

III **ఖాళీలను పూర్తిచేయుము :**

1. ____________________ తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. [పరలోక రాజ్యము]
2. మనుష్యులు _____________ చుండగా అతని శత్రువులు వచ్చి గోదుముల మధ్య గురుగులను విత్తిపోయెను. [నిద్రించు]
3. _________________________ దేవుని వాక్యమూలముగా అక్షయ బీజమునుండి కలుగజేయబడి యున్నారు. [రాజ్యసంబందులు}
4. దూతలు ఆయన రాజ్యలోనుండి సకలమైన వాటిని దుర్నీతిపరులను సమకూర్చి________________ పడవేయుదురు. [అగ్ని గుండములో]
5. _________________ తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. [నీతిమంతులు]

IV **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. మనుష్యులు నిద్రించుచుండగా గోదుమల మధ్య గురుగులు విత్తినది ఎవరు ?

   అపవాది [మత్త 13:25]

2. మంచి విత్తనములను విత్తువాడు ఎవరు ?

   మనుష్యకుమారుడు [మత్త 13:37]

3. ఎవరు సూర్యునివలె తేజరిల్లుదురు ?

   నీతిమంతులు [మత్త 13:48]

V **సందర్బములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "అయ్యా నీవు నీ పొలములో మంచి విత్తనములు విత్తితివి గదా" [మత్త 13:27]

   **ఎవరు** - ఇంటి యజమానుని దాసుడు **ఎవరితో** - ఇంటి యజమానునితో

2. "ఇది శత్రువు చేసిన పని" [మత్త 13:28]

   **ఎవరు** - ఇంటి యజమానుడు **ఎవరితో** - పనివారితో

3. "మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీ కిష్టమా" [మత్త 13:28]

   **ఎవరు** - పనివారు **ఎవరితో** - ఇంటి యజమానునితో

4. "కోతకాలము వరకు రెంటిని కలసి యెదుగనియ్యుడి" [మత్త 13:30]

   **ఎవరు** - ఇంటి యజమానుడు **ఎవరితో** - పనివారితో

**VI** **ఒకటి లేక రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. మంచి విత్తనములు ఎవరిని చూపుచున్నది **?** దానిని విత్తివాడు ఎవరు **?**

   మంచి విత్తనములు రాజ్యలను చూపుచున్నది. మంచి విత్తనములను విత్తువాడు మనుష్యకుమారుడు లేక ప్రభువైన యేసు క్రీస్తు [మత్త 13:37,38]

2. రాజ్య సంబందులు దేనిమూలముగా కలుగజేయబడుచున్నారు ?

   రాజ్య సంబందులు దేవుని వాక్యమూలముగా అక్ష్యబీజమునుండి కలుగజేయబడు చున్నారు.[I పేతు1:23]

3. గురుగులు వేటిని చూపుచున్నది ? వాటిని విత్తినవాడు ఎవరు ?

   గురుగులు దుష్టుని సంబందులను చూపుచున్నది. దానిని విత్తువాడు శత్రువైన అపవాది.[మత్త13:38,39]

4. కోతకాలము దేనిని చూపుచున్నది ? కోతకోయువారు ఎవరు ?

   కోతకాలము యుగ సమాప్తిని చూపుచున్నది. కోతకోయువారు దేవదూతలు. [మత్త 13:39]

5. యుగ సమాప్తియందు మనుష్యకుమారుడు ఎవరిని ఈ లోకమునకు పంపును ? వారు ఏమి చేయుదురు ?

   మనుష్యకుమారుడుతన దూతలను పంపును. వారు ఆయన రాజ్యములోనుండి ఆటంకములగు సకలమైనవాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్ని గుండములో పడవే యుదురు. అక్కడ ఏడ్పును పండ్లుకొరుకుటయు యుండును. [మత్త 13:41,42]

6. దేవదూతలు ఎవరిని అగ్నిగుండములో పడవేయుదురు ?

   దేవుని రాజ్యములోనుండి ఆటంకములగు సకలమైనవాటిని, దుర్నీతిపరులను సంమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు, [మత్త 13:41]

7. సూర్యునివలె ఎవరు తేజరిల్లుదురు ?

   నీతిమంతులు తండ్రి రాజ్యములో సూర్యునివలె తేలరిల్లుదురు. [మత్త 13:43]

8. గురుగులను కోతకాలము వరకు యెదుగనియ్యుడని ఎందుకు యజమానుడు తన పనివారితో చెప్పెను?

   గురుగులు పెరుగుచుండగా, వాటితోకూడ ఒక వేళ గోదుమలను పెల్లగింతురు, గనుక రెంటిని కలసి యెదుగనియ్యుడి అని తన పనివారితో యజమానుడు చెప్పెను.

   [మత్త 13:27]

**VII** **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. గోదుమలతోకూడ గురుగులు మొలుచట చూచిన ఇంటి యజమానునికి, పనివారి మధ్య జరిగిన సంభాషణ ఏమి ?

పనివారు ఇంటి యజమానునితో గోదుమలతోకూడ గురుగులు అగపడెను. అయ్యా నీ పొలములో మంచి విత్తనములు విత్తితివిగదా, అందులో గురుగులు ఎచ్చటనుండి వచ్చితి వని అడిగిరి. ఇది శత్రువు చేసిన పని అని వారితో చెప్పగా, ఆ దాసులు మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా అని యజమానుతో చెప్పిరి.

యజమానుడు వద్దు, గురుగులు పెరుకుచుండగా వాటితో కూడ ఒఅక వేళ గోదుమలను పెల్లగింతురు. కోతకాలమువరకు రెంటిని కలిసి యెదుగనియ్యుడి. కోత కాలమందు గురుగులను ముందుగా కూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోదుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుమనెను. [మత్త 13:27-30]

2. గోదుమలతోకూడ గురుగులు పొలములో మొలచిన చూచిన ఇంటి యజమానుడు చెప్పిన వాటి ఆత్మీయ అర్థమేమి ?

ఇంటి యజమానుడు చెప్పిన విధముగా యుగసమాప్తివరకు రాజ్యసంబందులు, ధుష్టుని సంబందులు ఒకటిగా యెదుగుదురు. అంతములో గోదుములైన రాజ్యసంబందులు తండ్రి రాజ్యములో సూర్యునువలె తేలరిల్లుదురు. గురుగులైన దుష్టుని సంబంధులు ఏడ్పును పండ్లుకొరుకు అగ్నిగుండములో పడద్రోయబడుదురు. [మత్త 13:40-43]

3. క్రింద ఇవ్వబడిన వాటికి ఆత్మీయ అర్థములు వ్రాయుము.

**1. మనుష్యకుమారుడు 2. పొలము 3. మంచి విత్తనము 4. గురుగులు 5. గురుగులను విత్తువాడు 6. శత్రువు 7. కోతకాలము 8. కోతకోయువారు 9. అక్షయ బీజము** :-

| | | | |
|---|---|---|---|
| 1. | మనుష్యకుమారుడు | - ప్రభువైన యేసుక్రీస్తు | [మత్త 13:37] |
| 2. | పొలము | - లోకము | [మత్త 13:38] |
| 3. | మంచి విత్తనము | - రాజ్య సంబంధులు | [మత్త 13:38] |
| 4. | గురుగులు | - దుష్టుని సంబంధులు | [మత్త 13:38] |
| 5. | గురుగులు విత్తువాడు | - అపవాది | [మత్త 13:39] |
| 6. | శత్రువు | - అపవాది | [మత్త 13:39] |
| 7. | కోతకాలము | - యుగసమాప్తి | [మత్త 13:39] |
| 8. | కోతకోయువారు | - దేవదూతలు | [మత్త 13:39] |
| 9. | అక్షయ బీజము | - దేవుని వాక్యము | [I పేతు 1:23] |

**VIII** <u>నీతిబోధ</u> **:- దేవుడు మనకు అనుగ్రహించిన ఆశీర్వాదములను అపవాది నశింపజేయకుండునట్లు మనము జాగ్రత్తగా ఉండవలెను.**

- - - - -

# పొలములో దాచబడిన ధనము

[మత్తయి 13:44]

**I కంఠత వాక్యము :**

**ఫిలిప్పీయులకు 3:7 :-** అయినను ఏవేవి నాకు లాభకరములై యుండునో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని.

**ఫిలిప్పీయులకు 3:8 :-** నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను.

**II జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | దాచబడిన ధనము | - పరలోక రాజ్యము | [మత్త 13:44] |
| 2. | దాచబడిన ధనము | - యేసు | [మత్త 13:44] |
| 3. | ధనము | - అమూల్యమైనది | [మత్త 13:44] |
| 4. | అమూల్యమైనవాడు | - యేసు | [సిలబస్] |

**III ఖాళీలను పూర్తిచేయుము :**

1. ________________ పొలములో దాచబడిన ధనము పోలియున్నది. [పరలోకరాజ్యము]
2. ఈ లోకపు ___________________ మనము ద్వేశించినయెడల మనము యేసును, పరలోకరాజ్యమును స్వతంత్రించుకొనగలము. [వస్తువులను]

**IV ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. దాచబడిన ధనము దేనిని సూచించుచున్నది ?

   దాచబడిన ధనము పరలోకరాజ్యమును, యేసును సూచించుచున్నది. [సిలబస్]

2. దాచబడిన ధనము అమూల్యమైనది, మరుగైయున్నది. ఇది దేనిని సూచించుచున్నది ?

   యేసు అమూల్యమైనవాడుగాను, లోకమునకు మరుగు చేయబడినవాడుగాను ఉన్నాడని సూచించుచున్నది. [సిలబస్]

3. పొలములో దాచబడిన ధనమును కనుగొనిన మనుష్యుడు ఏమి చేసెను ?

పొలములో దాచబడిన ధనమును కనుగొనిన మనుష్యుడు, దానిని దాచిపెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్లి, తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనును. [మత్త 13:44]

4. మనము ఈ లోకపు వస్తువులను ద్వేషించినయెడల వేటిని స్వతంత్రించుకొందుము ?

ఈ లోకపు వస్తువులను మనము ద్వేశించినయెడల మనము యేసును, పరలోకరాజ్యమును స్వతంత్రించుకొనగలము. [నీతిబోధ]

**V** **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. యేసును మనము సొంతము చేసుకొనవలెనని మనము ఏమి చేయవలెను ?

పొలములో దాచబడిన ధనమును చూచిన మనుష్యుడు, దానివలన తనకు కలుగు ఘనతయు, హెచ్చింపును గ్రహించినప్పుడు, ఇతరులు ఆ కార్యమును యెరుగకుండునట్లు దాచినవాడుగా, వెళ్లి, తనకు కలిగిన సమస్తమును అమ్మి, ఆ పొలమును కొనును. అదే విధముగా మనము దాచబడిన ధనమైన ప్రభువైన యేసు మూలముగా మనము పొందబోవు సకల విధములైన నిత్యమైన ఆత్మీయ ఆశీర్వాదములను గూర్చి తెలుసుకొని నప్పుడు, ఏ విధముగానైనను మనకున్న సమస్తమును ఇచ్చియైనను ఆయనను సొంతము చేసికొనుటకు సిద్ధముగా యుండవలెను.

**VI** **నీతిబోధ :- ఈ లోకపు వస్తువులను మనము ద్వేశించినయెడల మనము యేసును, పరలోకరాజ్యమును స్వతంత్రించుకొనగలము.**

- - - - -

Std - 5 పాఠము - 15

## ద్రాక్షతోటలో పనివారు

[మత్త 20:1-16]

**I** **కంఠత వాక్యము :**

**ఎఫేసీయులకు 6:6 :-** మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు, కంటికి కనబడుటకేకాక, క్రీస్తు దాసులమని యెరిగి దేవుని చిత్తము మనఃపూర్వకముగా జరిగించుచు.

**ఎఫేసీయులకు 6:7 :-** మనుష్యులకు చేసినట్టుకాక ప్రభువునకు చేసినట్టే యిష్టపూర్వకముగా చేయుడి.

**ఎఫేసీయులకు 6:8 :-** దాసుడైనను స్వతంత్రుడైనను మీలో ప్రతివాడును ఏ సత్కార్యము చేయునో దాని ఫలము ప్రభువువలన పొందుదురని మీరెరుగుదురు.

**II** **జటపరచుట :**

1. ద్రాక్షతోట - సంఘము [నీతిబోధ]
2. పరలోకరాజ్యము - ఒక యింటి యజమానుని పోలియున్నది [మత్త 20:1]

**III** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. ________________ ఒక యింటి యజమానుని పోలియున్నది. [పరలోకరాజ్యము]
2. సాయంకాలమైనప్పుడు ఆ ద్రాక్షతోట యజమానుడు తన గృహనిర్వాహకుని చూచి, పనివారిని పిలిచి,______________________ మొదలుకొని ______________________ వారి వరకు వారికి కూలి ఇమ్మని చెప్పెను. [చివర వచ్చినవారు, మొదట వచ్చిన]
3. ___________________ తమకు ఎక్కువ దొరకుననుకొనిరి. [మొదట వచ్చినవారు]

**IV** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. ఇంటి యజమానుడు తన ద్రాక్షతోటలో పనివారిని కూలికి పట్టుకొనుటకు ఎప్పుడు బయలుదేరెను ?

   ప్రొద్దున [మత్త 20:1]

2. ఇంటి యజమానుడు ద్రాక్షతోటలో పనిచేయుటకు మొదట వచ్చినవారికి దినమునకు ఎంత ఇచ్చెదనని ఒడబడి చేసెను ?

   ఒక్క దేనారము [మత్త 20:2]

3. ద్రాక్షతోట యజమానుడు దినమంతయు ఊరక నిలుచున్నవారిని ఎన్ని గంటలకు పనిలోనికి పంపెను ?

   ఐదు గంటలకు [మత్త 20:6]

3. పగలంతయు కష్టపడి, ఎండబాధ సహించితిమి అని ద్రాక్షతోట యజమానిపై సణిగినది ఎవరు ?

   మొదట పనికి వచ్చినవారు [మత్త 20:12]

**V** **సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలిచియున్నారు" [మత్త 20:6]

   **ఎవరు** - ద్రాక్షతోట యజమానుడు **ఎవరితో** - ఐదు గంటలకు ఊరక నిలిచియున్నవారితో

2. "పనివారిని పిలిచి, చివరివచ్చినవారు మొదలుకొని మొదట వచ్చిన వారివరకు వారికి కూలి ఇమ్మని చెప్పెను" [మత్త 20:8]

   **ఎవరు** - ద్రాక్షాతోట యజమానుడు **ఎవరితో** - గ్రుహనిర్వాహునితో

3. "పగలంతయు కష్టపడి యెండబాధ సహించిన మాతో వారిని సమానము చేసితివే"

   **ఎవరు** - మొదట పనికి వచ్చినవారు **ఎవరితో** - ద్రాక్షాతోట యజమానుతో

4. [a] "స్నేహితుడా, నేను నీకు అన్యాయము చేయలేదే"
   [b] "నీవు నాయొద్ద ఒక దేనారముకు ఒడబడలేదా"
   [c] "నీ సొమ్ము నీవు తీసుకొని పొమ్ము"
   [d] "నేను మంచివాడనైనందున నీకు కడుపుమంటగా ఉన్నదా" [మత్త 20:13]

   **ఎవరు** - ద్రాక్షతోట యజమానుడు **ఎవరితో** - మొదట పనికి వచ్చిన పనివాడు

**VI ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. ద్రాక్షతోట యజమానుడు దాదాపు తొమ్మిది గంటలకు ఏమి చేసెను ?

ద్రాక్షతోట యజమానుడు దాదాపు తొమ్మిది గంటలకు వెళ్లి సంత వీధిలో ఊరక నిలిచియున్న మరికొందరిని చూచి, మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్ళుడి. యేమిన్యాయమో అది మీకిత్తునని వారితో చెప్పెను. [మత్త 20:4]

2. ద్రాక్షతోట యజమానునకు ఐదు గంటలకు సంత వీధిలోని కూలివారికి మధ్య జరిగిన సంబాషణ ఏమి ?

ద్రాక్షతోట యజమానుడు దాదాపు ఐదు గంటలకు వెళ్లి, మరికొందరు నిలిచియుండగా చూచి, ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలిచియున్నారు అని అడుగగా, వారు ఎవడును మమ్మును కూలికి పెట్టుకొనలేదనిరి. అందుకతడు మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్లుడనెను. [మత్త 20:6,7]

3. ద్రాక్షతోటకు యజమానుడు ఎప్పుడెప్పుడు తన తోటలోనికి పనివారిని పంపెను ?

ద్రాక్షతోటకు యజమానుడు ప్రొద్దున, తొమ్మిది గంటలకు, పండ్రెండు గంటలకు, మూడు గంటలకు, ఐదు గంటలకు తన తోటలోనికి పనివారిని పంపెను. [మత్త 20:1-7]

4. సాయంకాలమైనప్పుడు ద్రాక్షతోట యజమానుడు తన గృహనిర్వాహకునితో ఏమి చెప్పెను ?

సాయంకాలమైనప్పుడు ద్రాక్షతోట యజమానుడు తన గృహనిర్వాహకుని చూచి - పనివారిని పిలిచి, చివర వచ్చినవారు మొదలుకొని మొదట వచ్చినవారు వరకు వారికి కూలి ఇమ్మని చెప్పెను.[మత్త:20:8]

5. ద్రాక్షతోట పనికి కూలికి పిలువబడిన వారిలో మొదటగా కూలి తీసుకొనిన వారు ఎవరు ? వారు ఎంత కూలి తీసుకొనిరి ?

ఐదు గంటలకు కూలికి కుదిరినవారు వచ్చి ఒక్కొక్క దేనారము చొప్పున కూలి తీసుకొనిరి. [మత్త 20:9]

6. ఐదు గంటలకు కూలికి కుదిరినవారు ఒక్కొక్కరు ఒక దేనారము చొప్పున కూలి తీసుకొనినది చూచినప్పుడు, మొదట కుదిరినవారి ఏమి తలంచిరి ? వారు ఎంత కూలి తీసుకొనిరి ?

మొదటి వారు వచ్చి తమకు ఎక్కువ దొరుకుననుకొనిరి. గాని వారికి ఒక్కొక్క దేనారము చొప్పుననే దొరకెను. [మత్త 20:10]

7. ద్రాక్షతోటలో మొదట పనికి కుదిరినవారు ఏ విధముగా సణుగుకొనిరి ?

ద్రాక్షతోటలో మొదట పనికి కుదిరినవారు తమ యజమానుని చూచి - చివర వచ్చిన వీరు ఒక్క గంటమాత్రమే పని చేసినను, పగలంతయు కష్టపడి యెండ బాధ సహిం చిన మాతో వారిని సమానము చేసితివే అని యజమానుని మీద సణుగుకొనిరి. [మత్త 20:12]

8. "ద్రాక్షతోటలో పనివారు" అను ఉపమానము ద్వార యేసు బయల్పరచిన సత్యమేమి ?

"ద్రాక్షతోటలో పనివారు" అను ఉపమానము ద్వార యేసు బయల్పరచిన సత్యమేమనగా, **"కడపటివారు మొదటివారగుదురు. మొదటివారు కడపటివారగుదురు"** పిలువబడినవారు అనేకులు, ఏర్పరచబడినవారు కొద్దిమంది" అను సత్యమును బయల్పరచెను. [మత్త 20:16]

**VII క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. ద్రాక్షతోటలో మొదట పనికి కుదిరినవారు సణుగుకొనినప్పుడు యజమానుడు వారికి ఇచ్చిన జవాబు ఏమి ?

ద్రాక్షతోట యజమానుడు వారిలో ఒకనిని చూచి - స్నేహితుడా, నేను నీకు అన్యాయము చేయలేదే; నీవు నాయొద్ద ఒక దేనారముకు ఒడబడలేదా, నీ సొమ్ము నీవు తీసుకొని పొమ్ము, నీ కిచ్చినట్టే కడపట వచ్చిన వీరికిచ్చుటకు నా కిష్టమైనది. నా కిష్టము వచ్చినట్టు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా, నేను మంచివాడనైనందున నీకు కడుపు మంటగా ఉన్నదా అని చెప్పెను. [మత్త 20:13-15]

**VIII నీతిబోధ : ద్రాక్షతోట సంఘమును చూపుచున్నది. మనము నిష్కాపట్యముతోను పూర్ణహృదయ ముతోను ప్రభువు కొరకు సేవ చేయునప్పుడు ఆయన మనకు ప్రతిఫలము అనుగ్రహించును.**

- - - - -

Std - 5 పాఠము - 16

# జక్కయ్య

[లూకా 19:1-10]

**I కంఠత వాక్యము :**

**మత్తయి 7:7,8 :-** అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరుకును. తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందిను. వెదకువానికి దొరకును. తట్టువానికి తీయబడును.

**II జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - మనుష్యకుమారుడు | [లూకా 19:10] |
| 2. | యేసు | - నశించినదానిని వెదకువాడు | [లూకా 19:10] |
| 3. | జక్కయ్య | - ధనవంతుడు | [లూకా 19:2] |
| 4. | జక్కయ్య | - సుంకపు గుత్తదారుడు | [లూకా 19:2] |
| 5. | జక్కయ్య | - పాపియైన మనుష్యుడు | [లూకా 19:7] |
| 6. | జక్కయ్య | - అబ్రాహాము కుమారుడు | [లూకా 19:9] |

**III** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. __________ పొట్టివాడైనందున యేసును చూడలేకపోయెను. [జక్కయ్య]
2. యేసును చూచుటకు జక్కయ్య __________ చెట్టు ఎక్కెను [మేడి]
3. __________ త్వరగా దిగి సంతోషముతో యేసును తన యింటికి తీసుకొనిపోయెను.

[జక్కయ్య]

4. జక్కయ్య తన ఆస్తిలో సగము _____________ ఇచ్చుచున్నాను. [బీదలకు]
5. _____________________ వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను. [నశించినదానిని]

**IV** **ఒక్కమాటతో జవాబు వ్రాయుము :**

1. జక్కయ్య ఏ పట్టణమందు నివసించుచుండెను ?

   యెరికో పట్టణమందు [లూకా 19:1]

2. యేసు యెవరోయని చూడగోరినవాడు ఎవడు ?

   జక్కయ్య [లూకా 19:3]

4. నశించినదానిని వెదకు రక్షించుటకు వచ్చినవాడు ఎవరు ?

   యేసు [లూకా 19:10]

**V** **సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. [a] "జక్కయ్య త్వరగా దిగుము"

   [b] "నేడు నేను నీయింట నుండవలసి యున్నది" [లూకా 19:5]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - జగ్గయ్యతో

2. [a] "ప్రభువా నా ఆస్తిలో సగము బీదలకు ఇచ్చుచున్నాను"

   [b] "నే సెవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసుకొనిన యెడల నాలుగంతలు అతనికి మరల చెల్లింతును" [లూకా 19:8],

   **ఎవరు** - జక్కయ్య **ఎవరితో** - యేసుతో

3. "నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది" [లూకా 19:9]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - జక్కయ్యతో

**VI** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. జక్కయ్య ఎవరు ? అతడు ఎవరిని చూచుటకు కోరెను ?

   జక్కయ్య సుంకపుగుత్తదారుడును ధనవంతుడైయుండెను. అతడు యేసును చూడగోరెను. [లూకా10:2,3]

2. జక్కయ్య యేసును ఎందుకు చూడలేకపోయెను ? యేసును చూచుటకు అతడు ఏమి చేసెను ?

జక్కయ్య పొట్టివాడైనందున జనులు గుంపులుకూడి యుండుటవలన చూడలేకపోయెను. జక్కయ్య ముందుగా పరుగెత్తి యేసును చూచుటకు మేడి చెట్టెక్కెను. [లూకా 19:3,4]

3. యేసు జక్కయ్య ఎక్కిన మేడి చెట్టు యొద్దకు వచ్చి ఏమి చేసెను ?

యేసు మేడి చెట్టుయొద్దకువచ్చి, కన్నులెత్తి పైకి చూచి - జక్కయ్య త్వరగా దిగుము. నేడు నేను నీ యింట నుండవలసి యున్నదని అతనితో చెప్పెను. [లూకా 19:5]

4. యేసు జక్కయ్య యింటిలో నుండవలసినదని చెప్పినప్పుడు, జక్కయ్య ఏమి చేసెను ?

జక్కయ్య త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. [లూకా 19:6]

5. యేసు జక్కయ్య యింటికి వెళ్లుట చూచిన జనులు ఏమి చేసిరి ?

యేసు జక్కయ్య యింటికి వెళ్లుట చూచిన జనులు ఈయన పాపియైన మనుష్యునియొద్ద బసచేయ వెళ్లుచున్నాడని చాల సణుగుకొనిరి [లూకా 19:7]

6. జక్కయ్య హృదయములో కలిగిన మార్పు, తీర్మానమును యేసు చూచినప్పుడు అతనియొద్ద ఏమి చెప్పెను ?

యేసు జక్కయ్యను చూచి, ఇతడు అబ్రాహాము కుమారుడే ఎందుకనగా నేడి ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని చెప్పెను.[లూకా19:9,10]

7. మనుష్యకుమారుడైన యేసు ఈ లోకమునకు వచ్చిన ఉద్దేశమేమి ?

నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు ఈ లోకమునకు వచ్చెను.[లూకా19:10]

8. జక్కయ్య అతని యింటివారు ఆశీర్వాదములు పొందుటకు కారణముగా యున్నది ఏది ?

ఆటంకముల మధ్యలో ఏ విధముగానైనను యేసును చూడవలెనను జక్కయ్య కోరికయే, అతడు అతని యింటివారును ఆశీర్వాదములు పొందుటకు కారణముగా యుండెను. [సిలబస్]

**VII** <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u> :

1. యేసును తన యింటికి సంతోషముతో తీసుకొనిపోయిన జక్కయ్య హృదయములో ఏర్పడిన మార్పును, దాని మూలముగా అతడు చేసిన తీర్మానము ఏమి ?

నేడు నేను నీయింట నుండవలసియున్నదని యేసు జక్కయ్యతో చెప్పినప్పుడు, అతడు సంతోషముతో ఆయనను తీసుకొనిపోయెను. దానిని చూచినవారందరు, ఈయన పాపియైన ఈ మనుష్యునితో బసచేయుటకు వెళ్లుచున్నాడని సణుగుకొనిరి. ఈ మాటలను వినిన జక్కయ్య, ప్రభువా నా ఆస్తిలో సగము బీదలకు ఇచ్చుచున్నాను నేనెవనియొద్ద నైనను అన్యాయముగా ఏదైనను తీసుకొనినయెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని చెప్పెను.

ఈ విధముగా జక్కయ్య హృదయములో ఏర్పడిన మార్పు మంచి తీర్మానముగా మారెను.

**VIII** **<u>నీతిబోధ</u> :** **మనము యేసును వెదకి, ఆయనను చూడవలెనను ఆశతో యున్నప్పుడు, యేసు మనలను వెదకివచ్చి, మన అవసరతలన్నిటిని నెరవేర్చుదురు.**

- - - - -

Std - 5 పాఠము - 17

# తలాంతులను గూర్చిన ఉపమానము

[మత్తయి 25:14-30]

**I** **<u>కంఠత వాక్యము</u> :**

**మత్తయి 25:21 :-** అతని యజమానుడు - భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా యుంటివి, నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని అతనితో చెప్పెను.

**II** **<u>జతపరచుట</u> :**

1. తలాంతులను ఉపయోగించినవాడు - నమ్మకమైన దాసుడు [మత్త 25:21]
2. తలాంతులను ఉపయోగించినవాడు - మంచి దాసుడు [మత్త 25:21]
3. తలాంతులను భూమిలో దాచిపెట్టినవాడు - చెడ్డ దాసుడు [మత్త 25:26]
4. తలాంతులను భూమిలో దాచిపెట్టినవాడు - సోమరియైన దాసుడు [మత్త 25:26]
5. తలాంతులను భూమిలో దాచిపెట్టినవాడు - పనికిమాలిన దాసుడు [మత్త 25:30]

**III** **<u>ఖాళీలను పూర్తిచేయుము</u> :**

1. ____________ తన దాసుల సామర్థ్యము చొప్పున తలాంతులు ఇచ్చెను. [యజమానుడు]
2. _________ తలాంతులు తీసుకొనినవాడు వెళ్లి, భూమి త్రవ్వి తన యజమానుని సొమ్ము దాచిపెట్టెను. [ఒక]
3. ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను ________________ వాటిమీద నియమించెదను. [అనేకమైన]
4. కలిగిన ప్రతివానికి ఇయ్యబడును. అతనికి ___________ కలుగును. లేనివానియొద్దనుండి వానికి కలిగినదియు ____________________ . [ సమృద్ధి, తీసివేయబడును]
5. వెలుపటి చీకటిలో __________ ను, ____________________ యు ఉండును. [ఏడ్పు, పండ్లుకొరుకుట]

**IV** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. యజమానుని సంతోషములో పాలుపొందు ధన్యత పొందినవాడు ఎవడు ?

    నమ్మకమైన మంచి దాసుడు [మత్త 25:21]

2. భయపడి తన తలాంతును భూమిలో దాచిపెట్టినవాడు ఎవడు ?

    ఒక తలాంతు తీసుకొనినవాడు [మత్త 25:25]

3. భూమిలో దాచిపెట్టిన వాని తలాంతును, యజమానుడు తీసుకొని ఎవరికి ఇచ్చెను ?

    పది తలాంతులుగలవానికి [మత్త 25:28]

4. ఏడ్పును, పండ్లుకొరుకుటయు గల స్థలమునకు వెళ్లినవాడు ఎవడు ?

    ఒక తలాంతు తీసుకొనినవాడు [మత్త 25:30]

5. పనికిమాలిన దాసుని ఎచ్చట త్రోసివేయబడెను ?

    వెలుపటి చీకటి [మత్త 25:30]

**V** **సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. [a] "అయ్యా, నీవు విత్తని చోట కోయువాడవును, చల్లని చోట కూర్చుకొనువాడవునైన కఠినుడవు"

    [b] "నేను భయపడి, వెళ్లి నీ తలాంతును భూమిలో దాచిపెట్టితిని"

    [c] "ఇదిగో నీది నీవు తీసుకొనుము" [మత్త 25:24,25]

    **ఎవరు** - ఒక తలాంతు తీసుకొనినవాడు **ఎవరితో** - తన యజమానుతో

2. "నేను వచ్చి వడ్డితోకూడ నా సొమ్ము తీసుకొందును" [మత్త 25:27]

    **ఎవరు** - యజమానుడు **ఎవరితో** - ఒక తలాంతు తీసుకొనినవానితో

**VI** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. తలాంతులను గూర్చిన ఉపమానములో పరలోకరాజ్యము దేనికి పోల్చబడియున్నది ?

    తలాంతులను గూర్చిన ఉపమానములో పరలోకరాజ్యము ఒక మనుష్యుడు దేశాంతరమునకు ప్రయాణమై తన దాసులను పిలిచి తన ఆస్తిని వారికప్పగించినట్లున్నది. [మత్త 25:14]

2. ఐదు తలాంతులు తీసికొనిన దాసుడు ఏమి చేసెను ?

    ఐదు తలాంతులు తీసికొనిన దాసుడు వెళ్లి, వాటితో వ్యాపారముచేసి, మరి ఐదు తలాంతులు సంపాదించెను. [మత్త 25:16]

3. రెండు తలాంతులు తీసుకొనిన దాసుడు ఏమి చేసెను ?

    . రెండు తలాంతులు తీసికొనిన దాసుడు వెళ్లి, వాటితో వ్యాపారముచేసి, మరి తలాంతులు సంపాదించెను. [మత్త 25:16]

4. ఒక తలాంతు తీసుకొనిన దాసుడు ఏమి చేసెను ?

ఒక తలాంతు తీసుకొనిన దాసుడు వెళ్లి, భూమిని త్రవ్వి తన యజమానుని సొమ్ము దాచిపెట్టెను. [మత్త25:18]

5. దేశాంతరమునకు ప్రయాణమైన యజమానుడు ఎప్పుడు తిరిగి వచ్చెను ? వచ్చి ఏమి చేసెను ?

దేశాంతరమునకు ప్రయాణమైన యజమానుడు బహు కాలము తరువాత వచ్చి, తన దాసుల యొద్దలెక్క చూచుకొనెను. [మత్త 25:19]

6. అయిదు తలాంతులు తీసుకొనిన దాసుడు తన యజమానుయొద్ద ఏమి చెప్పెను ?

అయిదు తలాంతులు తీసుకొనిన దాసుడు తన యజమానుయొద్దకు వచ్చి, అయ్యా, నీవు నాకు అయిదు తలాంతులు అప్పగించితివే, అవియుగాక మరి అయిదు తలాంతులు సంపాదించినని చెప్పెను. [మత్త 25:20]

7. అయిదు తలాంతులు తీసుకొనినవాడు మరి అయిదు తలాంతులు సంపాదించినని తన యజమానుని యొద్ద చెప్పినప్పుడు, యజమానుడు అతనికిచ్చిన ప్రతిఫలమేమి ?

యజమానుడు అతనిని చూచి, భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని అతనితో చెప్పెను. [మత్త 25:21]

8. రెండు తలాంతులు తీసుకొనిన దాసుడు తన యజమానుని యొద్ద ఏమి చెప్పెను ?

రెండు తలాంతులు తీసుకొనిన దాసుడు తన యజమానుయొద్దకు వచ్చి, అయ్యా, నీవు నాకు రెండు తలాంతులు అప్పగించితివే, అవియుగాక మరి రెండు తలాంతులు సంపాదించినని చెప్పెను [మత్త 25:22]

9. రెండు తలాంతులు తీసుకొనినవాడు మరి రెండు తలాంతులు సంపాదించినని తన యజమానునియొద్ద చెప్పినప్పుడు, యజమానుడు అతనికిచ్చిన ప్రతిఫలమేమి ?

యజమానుడు అతనిని చూచి, భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని అతనితో చెప్పెను. [మత్త 25:23]

10, తాను పొందిన తలాంతును ప్రయోజన పరచని దాసుడు పొందిన శిక్ష ఏమి ?

అతడు పొందిన తలాంతును తీసివేసి, పది తలాంతులు గలవానికిచ్చెను [మత్త 25:28] ఏడ్పును పండ్లుకొరుకుటయుగల వెలుపలి చీకటిలో పడవేసెను. [మత్త 25:30]

11. కలిగిన వానికి ఏమి చేయబడును ? లేని వానికి ఏమి చేయబడును ?

కలిగిన ప్రతివానికియ్యబడును. లేనివానియొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడును. [మత్త 25:29]

**VII <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>**

1. దేశాంతరమునకు ప్రయాణమైన ఒక మనుష్యుడు, వెళ్లుటకు ముందు తన దాసులను పిలిచి ఏమి చేసెను ?

దేశాంతరమునకు ప్రయాణమైన ఒక మనుష్యుడు, వెళ్లుటకు ముందు తన దాసులను పిలిచి, ఒకనికి అయిదు తలాంతులను,ఒకనికి రెండు, ఒకనికి ఒకటియు ఎవని సామర్థ్యము చొప్పున వానికిచ్చి వెంటనే దేశాంతరము పోయెను. [మత్త 25:15]

2. యజమానుడు ఇచ్చిన ఒక తలాంతును, ఆ దాసుడు ఎందుకు భూమిలో దాచిపెట్టెను ?

అతడు తన యజమానునికి భయపడియుండెను [మత్త 25:25]. ఎందుకనగా తన యజమానుడు విత్తని చోట కోయువాడును, చల్లని చోట పంట కూర్చువాడైన కఠినుడని తప్పైన తలంపు, జ్ఞానముగలవాడుగా వాడు యుండెను.[మత్త 25:24].

అతడు సోమరియైన వాడు [మత్త 25:26]. చెడ్డ దాసుడు [మత్త 25:26]. అతడు పనికిమాలిన వాడు యజమానుడు తిరిగివచ్చి, ప్రతివానికి వారి క్రియల చొప్పున ప్రతిఫల మిచ్చునను జ్ఞానము లేనివాడుగా యుండెను. అందుచేత యజమానుడు ఇచ్చిన తలాంతులను భూమిలో దాచిపెట్టెను.

3. ఒక తలాంతు తీసుకొనిన దాసుడు దానితో వ్యాపారము చేయలేదు అని చెప్పినప్పుడు, యజమానుడు అతనికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

సోమరియైన చెడ్డ దాసుడా, నేను విత్తనిచోట కోయువాడను, చల్లనిచోట కూర్చుకొను వాడనని నీవెరుగుదువా ? అట్లయితే నీవు నా సొమ్ము సాహుకారుల యొద్ద ఉంచవలసి యుండెను. నేను వచ్చి వడ్డితో కూడ నా సొమ్ము తీసుకొందునే అని చెప్పెను [మత్త 25:26,27].

4. తాను పొందిన ఒక తలాంతును ప్రయోజన పరచక భూమిలో దాచిన దాసునకు యజమానుడు ఇచ్చిన శిక్ష ఏమి?

వాని యొద్దనున్న ఒక తలాంతును తీసివేసి, పది తలాంతులు గలవానికియ్యుడని ఆజ్ఞ ఇచ్చెను. అతడు చెడ్డ దాసుడనియు, సోమరియైన దాసుడనియు, పనికిరాని దాసుడ నియు పిలుచుట మాత్రమేకాదు, ఏడ్పును పండ్లుకొరుకుటయుగల వెలుపలి చీకటిలోనికి త్రోసివేయుడని శిక్ష ఇచ్చెను [మత్త 25:28,30].

VIII <u>నీతిబోధ</u> : **దేవుడు మనకిచ్చిన వరములను, కృపలను మనము ప్రయోజన పరచవలెను. ప్రభువైన యేసు మరల వచ్చునప్పుడు, ప్రతివానికి వాని వాని క్రియలకు తగిన ప్రతిఫలమనుగ్ర హించును.**

- - - - -

Std - 5 పాఠము - 18

# యేసు యెరుషలేములోనికి విజయవంతముగా ప్రవేశించుట

[మత్తయి 21:1-16; జెకర్యా 9:9]

I **కంఠత వాక్యము :**

**ఫిలిప్పీయులకు 2:5-8 :-** క్రీస్తుయేసుకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.

ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని,

మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని రూపము ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను.

మరియు ఆయన ఆకారమందు మనుషుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా, విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను.

II **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - నీతిపరుడు | [జెకర్యా 9:9] |
| 2. | యేసు | - రక్షణగలవాడు | [జెకర్యా 9:9] |
| 3. | యేసు | - దీనుడు | [జెకర్యా 9:9] |
| 4. | యేసు | - ప్రభువు | [మత్త 21:3] |
| 5. | యేసు | - సాత్వీకుడు | [మత్త 21:4] |
| 6. | యేసు | - రాజు | [మత్త 21:4] |
| 7. | యేసు | - దావీదు కుమారుడు | [మత్త 21:9] |
| 8. | యేసు | - ప్రభువు పేరట వచ్చువాడు | [మత్త 21:9] |
| 9. | యేసు | - ప్రవక్త | [మత్త 21:11] |

III **ఖాళీలను పూర్తిచేయుము**

1. యెరుషలేమునకు సమీపించి ఒలీవ చెట్ల కొండ దగ్గర ఉన్న _____________ వచ్చినప్పుడు యేసు తన శిష్యులలో ఇద్దరిని చూచి. [బెత్సేగేకు]
2. ____________ గాడిదను దాని పిల్లను తోలుకొనివచ్చి వాటిమీద తమ బట్టలను వేయగా ఆయన బట్టల మీద కూర్చుండెను. [శిష్యులు]
3. జనసమూహము - ఈయన గలిలయలోని నజరేతువాడగు ___________ యైన యేసు అని చెప్పిరి. [ప్రవక్త]
4. __________ దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారందరిని వెళ్లగొట్టెను. [యేసు]
5. "దావీదు కుమారునికి జయము" అని దేవాలయములో కేకలు వేయుచున్న పిల్లలను చూచి

____________________ ను _____________ ను కోపముతో మండిపడిరి. [ప్రధానయాజకులు, శాస్త్రులు]

IV **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. ప్రభువైన యేసు గాడిదమీద ఎక్కి వచ్చుటను గూర్చి ప్రవచనము ప్రవచించినది ఎవరు ?

   జెకర్యా [జెకర్యా 9:9]

2. గాడిదయు దానితోనున్న పిల్లను విప్పి తీసుకొనిరమ్మని యేసు ఎంతమంది శిష్యులను పంపెను ?

   ఇద్దరు శిష్యులను [మత్త 21:1,2]

3. యేసు యెరుషలేమునకు ఊరేగింపుగా వెళ్లినప్పుడు తమ వస్త్రములను దారి పొడుగున పరచినది ఎవరు ?

   జనసమూహములో అనేకులు [మత్త 21:8]

4. ప్రభువైన యేసు ఏ పట్టణములోనికి ప్రవేశించినప్పుడు జనులు కలవరపడిరి ?

   యెరుషలేము పట్టణము [మత్త 21:10]

V **సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. [a] "మీ యెదుట నున్న గ్రామమునకు వెళ్లుడి"

   [b] "వాటిని విప్పి నా యొద్దకు తోలుకొని రండి"

   [c] "అవి ప్రభువునకు కావలెనని చెప్పవలెను" [మత్త 21:2]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - ఇద్దరి శిష్యులతో

2. "ఈయన యెవరో"

   **ఎవరు** - యెరుషలేము నివాసులు **ఎవరితో** - జనులతో

3. [a] "నా మందిరము ప్రార్థన మందిరము"

   [b] "అయితే మీరు దానిని దొంగల గుహగా చేసితిరి" [మత్త 21:13]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - దేవాలయములో క్రయ విక్రయములు చేయువారిని చూచి చెప్పినది

4. "వీరు చెప్పుచున్నది వినుచున్నావా" [మత్త 21:16]

   **ఎవరు** - ప్రధానయాజకులు, శాస్త్రులు **ఎవరితో** - యేసుతో

5. "బాలుర యొక్కయు చంటిపిల్లల యొక్కయు నోట సిద్ధింపజేసితివి" [మత్త 21:16]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - ప్రధాన యాజకులతోను శాస్త్రులతోను

VI **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. యేసు తన ఇద్దరు శిష్యులను బెత్సెగెకు యెదురుగానున్న గ్రామమునకు ఎందుకు పంపెను ?

   ఒక గాడిదను దాని పిల్లను తోలుకొని వచ్చుటకు పంపెను. [మత్త 21:2]

2. ప్రభువైన యేసు చెప్పిన విధముగా, గాడిదను దాని పిల్లను తెచ్చినప్పుడు, శిష్యులు ఏమి చేసిరి ?

గాడిదను దాని పిల్లను తోలుకొనివచ్చి వాటిమీద తమ బట్టలను వేయగా, యేసు బట్టలమీద కూర్చుండెను. [మత్త 21:7]

2. ప్రభువైన యేసు యెరుషలేమునకు ఊరేగింపుగా వెళ్లినప్పుడు జనసమూహము ఏమి చేసిరి ?

జనసమూహములో అనేకులు తమ బట్టలను దారి పొడుగున పరచిరి. కొందరు చెట్ల కొమ్మలు నరికి దారి పొడవున పరచిరి. [మత్త 21:8]

4. ప్రభువైన యేసు యెరుషలేమునకు ఊరేగింపుగా వెళ్లినప్పుడు, ఆయనకు ముందు వెళ్లుచుండిన వారు, వెనుక వచ్చుచుండినవారు ఏమని చెప్పి కేకలు వేసిరి ?

దావీదు కుమారునికి జయము [హోసన్నా]. ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక, సర్వోన్నతమైన స్థలములలో జయము అని కేకలు వేసిరి. [మత్త 21:9]

5. ప్రభువైన యేసు యెరుషలేములో ప్రవేశించినప్పుడు నగరవాసులు ఏమి చేసిరి ?

యేసు యెరుషలేమునకు వచ్చినప్పుడు పట్టణమంతయు ఈయన ఎవరో అని కలవరపడిరి. [మత్త 21:10]

6. యెరుషలేము పట్టణస్థులు యేసును గురించి కలవరపడి విచారించినప్పుడు, జనులు యేసును ఎవరు అని ఒప్పుకోలు చేసిరి ?

యేసు గలిలయలోని నజరేతువాడగు ప్రవక్త అని పట్టణ జనసమూహము ఒప్పుకోలు చేసిరి. [మత్త 21:11]

7. యేసుదేవాలయములోనుండి ఎవరిని వెళ్లగొట్టెను ? ఎవరి పీఠములను పడద్రోసెను ?

యేసు దేవాలయములో ప్రవేశించి క్రయ విక్రయములు చేయువారందరిని వెళ్లగొట్టెను. రూకలు మార్చువారి బల్లలను, గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసెను. [మత్త 21:12]

8. యేసు దేవాలయములో ఎవరిని స్వస్థపరచెను ?

యేసుయొద్దకు వచ్చిన గ్రుడ్డివారిని, కుంటివారిని స్వస్థపరచెను. [మత్త 21:14]

9. యేసు దేవాలయములో ప్రవేశించినప్పుడు, పిల్లలు ఏమని కేకలు వేసిరి ?

దావీదు కుమారునకు జయము అని కేకలు వేసిరి. [మత్త 21:15]

10. యేసు దేవాలయములో ప్రవేశించినప్పుడు, ప్రధానయాజకులు, శాస్త్రులు ఎందుకు కోపముతో మండిపడిరి ?

యేసు చేసిన అద్భుతములను, దావీదు కుమారునకు జయము [హోసన్నా] అని కేకలు వేయుచున్న పిల్లలను చూచి కోపముతో మండిపడిరి. [మత్త 21:15]

11. దేవాలయములో కేకలు వేయుచున్న పిల్లను చూచి కోపముతో మండిపడిన ప్రధానయాజకులు శాస్త్రులు యేసుయొద్ద ఏమి చెప్పిరి ? యేసు వారికిచ్చిన జవాబుఏమి ?

కోపముతో మండిపడిన ప్రధానయాజకులు శాస్త్రులు, పిల్లలు చెప్పుచున్నది వినుచున్నావా ? అని ఆయనతో అనిరి.అందుకు యేసు వినుచున్నాను. బాలుర యొక్కయు, చంటి పిల్లలయొక్కయు నోట స్తోత్రము సిద్ధింపజేసితివి. అనుమాట మీరెన్నడును చదువలేదా అని వారితో చెప్పెను.[మత్త 21:16]

VII **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**

1. యేసు గాడిదపైన ఊరేగింపుగా వచ్చుటను గూర్చి జెకర్యా ప్రవక్త ప్రవచించిన ప్రవచనము ఏమి ?

   సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి, యెరుషలేము నివాసులారా, ఉల్లా సముగా ఉండుడి. నీ రాజు నీతిపరుడును, రక్షణగలవాడును, దీనుడునై గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు. అని జెకర్యా ప్రవక్త ప్రవచించెను. [జెకర్యా 9:9]

2. యేసు ఒలీవ కొండ దగ్గరఉన్న బెత్సెగేకు వచ్చినప్పుడు, ఇద్దరు శిష్యులను పిలిచి వారికిచ్చిన ఆజ్ఞ ఏమి ?

   యేసు ఇద్దరి శిష్యులను చూచి - మీ యెదుట నున్న గ్రామమునకు వెళ్లుడి. ఎళ్లగానే కట్టబడియున్న ఒక గాడిదయు దానితోనున్న ఒక గాడిద పిల్లయు మీకు కన బడును. వాటిని విప్పి నాయొద్దకు తోలుకొనిరండి. ఎవడైనను మీతో ఏమైన అడిగిన యెడల, అవి ప్రభువునకు కావలసియున్నవని చెప్పవలెను. వెంటనే అతడు తోలిపెట్టునని చెప్పి వారిని పంపెను. [మత్త 21:2,3]

3. యేసు దేవాలయమును ఏ విధముగా శుద్ధీకరించెను ?

   యేసు దేవాలయములో ప్రవేశించి క్రయ విక్రయములు చేయువారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చు వారి బల్లలను, గువ్వలమ్ము వారి పేతములను పడద్రోసి, నా మందిరము ప్రార్థన మందిరము అని అనబడును అని వ్రాయబడియున్నది. అయితే మీరు దానిని దొంగల గుహగా చేసియున్నారని చెప్పి దేవాలయమును శుద్ధీకరించెను. [మత్త 21:12,13]

VIII నీతిబోధ : **యేసు రాజాది రాజుగా యున్నను, సాత్వీకముగలవాడై ఒక గాడిదమీద ఎక్కి వెళ్లెను. తన పిల్లలుకూడా తనవలె సాత్వీకులుగాను దీనమస్సుగలవారుగాను ఉండవలెనని ఆయన యెదురుచూచుచున్నాడు.**

- - - - -

Std - 5

పాఠము - 19

# యేసు తన శిష్యుల పాదములు కడుగుట

[యోహాను 13:1-17]

I **కంఠత వాక్యము :**

**మత్తయి 20:28 :-** అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని, పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమును ఇచ్చుటకును వచ్చెనని చెప్పెను.

**II** <u>**జతపరచుట**</u> **:**

1. యేసు - దేవునియొద్దనుండి వచ్చినవాడు [యోహా 13:3]
2. యేసు - దేవునియొద్దకు వెళ్లువాడు [యోహా 13:3]
3. యేసు - బోధకుడు [యోహా 13:13]
4. ఇస్కరియోతు యూదా - హృదయములో అపవాదిచేత ఆలోచన పుట్టింపబడిన వాడు [యోహా 13:2]
5. ఇస్కరియోతు యూదా - అప్పగించువాడు [చూపించువాడు] [యోహా 13:2.11]

**III** <u>**ఖాళీలను పూర్తిచేయుము :**</u>

1. నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు ________ లేవసెను. [పాలు]
2. నా పాదములు మాత్రమేగాక నా__________ నా _______కూడా కడుగుము. [చేతులు, తల]
3. ___________________ యు ______________ యు మీరు నన్ను పిలుచుచున్నారు. [బోధకుడని. ప్రభువని]
4. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు __________ గా ఈలాగు చేసితిని. [మాదిరి]
5. ___________ తన యజమానునికంటె గొప్పవాడు కాడు, ____________________ తన్ను పంపినవానికంటె గొప్పవాడు కాడు. [దాసుడు, పంపబడినవాడు]
6. యేసు తన శిష్యుల కాళ్లు కడిగినది, ఆయన యొక్క _____________ చూపుచున్నది. [తగ్గింపు]

**IV** <u>**ఒక్క మాటతో జవాబు వ్రాయుము**</u> **:**

1. యేసును అప్పగించునట్లు ఇస్కరియోతు యూదా హృదయమును ప్రేరేపించినది ఎవరు ?

   అపవాది [యోహా 12:3]
2. "ప్రభువా నీవు నా పాదములు కడుగుదువా" అని చెప్పినది ఎవరు ?

   పేతురు [యోహా 13:6]
3. తన కాళ్లను కడుగవచ్చిన యేసును ఆటంకపరచిన శిష్యుడు ఎవరు ?

   పేతురు [యోహా 13:6]
4. యేసు శిష్యుల కాళ్లను కడిగినది దేనిని చూపుచున్నది ?

   తగ్గింపును [సిలబస్]

**V** <u>**సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**</u>

1. "ప్రభువా నీవు నా పాదములు కడుగుదువా ?" [యోహా 13:6]

   "నీవెన్నడును నా పాదములు కడుగరాదు" [యోహా 13:8]

   **ఎవరు** - పేతురు **ఎవరితో** - యేసుతో
2. "నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదు" [యోహా 13:8]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురుతో

3. "ప్రభువా, నా పాదములు మాత్రమేగాక నా చేతులు నా తల కూడ కడుగుము" [యోహా 13:9]

**ఎవరు** - పేతురు **ఎవరితో** - యేసుతో

4. [a] "స్నానము చేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొన నక్కరలేదు " [యోహా 0]

[b] "మీలో అందరు పవిత్రులు కారు" [యోహా 13: 10,11]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురుతో

5. "బోధకుడనియు ప్రభువనియు మీరు నన్ను పొలుచుచున్నారు, నేను బోధకుడను ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే" [యోహా 13:13]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

6. "మీరును ఒకరి పాదములు ఒకరు కడుగవలసినదే" [యోహా 13:14]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

## VI <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>

1. పస్కాపండుగకు ముందే, తాను ఈ లోకమును విడచి తండ్రియొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు యెరిగి, ఏమి చేసెను ?

   యేసు, లోకములోనున్న తన వారిని ప్రేమించి, వారిని అంతము వరకు ప్రేమించెను. [యోహా 13:1]

2. యేసు వేటిని యెరిగినందున శిష్యుల కాళ్లు కడుగుటకు ప్రారంభించెను ?

   తండ్రి తన చేతికి సమస్తము అప్పగించెననియు, తాను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చెననియు, దేవునియొద్దకు వెళ్లవలసియున్నదనియు, యేసు యెరిగి నందున, శిష్యుల కాళ్లు కడుగుటకు ప్రారంభించెను. [యోహా 13:13]

3. యేసు సీమోను పేతురు యొక్క కాళ్లు కడుగుటకు వచ్చినప్పుడు, పేతురు ఏమనిఅడిగెను ?

   పేతురు యేసుతో, ప్రభువా, నీవు నా పాదములు కడుగుదువా ? అని అడిగెను. [యోహా 13:6]

4. ప్రభువా, నీవెన్నడును నా పాదములు కడుగరాదని పేతురు యేసుతో చెప్పినప్పుడు, యేసు యొక్క ప్రత్యుత్తరమేమి ?

   నేను నిన్ను కడగని యెడల నాతో నీకు పాలులేదనెను. [యోహా 13:8]

5. నేను నిన్ను కడగని యెడల నాతో నీకు పాలులేదని చెప్పిన యేసుకు, పేతురు ఏమి చెప్పెను ?

   పేతురు యేసుతో ప్రభువా, నా పాదములు మాత్రమేగాక, నా చేతులు నా తలకూడ కడుగుమని చెప్పెను. [యోహా 13:9]

6 నా కాళ్లు మాత్రమే కాదు, నా చేతులును నా తలనుకూడా కడుగుమని చెప్పిన పేతురుకు, యేసు ఏమి చెప్పెను ?

యేసు పేతురును చూచి - స్నానము చేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొన నక్కరలేదు. అతడు కేవలము పవిత్రుడయ్యెను. మీరును పవిత్రులు కాని మీలో అందరు పవిత్రులు [యోహా 13:10]

7. మీలో అందరు పవిత్రులు కాదు, అని యేసు శిష్యులతో చెప్పుటకు కారణమేమి ?

తన్ను అప్పగించువానిని యేసు యెరిగినందున, మీలో అందరు పవిత్రులుకారని చెప్పెను[యోహా13:11]

**VII** **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>**

1. పస్కాపండుగకు ముందే భోజనము చేయుచుండగా, తాను దేవునియొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యెరిగిన యేసు, ఏమి చేయుటకు ప్రారంభించెను ?

యేసు భోజన పంక్తిలోనుండి లేచి, తన పై వస్త్రము అవతల పెట్టి, ఒక తువాలు తీసుకొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్లెములో నీళ్లుపోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలు పెట్టెను [యోహా 13:4,5].

2. శిష్యుల కాళ్లు కడిగిన యేసు, దాని ద్వారా వారికి నేర్పిన పాఠము [సత్యము] ఏమి ?

ప్రభువును బోధకుడైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములు ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా చేసితిని. నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీకు చెప్పుచున్నాను. దాసుడు తన యజమానునికంటె గొప్పవాడు కాడు.పంపబడినవాడు. తన్ను పంపినవాని కంటె గొప్పవాడు కాడు. ఈ సంగతులు మీరు యెరుగుదురు గనుక వీటిని చేసినయెడల మీరు ధన్యులగుదురు అని చెప్పెను.[యోహా 13:14-17]

**VIII** **నీతిబోధ :- మన ప్రభువును బోధకుడునైన యేసు శిష్యుల పాదములు కడుగునంతగా తన్ను తాను తగ్గించుకొనిన విధముగా, మనము కూడా మనలను మనము తగ్గించుకొని ఇతరులకు సేవచేయవలెను.**

\- - - - - -

Std - 5 పాఠము - 20

## గెత్సెమనేలో యేసు

[మత్తయి 26:39. 42.44; మార్కు 14:32,42; లూకా 22:39-46]

**I** **<u>కంఠత వాక్యము :</u>**

**మత్తయి 26:41 :-** మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలుకువగా ఉండి ప్రార్ధన చేయుడి. ఆత్మ సిద్ధిమేగాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పెను.

**రోమా 8:26 :-** అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్ధన చేయవలెనో మనకు తెలియదుగాని ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మతానే మన పక్షమున విజ్ఞాపన చేయుచున్నాడు.

## II <u>జతపరచుట</u> :

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - గెత్సెమనే | [మార్కు 14:32] |
| 2. | యేసు | - మూడవసారి ప్రార్ధన | [మత్త 26:44] |
| 3. | దూత | - బలపరచుట | [లూకా 22:43] |
| 4. | శిష్యులు | - నిద్ర | [లూకా 22:45,46] |
| 5. | ఆత్మ | - సిద్దమే [ఉత్సాహము] | [మార్కు 14:38] |
| 6. | ప్రార్ధన | - రాతిపేత దూరము | [లూకా 22:41] |
| 7. | చెమట | - గొప్ప రక్త బిందువువలె | [లూకా 22:44] |
| 8. | శరీరము | - బలహీనమైనది | [మార్కు 14:38] |
| 9. | దు:ఖము | - నిద్ర | [లూకా 22:45] |

## III <u>ఖాళీలను పూర్తిచేయుము</u> :

1. యేసు, ఆయన శిష్యులు ప్రార్ధన చేయుటకు ________________ అనబడిన చోటుకు వచ్చిరి. [గెత్సేమనే]
2. పరలోకమునుండి ఒక __________ ఆయనకు కనబడి ఆయనను బలపరచెను. [దూత]
3. యేసు ప్రార్ధన చేయగా ఆయన ____________ నేల పడుచున్న గొప్ప రక్త బిందువలె ఆయెను. [చెమట]
4. యేసు శిష్యుల యొద్దనుండి _______________ దూరము వెళ్లి మోకాళ్లూని ప్రార్ధించెను. [రాతిపేత]
5. శిష్యుల యొక్క కన్నులు ____________ ఉండెను. ఆయనకేమి ఉత్తరమియ్యవలెనో వారికి తోచలేదు. [భారముగా]

## IV <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u> :

1. యేసు అప్పగింపబడిన రాత్రి ప్రార్ధించుటకు వెళ్లిన స్థలమేది ?

   గెత్సెమనే తోట [మార్కు 14:32]

2. యేసు గెత్సెమనే తోటలో ప్రార్ధించుచున్నప్పుడు ఆయనను బలపరచినది ఎవరు ?

   దేవదూత [లూకా 22:43]

3. యేసు గెత్సెమనేలో ఎన్ని మారులు ప్రార్ధించెను ?

మూడు మారులు [మత్త 26:44]

4. ఒక గడియయైనను మేలుకొని యుండలేవా ? అని యేసు ఎవరితో చెప్పెను ?

పేతురుతో [మార్కు 14:37]

5. యేసు, పేతురును యాకోబును యోహానును గెత్సెమనేకు వెంటబెట్టుకొనిపోయి ప్రార్థించినప్పుడు ఏమి చేయ ఆరభించెను ?

విభ్రాంతినొందుటకును చింతాక్రాంతుడగుటకును ఆరంభించెను [మార్కు 14:33]

6. యేసు వాడుక చొప్పున ప్రార్థించుటకు ఏ కొండకు వెళ్లెను ?

ఒలీవల కొండ [లూకా 22:39.40]

## V సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?.

1. "ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా ఇష్టముకాదు. నీ చిత్తప్రకారమే కానిమ్ము" [మత్త 26:39]

**ఎవరు** - యేసు **ఎవరితో** - తండ్రితో

2. "నా తండ్రీ , నేను దీనిని త్రాగితేనేగాని ఇది నా యొద్దనుండి తొలగిపోవుట సాధ్యముకానియెడల నీ చిత్తమే సిద్ధించునుగాక" [మత్త 26:42]

**ఎవరు** - యేసు **ఎవరితో** - తండ్రితో

3. "నేను ప్రార్థనచేసి వచ్చువరకు మీరిక్కడ కూర్చుండుడి" [మార్కు 14:32]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

4. "నా ప్రాణము మరణమగునంతగా దు:ఖములో మునిగియున్నది. మీరిక్కడ ఉండి మెలుకువగా ఉండుడి" [మార్కు 14:34]

**ఎవరు** -యేసు **ఎవరితో** - పేతురు, యాకోబు, యోహానుతో

5. "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు ప్రార్థన చేయుడి" [లూకా 22:40]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురు, యాకోబు, యోహానుతో .

6. "మీరెందుకు నిద్రించుచున్నారు. శోధనలో ప్రవేశించకుండునట్లు లేచి ప్రార్థన చేయుడి"

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురు, యాకోబు, యోహానుతో

7. [a] "సీమోనూ నీవు నిద్రించుచున్నావా" [మార్కు 14:37]

[b] "ఒక్క గడియయైనను మేలుకొనియుండలేవా ?" [మార్కు 14:37]

[c] "ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమైనది" [మార్కు 14:38]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురుతో

8.[a] "మీరిక నిద్రపోయి అలసట తీర్చుకొనుడి"

[b] "ఇక చాలును గడియ వచ్చినది"

[c] "ఇదిగో మనుష్యకుమారుడు పాపుల చేతికి అప్పగింపబడుచున్నాడు" [మార్కు 14:41]

[d] "లెండి వెళ్లుదము. ఇదిగో నన్ను అప్పగించువాడు సమీపించియున్నాడు [మార్కు 14:42]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురు, యాకోబు, యోహానుతో

## V <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>

1. నేను ప్రార్థన చేసి వచ్చువరకు మీరిక్కడ కూర్చుండుడని యేసు ఎచ్చట వారితో చెప్పెను ?

   యేసు గెత్సెమనే అనబడిన చోటునకు వచ్చినప్పుడు తన శిష్యులతో చెప్పెను. [మార్కు 14:32]

2. యేసు గెత్సెమనేలో ప్రార్థించుచున్నప్పుడు ఆయనను బలపరచినది ఎవరు ?

   పరలోకమునుండి ఒక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను. [లూకా 22:43]

3. యేసు ఎవరెవరిని తనతో గెత్సెమనేకు వెంటబెట్టుకొనిపోయి మిగుల విభ్రాంతినొందుటకును చింతాక్రాంతుడగుటకును ఆరభించెను ?

   పేతురును యాకోబును యోహానును వెంటబెట్టుకొనిపోయి మిగుల విభ్రాంతి నొందుటకును చింతాక్రాంతుడగుటకును ఆరభించెను. [మార్కు 14:33]

4. యేసు గెత్సెమనేలో వేదన పడి మరింత అతురముగా ప్రార్థించినప్పుడు ఏమి సంభవించెను ?

   యేసుయొక్క చెమట నేల పడుచున్న రక్త బిందువువలె ఆయెను. [లూకా 22:44]

5. యేసు గెత్సెమనేలో రెండవమారు ప్రార్థించి తిరిగి వచ్చినప్పుడు పేతురు యాకోబు, యోహాను ఏమి చేయుచుండిరి ?

   పేతురు, యాకోబు, యోహాను నిద్రించుచుండిరి. ఏలయనగా వారి కన్నులు భారముగా ఉండెను. ఆయన కేమి ఉత్తరమియ్యవలెనో వారికి తోచలేదు. [మార్కు 14:40]

## VII <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :.

1. యేసు గెత్సెమనేలో ఎన్ని మారులు ప్రార్థించెను ? ఆయన ఏమని చెప్పి ప్రార్థించెను ?

   యేసు గెత్సేమనేలో మూడు మారులు ప్రార్థించెను.

   [i] యేసు సాగిలపడి - నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము అయినను నా యిష్టప్రకారముకాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను. [మత్త 26:31]

   [ii] మరల రెండవ మారు వెళ్లి - నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనేగాని ఇది నా యొద్ద నుండి తొలగిపోవుట సాధ్యముకానియెడల నీ చిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను. [మత్త 26:42]

   [iii] ఆయన వారిని మరల విడిచి వెళ్లి, ఆ మాటలే చెప్పుచు మూడవ మారు ప్రార్థించెను.[మత్త 26:44]

2. యేసు మూడవమారు ప్రార్థించి ముగుంచిన తరువాత నిద్ర భారముతో ఉన్న శిష్యులతో ఏమి చెప్పెను ?

నిద్ర భారముతో ఉన్న శిష్యులతో యేసు, మీరిక నిద్రపోయి అళసట తీర్చుకొనుడి. ఇక చాలును. గడియ వచ్చినది. ఇదిగో మనుష్యకుమారుడు పాపుల చేతికి అప్పగింపబడు చున్నాడు. లెండి వెళ్లుదము. ఇదిగో నన్ను అప్పగించువాడు సమీపించియున్నాడని చెప్పెను. [మార్కు 14:41,42]

**VIII** <u>నీతిబోధ</u> : **మనము అగ్ని శోధనలో జయము పొందవలెననిన, యేసు ప్రభువు ప్రార్థన చేసినట్లు మనముకూడ ప్రార్థన చేయవలెను.**

- - - - -

v